పేజీలు :12
వెల :5/-
# మీడియా టుడే
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 150 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 1-9-2026 పేజీలు 12 వేల 5/-

# కేసీఆర్ రాజీనామా చెయ్!..

**సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు**
**ప్రధాన ప్రతిపక్ష నేతగా నువ్వేందుకు?**
**కుటుంబమంతా కలిసి లక్ష కోట్లు దోచుకున్నరు**
**వెయ్యి రోజుల్లో గంటైనా పేదలకు కేటాయించావా?**
**దినాలకు వెళ్లవు.. మనవడికి దెబ్బ తగిలితే పోతవు**
**మూడేళ్లు కనబడని విపక్ష నేతను ఏం చేయాలి?**
**అంబర్‌పేట సభలో సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు**
**కేసీఆర్ రాజీనామాకై రాష్ట్రమంతా నిరసనలకు పిలుపు**
**అల్వాల్ టిమ్స్‌కు మాజీ సీఎం అంజయ్య పేరు**
**ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు**
**వరంగల్ టిమ్స్‌కు జయశంకర్ పేరు: సీఎం ప్రకటన**
**మూసీపై మూసారాంబాగ్ కొత్త వంతెన ప్రారంభం**



హైదరాబాద్, ఆగస్టు 31 మీడియా టుడే
దేశంలో ఎక్కడైనా ప్రభుత్వం వైఫల్యం చూస్తాం కానీ తెలంగాణలో ప్రతిపక్షం తన పాత్ర పోషించడంలో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తన బాధ్యతల్లో పూర్తిగా ఫెయిల్ అయ్యారన్నారు. ఆయన ఎమ్మెల్యేగా వెయ్యి రోజుల్లో కోటీ పాతిక లక్షల రూపాయల జీతం తీసుకున్నారని, ఆయన భద్రత, ఇతర అవసరాలకు ప్రభుత్వం వెయ్యి రోజుల్లో రూ.21 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. ఆయన ప్రజల సొమ్ము పందికొక్కులా మెక్కి ఒక్క రోజైనా వారికోసం బయటకు రాలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా విఫలమైన కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మూసీ నది మీద మూసారాంబాగ్ వద్ద రూ.52 కోట్లతో నిర్మించిన హైలెవల్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట వద్ద జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వెయ్యి రోజుల ప్రభుత్వ పాలనపై నిరసన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ ప్రకటించిందని ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం విఫలమైనట్టా? అని ప్రశ్నించారు. "వెయ్యి రోజుల్లో రూ.22.25 కోట్లు మెక్కినవ్... ఏనాడైనా పేదలు, ఆడబిడ్డలు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, దళితులు, గిరిజనులు, ఆదివాసీల కోసం ఏమన్నా ఇచ్చావా దుర్మార్గుడా? నీ బంధువులు చనిపోతే దినాలకు పోతవు. నీ మనవడికి దెబ్బ తగిలితే దవాఖానకు చూడడానికి పోతవు. ప్రజల కోసం బయటకు రావా? ఇందుకోసమేనా కోట్ల రూపాయల జీతభత్యాలు ఇచ్చి తెలంగాణ నిన్ను సాకుతున్నది? పందికొక్కులా ప్రజల సొమ్ము మెక్కి ఫామ్ హౌస్‌లో పండుకుంటే అయిపోయిందా? వెయ్యి రోజులు మొఖం చాటేసిన ప్రతిపక్ష నేత దేశంలో ఎవడైనా ఉన్నడా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ వెయ్యి రోజుల్లో తాను ఒక గంట సెలవు తీసుకోలేదని, కేసీఆర్ ఒక గంట సమయం కూడా వెచ్చించలేదని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు విధులకు రాకుంటే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తారని, మరి వెయ్యి రోజులు రాని కేసీఆర్‌ను ఏం చేయాలని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం ఐదుగురు తొమ్మిదిన్నర ఏళ్లు లక్ష కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు వెయ్యి రోజుల్లో అప్పనంగా ప్రభుత్వం సొమ్ము మెక్కుతున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవన్‌లో కార్యకర్తల రక్తం తీసుకొని, ప్రయివేటు ఆసుపత్రులకు అమ్ముకున్నరు. ఇంతకంటే దుర్మార్గుడు ఉంటరా? అని ప్రశ్నించారు. "హరీశ్‌రావు పెట్రోల్ తీసుకొని, అగ్గిపెట్టె మర్చిపోయిన నాటకం చూసి రెచ్చిపోయి ఎల్‌బీ నగర్‌లో శ్రీకాంతాచారి కాల్చుకున్నడు. 1200 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నది నువ్వు కాదా?" అన్నారు. వెయ్యి రోజుల్లో ఒక్క గంట కూడా ప్రజలకు కేటాయించని ప్రతిపక్ష నాయకుడు తక్షణమే రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మంగళవారం నుంచి ఆరో తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్, అనుబంధ సంఘాలకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఏడో తేదీన అసెంబ్లీ మొదలవుతుందని, కేసీఆర్ ఇప్పటికైనా సభకు వచ్చి ప్రజల సమస్యల మీద మాట్లాడాలని సూచించారు. ఇప్పటివరకు అనేక కష్టాలు పడి వ్యవస్థను దారిలోకి తెచ్చానని, ఇప్పటి నుంచి ప్రయాణం సాఫీగా సాగుతుందని, ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కాళ్లు, చేతులు కూడదీసుకున్నామని, పాలన పట్టాలెక్కిందని, ఇక సాఫీగా నడిపిస్తానని చెప్పారు.

# చర్చలు, దౌత్య మార్గాలతోనే..


**ఏ సమస్యల పరిష్కారానికైనా ఇదే మార్గం.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఆందోళనకరం**
**ఇరాన్ అధ్యక్షుడితో భేటీలో మోదీ**
**కిర్గిస్థాన్‌లో ఎస్‌సీవో సదస్సు సందర్భంగా నేతల చర్చలు**
**రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ భేటీ**



బిష్కెక్, ఆగస్టు 31: మీడియా టుడే
ప్రధాని మోదీ ఉజ్బెకిస్థాన్ పర్యటనను ముగించుకొని కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు చేరుకున్నారు. ఆయన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కి యాన్‌తో భేటీ అయ్యారు. పశ్చిమాసి యాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, భారత్-ఇరాన్ సంబంధాలు, ప్రాంతీయ పరిణామాలపై నేతలిద్దరూ చర్చించారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రాకపోకలు, వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాల్సి ఉందని మోదీ తేల్చిచెప్పారు. మరోవైపు, యుద్ధసంక్షోభ సమయంలో తమకు మద్దతుగా నిలిచిన భారత్‌కు పెజెష్కియాన్ కృతజ్ఞతలు తెలిపారు.
ఇరాన్ ఎన్నడూ యుద్ధాన్ని స్వాగతించదన్నారు. కానీ, తమ దేశ ప్రజలను యుద్ధం బారి నుంచి కాపాడుకోవడం తమ బాధ్యత అని చెప్పారు. సంక్షోభ నివారణకు సాయం చేయాలని ప్రధాని మోదీని కోరారు. కాగా, భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే అంశాలపై భారత్ ప్రాధాన్యాలను మోదీ ఎస్‌సీవో సదస్సులో వివరించనున్నారు.

# ఢిల్లీలో మరో 'నిర్భయ' కాండ

**కదులుతున్న బస్సులో ఇంటర్ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం**
**అఘాయిత్యానికి పాల్పడిన కండక్టర్, డ్రైవర్**
**తల్లి చీవాట్లతో అలిగి బంధువుల ఇంటికి**
**బయల్దేరిన యూపీకి చెందిన విద్యార్థిని**
**గమ్యస్థానానికి ముందే బస్సు దిగిన బాలిక**
**మాయమాటలు నమ్మి మరో బస్సులోకి..**
**దాంట్లోనే దారుణం.. నిందితుల అరెస్టు**
**ఆగస్టు 4న ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి**
**ఢిల్లీలో నర్సరీ చదివే చిన్నారిపై**
**పాఠశాల బస్సు డ్రైవర్ లైంగికదాడి**




న్యూఢిల్లీ, ఆగస్టు 31: మీడియా టుడే
దేశ రాజధాని ఢిల్లీలో మరో 'నిర్భయ' తరహా దారుణం చోటుచేసుకుంది. 16 ఏళ్ల ఓ బాలికపై ఇద్దరు దుండగులు నడుస్తున్న బస్సులో లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆగస్టు 4వ తేదీన జరిగినప్పటికీ.. వివరాలు సోమవారం వెల్లడయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురికి చెందిన 11వ తరగతి విద్యార్థిని.. తల్లి తిట్టిందన్న కోపంతో ఇల్లు వదిలి, ఢిల్లీ శివార్లలోని నోయిడా సెక్టార్ 63లో ఉండే తమ బంధువుల ఇంటికి బస్సులో బయల్దేరింది. చీకటి, దానికితోడు వర్షం కురుస్తుండటంతో ఆ బాలిక తాను దిగాల్సిన ప్రాంతాన్ని గుర్తించలేక, రాత్రి 9 గంటల సమయంలో సెక్టార్ 63 చేరుకోక ముందే బస్సు నుంచి దిగేసింది. అక్కడి నుంచి వాళ్ల బంధువుల ఇల్లు మరో 25 కి.మీ.ల దూరం ఉండటంతో.. ఎలా వెళ్లాలా అని ఆలోచిస్తూ అక్కడే ఉండిపోయింది. ఇంతలో ఓ స్లీపర్ బస్సు వచ్చి ఆమె ముందు ఆగింది. దాంట్లో ఉన్న కండక్టర్ తాము నోయిడా సెక్టార్ 63 వైపే వెళ్తున్నామని చెప్పటంతో, ఆ బాలిక బస్సు ఎక్కింది. బస్సులో డ్రైవర్, కండక్టర్ తప్ప ఎవరూ లేరు. బస్సు బయల్దేరిన కొంతసేపటికి, కండక్టర్ ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగికదాడి జరిపాడు. ఆ తర్వాత డ్రైవర్ కూడా దారుణానికి పాల్పడ్డాడు. ఇదంతా బస్సు కదులుతుండగానే జరిగింది. స్లీపర్ బస్సు కావటంతో కిటికీలకు ఉన్న తెరల వల్ల.. లోపల జరుగుతున్న అఘాయిత్యం గురించి బయట ఎవరికీ కనిపించలేదు. ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి, ఓల్డ్ ఢిల్లీలోని కశ్మీర్ గేట్ సమీపంలో ఉన్న రింగురోడ్డు వద్ద బాలికను వదిలేసి వెళ్లిపోయారు. జరిగిన దారుణం నుంచి తేరుకొని బాలిక.. ఓ ఆటోలో సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయం చెప్పింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని, అదే రోజు రాత్రి డ్రైవర్ కుల్‌దీప్, కండక్టర్ సంద?పను అరెస్టు చేశారు. వారు యూపీలోకి కాన్పూర్‌నకు చెందిన వారని, నోయిడా నుంచి ఢిల్లీలోని కశ్మీర్‌గేట్ వరకూ దాదాపు 43 కి.మీ.ల దూరంపాటు బస్సును నడిపిస్తూనే దుండుగులు బాలిక మీద లైంగికదాడికి పాల్పడ్డారని తేలింది.

# కరువు నేలపై.. కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర..

**ఫీడర్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు శాస్త్రోక్తంగా జలహారతి**
**కొండలు తొలిచి నీటిని తీసుకొచ్చాం**
**3 దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేశా**
**ఇప్పుడు నేనే ప్రారంభోత్సవం చేశా**
**2019లో గొడ్డలి పోట్ల రాకతో గ్రహణం**
**వెలిగొండను పూర్తిగా గాలికొదిలేశారు**
**4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో పెట్టారు**
**ఎన్నికల ముందు ప్రారంభమంటూ డ్రామాలు**
**కూటమి రాకతో ఆ గ్రహణం వీడింది**
**నల్లమల సాగర్‌కు గోదారిని తెస్తాం: సీఎం**
**జలవనరుల మంత్రి నిమ్మలపై పొగడ్తలు**
**పూల సుబ్బయ్య కుమార్తెలకు సత్కారం**
**వెలిగొండ.. బంగారుకొండ: సీఎం..**
**పాజెక్టు తొలి దశ జాతికి అంకితం**
**సీఎం చంద్రబాబు**



ఒంగోలు, ఆగస్టు 31: మీడియా టుడే
'శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయల్దేరిన కృష్ణమ్మ.. చెన్నకేశవుడు కొలువై ఉన్న మార్కాపురం నేలకు హారతి ఇస్తోంది. కరువు నేలకు కృష్ణమ్మను తెచ్చాం. ఇదీ మా నిబద్ధత' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తరాలుగా నష్టపోయిన ఈ ప్రాంతాన్ని ఆదుకునే అవకాశాన్ని భగవంతుడు తనకిచ్చాడని ఒకింత భావోద్వేగంతో అన్నారు. వెలిగొండ.. బంగారుకొండ అని.. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు. కృష్ణమ్మ నీటినే కాక నల్లమల సాగర్ (వెలిగొండ రిజర్వాయర్)కు గోదావరి జలాలను కూడా తెస్తామని ప్రకటించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా.. ప్రత్యేకించి ప్రస్తుత మార్కాపురం జిల్లాతోపాటు నెల్లూరు, కడప జిల్లాల పరిధిలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను దోర్నాల మండలం గంటావానిపల్లి వద్ద ముఖ్యమంత్రి సోమవారం జాతికి అంకితం చేశారు. సొరంగ మార్గాల ద్వారా బిరబిరా వచ్చిన కృష్ణమ్మకు ఫీడర్ కాలువలో శాస్త్రోక్తంగా జలహారతి ఇచ్చారు. కాలువ నీటిలో దిగి పసుపు, కుంకుమ, చీర సమర్పించి.. పూలుజల్లి హారతి పట్టారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. వెలిగొండకు మూడు దశాబ్దాల క్రితం తాను శంకుస్థాపన చేస్తే.. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం రూ.10,200 కోట్లకు చేరిందన్నారు. ఇప్పటి వరకు రూ.7,983 కోట్లు ఖర్చుకాగా.. అందులో 50 శాతం టీడీపీ ప్రభుత్వ కాలంలోనే చేశామన్నారు. నిర్మాణంలో అనేక ఆటంకాలు ఎదురయ్యాయని.. కొండలు అడ్డు వస్తే తొలుస్తూ.. సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు సాగామని చెప్పారు. 'చంద్రబాబు అనే నేను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాక మార్కాపురం ప్రాంతానికి వస్తే వెలిగొండ గురించి కరువు బారిన పడిన ప్రజలు చెప్పారు. నీరు ఎక్కడి నుంచి తీసుకురాగలమని అడిగితే కృష్ణా నీటిని ఐదేళ్లకోసారి ఇచ్చినా కనీసం తాగడానికి అయినా ఉపకరిస్తాయన్నారు. ఇక్కడి పరిస్థితిని చూసి చలించిపోయి.. మూడు దశాబ్దాల క్రితం 1996 మార్చి 5న వెలిగొండకు నేనే శంకుస్థాపన చేశా. మళ్లీ 30 ఏళ్ల తర్వాత నేనే తొలి దశను ఆరంభించా' అని తెలిపారు. ఇంకా ఏమన్నారంటే..

## వైసీపీది ఫేక్ డ్రామా, సినిమా సెట్టింగ్‌లు

గత వైసీపీ పాలనలో విలువైన పనులను గాలికొదిలేసి నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొర చెల్లింపులతో మోసం చేశారు. ఎన్నికలకు నెల ముందు ప్రాజెక్టును పూర్తిచేశామని.. జాతికి అంకితం చేస్తున్నట్లు డ్రామాలాడారు. నీరివ్వకుండా.. నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా.. ఇంకా రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉంచుకొని ఫేక్ డ్రామాలు, సినిమా సెట్టింగులతో రైతులను, ప్రజలను మోసం చేసిన వ్యక్తులను ఏమనాలి? ఫేక్ మాటలతో మోసం చేసిన వారిని నిలదీయాలి. వారి హయాంలో సొరంగంలో టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) ఇరుక్కుపోయి పనులు కూడా పూర్తికాలేదు. అలాంటి వాటిని పూర్తిచేసి ఇప్పుడు నీళ్లు ఇచ్చాం. ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితుల త్యాగం గొప్పది. భూములు, ఇళ్లు, ఊర్లు త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నా. వారి త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతుంది. నిర్వాసితులకు రూ.910 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉండగా 48 రోజుల్లో 6,206 కుటుంబాలకు రూ.768 కోట్లు అందజేశాం. వారి ఆర్థిక కష్టాలు, అవసరాలు గుర్తించి కటాఫ్ డేట్‌ను పెంచి మరో రూ.169 కోట్లు అదనపు సాయం చేస్తున్నాం.

## నిమ్మల మంచి టీమ్‌లీడర్

వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడి కృషి భేష్. ఆయన మంచి టీమ్ లీడర్. ఆయన కృషితో ప్రాజెక్టును అనుకున్న సమయానికి ప్రారంభించగలిగాం. వెలిగొండ ప్రాజెక్టు కోసం పోరాటాన్ని ప్రారంభించిన సీపీఐ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పూల సుబ్బయ్య కుటుంబసభ్యులను ప్రత్యేకంగా సభకు ఆహ్వానించారు. ఆయన కుమార్తెలు విలాసిని, సునందినిలను సీఎం సత్కరించారు. వెలిగొండను పూర్తిచేస్తారని, దానిని చూస్తామని తాము ఎప్పుడు అనుకోలేదని, అలాంటిది చేసి చూపించారంటూ వారు చంద్రబాబు కాళ్లకు నమస్కరించారు.

# రాహుల్‌పై ఎఫ్ఐఆర్

**కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు**
**చేశారంటూ 'శ్రీరామ్‌సేన' సభ్యుడి ఫిర్యాదు**
**పలు అభియోగాలతో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు**
**కేసులు నా ఛాతీపై పతకాల వంటివి: రాహుల్**
**ఖర్గేను అవమానించిందే గాంధీ కుటుంబం: బీజేపీ**

హల్ద్వానీ, ఆగస్టు 31: మీడియా టుడే
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కేసు నమోదైంది. స్థానిక శ్రీరామ్‌సేన ధర్మార్థ సేవా సమితి సభ్యుడు, వాల్మీకి (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన అమిత్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే పాల్గొన్న కార్యక్రమ సభా వేదికను శుద్ధి చేసిన విషయంలో రాజకీయ వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. దీనిపై ఇటీవల రాహుల్ మాట్లాడుతూ.. ఖర్గే పాల్గొన్న సభా వేదికను శుద్ధి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఖర్గే దళితుడు అయినందువల్లే బీజేపీ-శ్రీరామ్‌సేన అనుచితంగా ప్రవర్తించిందన్నారు. అయితే రాహుల్ వ్యాఖ్యలు తమ సామాజిక వర్గం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయంటూ ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఆ వేదికను శుభ్రపరిచే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు తాము పాల్గొన్నామని.. ఖర్గే కులానికి, ఆ శుద్ధి కార్యక్రమానికి ఏ సంబంధం లేకపోయినా కులం రంగు పులమడానికి ప్రయత్నించారన్నారు. ఈ మేరకు రాహుల్‌పై కులాల మధ్య విద్వేషాలు



రెచ్చగొట్టడం, మతపరమైన మనోభావాలను దెబ్బతీశారనే అభియోగాలతో పాటు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై రాహుల్ స్పందించారు. తనపై కేసులు ఛాతీపై పతకాల వంటివని అభివర్ణించారు. మరోవైపు, ఖర్గేను అవమానించిందే గాంధీ కుటుంబ మని.. దేశంలో అత్యంత దళిత వ్యతిరేక నాయకుడు రాహులేనని బీజేపీ మండిపడింది.

# వెయ్యి రోజుల ప్రజాపాలన

### సంక్షేమం నుంచి ప్రపంచస్థాయి తెలంగాణ

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్1 వ తేదీ నాటికి విజయవంతంగా 1000 రోజుల మైలురాయిని చేరుకుంది.**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 31:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని చేరుకుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మించడం, సంక్షేమాన్ని విస్తరించడం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేయడం, రైతులు--మహిళలు--యువతకు భరోసా కల్పించడం,రాష్ట్రానికిభారీ పెట్టుబడులను తీసుకురావడం, భవిష్యత్తు తెలంగాణకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు నిర్మించడంలో ఈ వెయ్యి రోజుల పాలన చరిత్రలో కొత్త అధ్యాయాన్ని నమోదు చుఏసింది.లిఆర్థిక ప్రగతి -- బలపడుతున్న తెలంగాణ2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరింది. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే దాదాపు 91 శాతం అధికం.సంక్షేమాన్ని కొనసాగిస్తూనే పెట్టుబడులు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగాల విస్తరణతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు.రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో సాధించిన సమష్టి ప్రగతి.లిరైతన్నకు అండ.. వ్యవసాయంలో తెలంగాణ నంబర్--1.దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ. 25 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు రుణభారం నుంచి విముక్తి.రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం. ఒకే విడతలో 9 రోజుల్లో దాదాపు రూ.9 వేల కోట్ల జమ.సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, రైతు బీమాతో నిరంతర భరోసా.గడిచిన 32 నెలల కాలానికి సంబంధించిన లెక్కల ప్రకారం వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.68 లక్షల కోట్ల వ్యయం.వరి సాగు, ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్--1గా తెలంగాణ. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి కొత్త రికార్డు.కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం రాజీలేని పోరాటం.యూరియా కొరత వంటి క్లిష్ట పరిస్థితులను అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించిన రైతన్నలకు ప్రత్యేక కృతజ్ఞతలపథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం. 335 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు; మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల ప్రయాణ వ్యయం ఆదా.గృహజ్యోతి కింద 53 లక్షలకుపైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు. 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్.రాష్ట్రంలోని 4.54 లక్షల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలు. రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ.పాఠశాల యూనిఫాంలు, చీరల తయారీ నుంచి పెట్రోలు బంకులు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వరకు మహిళా సంఘాలకు కొత్త వ్యాపార అవకాశాలు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మహిళలను తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీలక భాగస్వాములుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం.ఆహార భద్రత -- ప్రతి పేద కుటుంబానికి భరోసాఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డుల జారీ.దాదాపు 3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత.రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీతో దేశానికి కొత్త నమూనాగా తెలంగాణ.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభంగా మార్చేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.లిసామాజిక భద్రతను మరింత విస్తరిస్తూ కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లుమొత్తం 43 లక్షలకుపైగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులకు సామాజిక భద్రతా పింఛన్లు.లిఇందిరమ్మ ఇండ్లు -- పేదవాడి సొంతింటి కలకు భరోసాతొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం. అర్హమైన ప్రతి కుటుంబానికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం.గిరిజనులు, చెంచులు, అత్యంత వెనుకబడిన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం.లిహైదరాబాద్ క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇండ్ల టవర్ల నిర్మాణానికి భారీ ప్రణాళిక.లిసామాజిక న్యాయంలో చారిత్రాత్మక నిర్ణయాలురాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించి కులాల వారీ సామాజిక స్థితిగతుల వెల్లడి.సుప్రీంకోర్టు తీర్పు అనంతరం 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి, ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన దేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ.బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు శాసనసభ ఆమోదం.12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణతో దాదాపు కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనంగిగ్ కార్మికులకు చట్టబద్ధ గుర్తింపు, సంక్షేమ బోర్డు, సామాజిక భద్రత కల్పించే ప్రత్యేక చట్టంలివిద్యలో సంస్కరణలు.. ప్రభుత్వ బడులకు కొత్త రూపంకేంద్ర ప్రభుత్వం ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి పురోగతి.ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. 105 స్కూళ్ల మంజూరు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు; తెలంగాణ పబ్లిక్ స్కూళ్లతో ప్రభుత్వ విద్యకు కొత్త రూపం.ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు 22 లక్షలకుపైగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం. రూ.720 కోట్ల కేటాయింపు.సంక్షేమ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 212 శాతం పెంపులిమెగా డీఎస్సీ ద్వారా 10,006 మంది ఉపాధ్యాయుల నియామకందాదాపు 11 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్ల కేటాయింపు.లియువతకు ఉద్యోగాలు -- నైపుణ్యాలకు కొత్త వేదికప్రజా ప్రభుత్వ తొలి వెయ్యి రోజుల్లో 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు. గ్రూప్--1 నుంచి డీఎస్సీ వరకు కీలక నియామకాల పూర్తి.టీజీపీఎస్సీ ద్వారా మరో 456 పోస్టులు, పోలీసు నియామక బోర్డు ద్వారా 7,437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు.యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో 1,190 మంది శిక్షణ పూర్తి చేయగా 838 మందికి ప్రముఖ స్థల్లో ఉద్యోగాలు.65 ప్రభుత్వ ఐటీఐలు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దడం.యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌తో క్రీడా రంగానికి కొత్త దిశలివైద్య రంగంలో భారీ విస్తరణ -- సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు అండరాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు.గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో 2,000 పడకల నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం. సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు.తొమ్మిది కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు; మరో 17 కాలేజీల నిర్మాణం.నిమ్స్‌లో 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల మైలురాయి2023 డిసెంబర్ 7 నుంచి 2026 ఆగస్టు 12 వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5,18,186 మందికి రూ.2,526.12 కోట్ల సాయం.సీఎంఆర్ఎఫ్ వైద్య రీయింబర్స్‌మెంట్ ద్వారా 4,78,789 మంది పేద రోగులకు రూ.1,635.34 కోట్లు; 39,712 మందికి రూ.798.41 కోట్ల ఎల్ఓసీలు.ఆహార కల్తీపై ఉక్కుపాదం -- కొత్తగా టీజీ సేఫ్ ఆహార కల్తీపై తనిఖీలు,శాంపిల్ పరీక్షలు, కఠిన చర్యలు.ఆహార కల్తీ, డ్రగ్స్ ముప్పును సమగ్రంగా ఎదుర్కొనేందుకు కొత్తగా టీజీ సేఫ్ సంస్థ ఏర్పాటు.ఆహార కల్తీ నియంత్రణ, డ్రగ్స్ నియంత్రణను ఒకే వ్యవస్థ కిందకు తీసుకువచ్చి లీగల్, ల్యాబొరేటరీ,ఎన్‌ఫోర్స్‌మెంట్‌విభాగాలతోబలోపేతం.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిపై విస్తృత దాడులు, కఠిన చట్టపరమైన చర్యలు.లిడ్రగ్స్‌పై రాజీలేని పోరాటం -- విద్యాసంస్థలకూ బాధ్యతడ్రగ్స్‌పై ఈగల్ వ్యవస్థ ద్వారా ప్రత్యేక పోరాటం. సైబర్ నేరాలు, మహిళలు, పిల్లలభద్రతకు ప్రత్యేక పోలీసింగ్.పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో యాంటీ డ్రగ్ అండ్ సేఫ్టీ కమిటీలు తప్పనిసరి చేసే దిశగా చర్యలు.ప్రతి విద్యాసంస్థలో క్యాంపస్ కోఆర్డినేటర్లు, స్వాటర్ల ఏర్పాటు; విద్యార్థుల్లో అనుమానాస్పద ప్రవర్తనా మార్పులను గుర్తించి విద్యాశాఖ, పోలీసులకు సమాచారంవిద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేసే విద్యాసంస్థలపై గుర్తింపు సస్పెన్షన్ వరకు చర్యలు.ట్రాఫిక్, రోడ్డు భద్రతకు ప్రత్యేక వ్యవస్థపట్టణాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, హైవేలు--ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలను తగ్గించేందుకు కొత్తగా టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో.పట్టణ ట్రాఫిక్ నిర్వహణ, హైవే పెట్రోలింగ్, ప్రమాదాల నివారణకు అవసరమైన నిధులు, ఆధునిక సదుపాయాలతో ప్రత్యేక వ్యవస్థ.ప్రజలకు సాఫీగా, సురక్షితంగా ప్రయాణం అందించడం ప్రధాన లక్ష్యం.లిప్రజల వద్దకే పాలన -- మండల స్థాయికి ప్రజావాణిరాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి విజయవంతమైన నేపథ్యంలో ప్రజల సమస్యలను వారి మండలంలోనే పరిష్కరించేలా అన్ని ఎంపీడీవో కార్యాలయాలకు మండల ప్రజావాణి విస్తరణ.ప్రతి సోమవారం మండల స్థాయి అధికారులంతా ఒకేచోట అందుబాటులో ఉండి అర్జీల పరిష్కారం. చిన్న సమస్యల కోసం ప్రజలు జిల్లా, రాష్ట్ర స్థాయికి వెళ్లాల్సిన అవసరం తగ్గింపు.త్వరలో ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచైనా ఆన్‌లైన్‌లో అర్జీల నమోదు. అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక డాష్‌బోర్డు. ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ.99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో 12,758 గ్రామసభలు, 3,175 వార్డుసభల నిర్వహణ.లిభూ పరిపాలన -- ఉద్యోగులకు భరోసా -- డిజిటల్ గవర్నెన్స్భూ భారతి చట్టం, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు. 3.76 లక్షల కొత్త పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ.ప్రభుత్వ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందించేలా ఆర్థిక క్రమశిక్షణ.కొన్నేళ్లుగా పేరుకుపోయిన రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల్లో వంద రోజుల్లో రూ.600 కోట్ల చెల్లింపు.ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్యభద్రతకు ఎంప్లాయీ హెల్త్ స్కీమ్‌ప్రభుత్వ ఆదాయం పెంచడం నుంచి సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడికి చేర్చడం వరకు కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులు, అధికారులకు ప్రత్యేక అభినందనలు.36 సచివాలయ శాఖల్లో 100 శాతం ఈ-ఆఫీస్.దేశంలో తొలి పూర్తిస్థాయి డిజిటల్ కేబినెట్. వాట్సాప్‌లో 581కిపైగా ప్రభుత్వ సేవలు.లిఆదాయ లీకేజీలకు చెక్ -- ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలుప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదారి పట్టకుండా విజిలెన్స్, పౌరసరఫరాలశాఖల్లో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ భాగాల ఏర్పాటు.పౌరసరఫరాలు, మైన్స్ అండ్ మినరల్స్, జీఎస్టీ తదితర రంగాల్లో ఆదాయ నష్టాలు, ఎగవేతలను గుర్తించి అరికట్టే ప్రత్యేక చర్యలు.రాష్ట్ర ఆదాయాన్ని పెంచి అదే వనరులను ప్రజా సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్న ప్రభుత్వ లక్ష్యం. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలుహైదరాబాద్ చుట్టూ దాదాపు 360 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్డు.రాష్ట్రవ్యాప్తంగా 6,092 కిలోమీటర్ల హ్యామ్ రోడ్ల ప్రణాళిక.హైదరాబాద్ మెట్రో రెండో దశలో ఏడు కారిడార్లతో 122.9 కిలోమీటర్ల విస్తరణ. మామునూరు విమానాశ్రయం, ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధి.మూసీ పునరుజ్జీవనంలో 55 కిలోమీటర్ల సమగ్ర అభివృద్ధి; 39 కొత్త ఎస్టీపీలు.గోదావరి నుంచి 2.5 టీఎంసీల స్వచ్ఛమైన నీటిని మూసీకి తరలించే ప్రణాళిక.పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణబిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్‌లో కీలక రంగాల్లో తెలంగాణ టాప్ అచీవర్.టీజీ-ఐపాస్ ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు.టీజీఐఐసీ భూముల్లో రూ.92,281 కోట్ల పెట్టుబడులు; 78 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలకు మార్గం.నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీతో రూ.73,360 కోట్ల పెట్టుబడులు, 3.5 లక్షల ఉద్యోగ అవకాశాల లక్ష్యం.తెలంగాణపై విశ్వాసంతో పెట్టుబడులుపెడుతున్న దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృతజ్ఞతలు.ఐటీ -- ఏఐ -- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లలో దూసుకెళ్తున్న తెలంగాణ2025-26లో తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లు. 12.14 లక్షల ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు.హైదరాబాద్‌లో 355కిపైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు. 2026లోనే మరో 40 కొత్త కేంద్రాలు హైదరాబాద్‌ను ఎంచుకోవడం.డేటా సెంటర్లు, క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో దేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న గమ్యస్థానాల్లో తెలంగాణ.అమెజాన్ నుంచి తెలంగాణకు అదనంగా 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి.దేశంలో తొలి స్టేట్ ఏఐ డేటా ఎక్స్ఛేంజ్--టీజీడెక్స్ ఏర్పాటు.పర్యాటకం -- తెలంగాణ సంస్కృతికి కొత్త గుర్తింపురాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి సమగ్ర టూరిజం పాలసీ--2025.ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యం పెట్టుకోగా తొలి ఏడాదిలోనే రూ.23,174 కోట్ల పెట్టుబడులు.యువ టూరిజం క్లబ్‌ల ఏర్పాటులో తెలంగాణ దేశంల నంబర్--1.'జయ జయహే తెలంగాణ' గీతానికి అధికారిక గౌరవం. తెలంగాణ తల్లి విగ్రహాల ఆవిష్కరణ.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సముచిత గౌరవం కల్పించేందుకు ప్రత్యేక కమిటీ.తెలంగాణ రైజింగ్--2047.. వెయ్యి రోజుల తర్వాత మరింత పెద్ద లక్ష్యంవెయ్యి రోజుల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి వేసిన పునాదులపై భవిష్యత్తు తెలంగాణ నిర్మాణం.2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యం.క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి వలయాలతో హైదరాబాద్ నుంచి గ్రామీణ తెలంగాణ వరకు సమగ్ర అభివృద్ధి.భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్-జీరో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళిక.ఏఐ సిటీ, డేటా సెంటర్లు, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీతో భవిష్యత్తు తెలంగాణకు బలమైన పునాదులు.

# హెచ్ఎం పోస్టు ఖాళీ.. పర్యవేక్షణ గాలికి!

### బడిబాటకూ దూరం.. నాగల్‌గిద్ద జెడ్పీహెచ్ఎస్‌పై అధికారుల నిర్లక్ష్యమా?

**నాగల్‌గిద్ద, ఆగస్టు 31 :** నాగల్ గిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది క్రితం పదోన్నతిపై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా సిద్ధారెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటికీ జిల్లా సైన్స్ అధికారిగా కొనసాగుతున్నారని స్థానికులు తెలిపారు. దీంతో పాఠశాల నిర్వహణతోపాటు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణ సక్రమంగా జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఇటీవల వేసవికాలంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి కూడా ప్రధానోపాధ్యాయుడు హాజరుకాలేదని స్థానికులు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, తల్లిదండ్రులను పాఠశాల వైపు ఆకర్షించేందుకు నిర్వహించే బడిబాట వంటి కార్యక్రమాల్లోనే హెచ్ఎం అందుబాటులో లేకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు. రెగ్యులర్ హెచ్ఎంను నియమించి పాఠశాల పరిపాలనను గాడిలో పెట్టాలని కోరుతూ కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గణపతి, వార్డు మెంబర్లు రమేష్, తుకారాం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బడుగు, బలహీన



వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందడం ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. రెగ్యులర్ హెచ్ఎంను నియమిస్తే పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చన్నారు.ప్రజావాణిలో అందిన ఫిర్యాదును ఎంపీడీవో మహేశ్వరరావు స్వీకరించి ఎంఈవో మన్మథ కిషోర్‌కు పంపించారు. నేటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ హెచ్ఎంను నియమించి పాఠశాల నిర్వహణ, కాంప్లెక్స్ పర్యవేక్షణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రోజులు గడిచినా కాంగ్రెస్ హామీల అమలు ఏది

### ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), ఆగస్టు 31:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1,000 రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సభలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలతో కాలయాపన చేస్తోందని అన్నారు.రైతులకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటి? అని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రైతు సంక్షేమం, బీమా తదితర అంశాలపై హామీలు ఇచ్చినప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. రైతు కుటుంబాలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించిందని విమర్శించారు.అదేవిధంగా కార్మికులు, పేదలు, మహిళలు, నిరుద్యోగులు, గ్రామీణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.గతంలో ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన లబ్ధిదారుల జాబితాలను సేకరించి సంబంధిత అధికారులకు అందించడంతో పాటు ప్రతి గ్రామం, ప్రతి వార్డులో సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేశామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు."ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఓట్లు పొందిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే" అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం సభలు, సమావేశాలు నిర్వహించడం కాకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఎన్ని హామీలు అమలు చేశారో, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో ప్రభుత్వం ప్రజల ముందుంచాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రంకుగౌరవనీయులైన తహశీల్దార్ కి,

**నారాయణఖేడ్ మండలం,సంగారెడ్డి జిల్లా.**




విషయం: అబ్బెంద గ్రామ పరిధిలోని లోటస్ ఫార్మ్ ల్యాండ్‌పై సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులపై స్పష్టత వచ్చే వరకు రిజిస్ట్రేషన్లు నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి.గౌరవనీయులైనసార్/మేడమ్ గారికి,నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామ పరిధిలో లోటస్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో సాగు భూమిని ప్లాట్లుగా విభజించి ప్రజలకు విక్రయిస్తున్న వ్యవహారంపై పలు అనుమానాలు, ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.సదరు ప్రాజెక్టును సుమారు 50 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీగా ప్రచారం చేస్తూ, రూ.18 లక్షలకు 1,210 గజాల ప్లాట్‌తో పాటు 1బీహెచ్‌కే ఫార్మ్‌హౌస్, మహోగని మరియు ఇతర మొక్కలు, రిసార్ట్, వీకెండ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని ప్రచారం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది.అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు ప్రచారానికి భిన్నంగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాజెక్టులోని కొంత భూమి గుట్టలపై ఉన్నట్లు, సరైన రహదారి సౌకర్యం లేదని, ప్రాజెక్టుకు చేరుకోవడానికి వాగు దాటాల్సిన పరిస్థితి ఉందని స్థానికుల నుంచి సమాచారం అందుతోంది. వర్షాకాలంలో వాగు ప్రవాహం కారణంగా రాకపోకలకు ఇబ్బందులు, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం కూడా ఉందని తెలియజేస్తున్నాము.ఈ నేపథ్యంలో కింది అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపించాలని కోరుతున్నాము:1. సదరు భూమి యొక్క వాస్తవ భూ స్వరూపం, భూమి వినియోగం, రెవెన్యూ రికార్డులను పరిశీలించాలి.2. ఫార్మ్ ల్యాండ్ పేరుతో ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలి.3. ప్రాజెక్టులో రిసార్ట్, వీకెండ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ తదితర నిర్మాణాలకు సంబంధిత శాఖల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొందారా అనే విషయాన్ని నిర్ధారించాలి.4. గుట్టలను తవ్వి రహదారులు ఏర్పాటు చేసినట్లయితే, అందుకు సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించాలి.5. ప్రాజెక్టుకు సరైన రహదారి, రాకపోకల సౌకర్యం, ఇతర మౌలిక వసతులు ఉన్నాయా లేదా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించాలి.6. ప్రజలకు ఇచ్చే ప్రకటనలు, బ్రోచర్లలో పేర్కొంటున్న హామీలు వాస్తవాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా విచారణ చేయాలి.7. విచారణ పూర్తయ్యే వరకు, ప్రజలకు నష్టం కలగకుండా ఫార్మ్ ల్యాండ్ పేరుతో జరుగుతున్న రిజిస్ట్రేషన్లను తాత్కాలికంగా నిలిపివేయడానికి సంబంధిత ఉన్నతాధికారులకు సిఫారసు/చర్యలు తీసుకోవాలి.8. నిబంధనలకు విరుద్ధంగా భూమి విక్రయాలు లేదా నిర్మాణాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

కాబట్టి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై తక్షణమే క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి, భూమి, రహదారి, నిర్మాణాలు, రిసార్ట్, స్విమ్మింగ్ పూల్ మరియు ప్లాట్ల విక్రయాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని మనవి చేస్తున్నాము. ధన్యవాదములతో ,వినతిదారులు:అనుముల తుకారాంబీఎస్పీ అధ్యక్షులు, నారాయణఖేడ్తేదీ: 31-08-2026స్థలం: నారాయణఖేడ్

# మాలలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు

### జీవో 99 ను రద్దు చేసి మాల విద్యార్థులకు, ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి

### గ్రూపు 3 కి 20 లోపు రోస్టర్ పాయింట్స్ లను తగ్గించాలి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 31** జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు సోమవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు గుజ్జుక పరశురాం మరియు జిల్లా మాల సంఘం నాయకులు పాల్గొనగా పోలీసులు పాషవికంగా వ్యవహరిస్తూ వారిని అరెస్టు చేయడాన్ని ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుజ్జుక పరశురాం మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేస్తుందని మాల విద్యార్థులకు, ఉద్యోగస్తులకు జీవో 99 ద్వారా అన్యాయం జరుగుతుందని తెలుపుతూ రోస్టర్ ని సవరించే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై కక్ష సాదింపు చర్యలు మానుకోవాలనిమాలల భవిష్యత్తు ను చిద్రం చేస్తున్న జివో 99 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 20 లోపు రెండు రోస్టర్ పాయింట్స్ ను గ్రూప్ 3 కి కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగం ఆంజనేయులు, జిల్లా నాయకులు గుమ్మడి మురళి, కైరా బాలు, యూత్ నాయకులు బుర్ఖా వెంకటేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత జిల్లా రెవెన్యూ అధికారి మాలతి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఆగస్టు 31**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి మాలతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ప్రజావాణిలోఆమె మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 86 దరఖాస్తులు అందాయన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్కాచెల్లెళ్ల రక్షణకు షీ-యాప్స్‌పై అవగాహన కార్యక్రమం




**ఏటూరునాగారం, ఆగస్టు 31 (మీడియా టుడే):**

ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) యూనిట్ మరియు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అక్కాచెల్లెళ్ల రక్షణకు షీ-యాప్స్" అనే అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న వివిధ రకాల వేధింపులు, ఆకతాయిల వేధింపులు, అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరింపులు, ఫోన్ ద్వారా వేధింపులు, ఫ్రాంక్ కాల్స్ వంటి అంశాలపై ములుగు జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న సోషల్ మీడియా వేధింపులు, అసభ్యకరమైన సందేశాలు, ఫోటోలు, వీడియోలు పంపడం, పని ప్రదేశాల్లో జరిగే వేధింపులు తదితర అంశాలపై వివరించారు. ఇటువంటి ఘటనలకు సంబంధించిన చట్టాలు, బాధితులకు అందుబాటులో ఉన్న రక్షణ చర్యల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఎలాంటి ప్రమాదం లేదా వేధింపులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, అవసరమైతే 181 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. అలాగే మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న టీ-సేఫ్ యాప్ వినియోగం, దాని ప్రయోజనాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అశోక్, ములుగు జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవిచంద్ర, అధ్యాపక బృందం మరియు విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవాలందించడం అభినందనియం

**ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్ఐ రవీందర్ నాయుడు కి ఘన సన్మానం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 31**


43 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించి సోమవారం రోజు ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ రవీందర్ నాయుడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే .ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో ఎస్.ఐ రవీంద్ర నాయుడు 43 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సుదీర్ఘ కాలంపాటు సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లాలో కోర్ట్ కేసులలో నిందుతులకు శిక్షలు పడటంలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ అందరిని సమనవ్యయ పరుస్తూ కీలకంగా పని చేసారని ఈసందర్భంగా ఎస్పీ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రావణ్ యాదవ్ పాల్గొన్నారు.

## చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలి

**ఏఈ పనేంద్ర ని కలిసి వినతిపత్రం అందజేసిన కాలనీ వాసులు,**

**విద్యుత్ సరఫరా లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న కాలనీవాసులు,**

**అంధకారంలో 40 కుటుంబాలు ,-సమస్య తీర్చాలని వేడుకుంటున్న డబల్ బెడ్రూం కాలనీ వాసులు**



**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 31**

చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ వాసులు విద్యుత్ శాఖ ఏఈని కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలోని ఇళ్లకు ఇప్పటివరకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ వినియోగంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఇంటికి ప్రత్యేకంగా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు ఇబ్బందులు పడకుండా అధికారులు స్పందించి విద్యుత్ మీటర్ల ఏర్పాటు, సరఫరా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ వాసుల వినతిని పరిశీలించిన ఏఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం దాస్ రమేష్ గౌడ్, మధు, గణేష్, లక్ష్మయ్య, గోపాల్, రాహుల్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ విద్యాభివృద్ధికి మరో మైలురాయి

**శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల నూతన బాలుర, బాలికల హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**విద్యార్థులు కష్టపడి చదివి ర్యాంకులు తీసుకురావాలి - పొన్నం ప్రభాకర్**






**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 31**

హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని శాతవాహన విశ్వవిద్యాలయ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. సోమవారం ఉదయం ఉమ్మాపూర్ గ్రామంలోని కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల వసతి కోసం రూపుదిద్దుకోనున్న నూతన బాలుర, బాలికల హాస్టల్ భవనాలకు రాష్ట్ర రవాణా, బి.సి. సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ సమక్షంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతాన్ని విద్యాపరంగా అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇక్కడ చదువుకునే ప్రతి విద్యార్థికి నేను ఒక సంరక్షకుడిగా, అండగా ఉంటానని విద్యార్థులు తమ చదువుపై శ్రద్ధ వహించి, ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి నిరంతరం శ్రమించాలి. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,గ్రామీణ ప్రాంత ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , వారికి అవసరమైన వసతి, అన్ని రకాల మౌలిక అవసరాలను కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం --వీసీ ఆచార్య యు. ఉమేష్ కుమార్శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నూతన హాస్టల్ భవనాలకు శంకుస్థాపన జరగడం కళాశాల ప్రగతిలో ఒక ముఖ్యమైన మైలురాయని, కళాశాలలో అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన బోధనను అందించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని భవిష్యత్తులో ఈ ఇంజనీరింగ్ కళాశాలను హుస్నాబాద్ ప్రాంతానికే ఒక విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని, హుస్నాబాద్ పరిసర ప్రజలు,తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని తమ పిల్లలను ఈ ఇంజనీరింగ్ కళాశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీసీ ఓఎస్డీ డాక్టర్ డి. హరికాంత్, డీన్ సీడీసీ డాక్టర్ జాఫర్ జరీ, విశ్వవిద్యాలయ ఈసీ సభ్యులు సిరిపురం ఈశ్వర్, బొలిశెట్టి రజిత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ అబ్రార్ బాఖీ, యూనివర్సిటీ ఇంజినీరింగ్ అధికారులు, వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఇంజినీరింగ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ప్రజల ఇళ్లపై హైటెన్షన్ కత్తి!

**సర్వే లేదు.. ప్రజాభిప్రాయం లేదు..**

**అభ్యంతరాలు పట్టించుకోరు!-కాంట్రాక్టర్ పనులకే అధికారుల వత్తాసా?**




**ములుగు జిల్లా ఏటూరునాగారం ఆగష్టు31(మీడియా టుడే)**

ఆకులవారి ఘనపురంలో గ్రామస్థుల తీవ్ర ఆగ్రహంఏటూరునాగారం మండలం, ఆకులవారి ఘనపురం:ప్రజల భద్రతను పక్కనపెట్టి హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలతో ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురం గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వందలాది కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతంలో సరైన సర్వే, స్థల పరిశీలన, ప్రభావిత కుటుంబాల అభిప్రాయ సేకరణ లేకుండానే ఇళ్లకు అత్యంత సమీపంగా హైటెన్షన్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నివాస ప్రాంతాలకు సమీపంలో 33 కేవీ విద్యుత్ లైన్ ఉన్నప్పటికీ, మరో కొత్త హైటెన్షన్ లైన్‌ను ఇళ్లకు దగ్గరగా తీసుకురావడంపై గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని ఎందుకు పరిశీలించడం లేదని వారు అధికారులను నిలదీస్తున్నారు. కాంట్రాక్టర్ పనులే ముఖ్యమా.. ప్రజల ప్రాణాలే ముఖ్యమా? విద్యుత్ లైన్ ఏర్పాటు పనుల్లో ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా కాంట్రాక్టర్ పనులు ముందుకు సాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతంలో పనులు జరుగుతున్నా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించకుండా వ్యవహరిస్తున్నారనేవిమర్శలువెల్లువెత్తుతున్నాయి. "కాంట్రాక్టర్ పని పూర్తిచేయడం కోసం ప్రజల అభ్యంతరాలను తొక్కిపెట్టడం ఎందుకు? ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు కాంట్రాక్టర్ పనులకు అనుకూలంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు--కాంట్రాక్టర్ మధ్య ఏమైనా అవగాహన ఉందా? ప్రజల అభ్యంతరాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు? అనే అనుమానాలు గ్రామస్థుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ పూర్తి వివరాలతో ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. "సర్వే చేయకుండా స్తంభాలు ఎలా పాతుతారు?" తమ ఇళ్లకు అత్యంత సమీపంగా హైటెన్షన్ లైన్ ఏర్పాటు చేయడానికి ముందు ప్రభావిత కుటుంబాల వద్దకు వచ్చి పరిస్థితిని పరిశీలించాల్సి ఉందని గ్రామస్థులు అంటున్నారు. కానీ తమకు సరైన సమాచారం ఇవ్వకుండానే పనులు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. "మా ఇళ్లకు ప్రమాదకరంగా దగ్గరగా లైన్లు వేస్తున్నారు. మా అభ్యంతరాలు ఎవరు వినాలి? మా ఇళ్ల పరిస్థితిని అధికారులు స్వయంగా పరిశీలించారా?" అంటూ బాధిత కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. పేదల ఇళ్లే లక్ష్యంగా ఎందుకు? ఆకులవారి ఘనపురంలో పేద, వెనుకబడిన, గిరిజన కుటుంబాలు అధికంగా నివసిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రజలు ఆర్థికంగా బలహీనంగా ఉన్నారనే కారణంతో వారి అభ్యంత ంరాలను పట్టించుకోకుండా పనులు కొనసాగించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైటెన్షన్ లైన్ తమ ఇళ్లకు సమీపంగా వెళ్లడం వల్ల భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణం, మరమ్మతులు, ఆస్తి వినియోగం వంటి అంశాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నా ఎందుకు పట్టించుకోరు? ప్రధాన రహదారి వెంట, ఇళ్లకు దూరంగా ఉన్న ప్రభుత్వ భూముల ద్వారా లేదా సాంకేతికంగా సాధ్యమైన ఇతర మార్గాల్లో విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల ఇళ్లను తప్పించి లైన్ వేయడానికి అవకాశం ఉన్నప్పుడు అదే మార్గాన్ని ఎందుకు ఎంచుకోవడం లేదు? అన్న ప్రశ్న ఇప్పుడు గ్రామంలో ప్రధాన చర్చగా మారింది. అధికారులపై ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్గ్రామస్థుల ఆరోపణలు నిజమైతే బాధ్యులైన అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల అభ్యంతరాలను నమోదు చేయకుండా, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించకుండా పనులు కొనసాగించడానికి ఎవరు అనుమతించారో అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా విద్యుత్ లైన్ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌కు సంబంధించి పనుల అనుమతులు, మార్గం ఎంపిక, సాంకేతిక సర్వే, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను ఉన్నతాధికారులు పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటారా? ప్రజల అభ్యంతరాలు ఉన్న ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లు విచారణలో తేలితే బాధ్యులైన అధికారులతో పాటు సంబంధిత కాంట్రాక్టర్‌పైనా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల మాట . వినకుండా అభివృద్ధి ఎలా? విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు. మొత్తం మండలానికి ఉపయోగపడే విద్యుత్ సదుపాయాలు రావడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే ప్రజల ఇళ్లకు ఇబ్బంది కలిగించే మార్గాన్ని కాకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలని కోరుతున్నారు. "అభివృద్ధికి మేము అడ్డంకి కాదు.. కానీ కాంట్రాక్టర్ పనులు పూర్తిచేయడం కోసం మా ఇళ్ల భద్రతను పణంగా పెట్టకండి" అని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు. "ప్రజల ఇళ్ల కంటే కాంట్రాక్టర్ పనులే ముఖ్యమా?" ఆకులవారి ఘనపురం గ్రామస్థుల ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముందుగా క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి, ప్రభావిత కుటుంబాల అభ్యంతరాలను లిఖితపూర్వకంగా స్వీకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించిన తర్వాతే పనులు కొనసాగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల అభ్యంతరాలను పక్కనపెట్టి పనులు కొనసాగిస్తే బాధ్యత ఎవరిది? కాంట్రాక్టర్‌దా.. అధికారులదా? అనే ప్రశ్న ఇప్పుడు ఆకులవారి ఘనపురంలో మార్మోగుతోంది. ఉన్నతాధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి వాస్తవ పరిస్థితిని పరిశీలించి, ప్రజల ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. "ప్రజల భద్రతే మొదటి ప్రాధాన్యత కావాలి.. కాంట్రాక్టర్ పని పూర్తి చేయడం కాదు."



# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి



**నడిగూడెం, ఆగస్టు31 (మీడియా టుడే)-:**
మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుత రోజులలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని నడిగూడెం మండలం తహసీల్దార్ లావూరి మంగ కోరారు. సోమవారం నడిగూడెంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనిక వ్యవసాయంతో భూసారం పూర్తిగా దెబ్బతిన్నదని, మళ్లీ భూసారం పెరగాలంటే ప్రకృతి చేయాలన్నారు. తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో కనీసం ఒక అర ఎక రంలో లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. వ్యవసాయ భూమి లేని వారు తమ ఇళ్లల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో కూరగాయలను సాగు చేసుకోవాలన్నారు. భూసారం పెరగాలంటే పశువుల పెంట, జీవామృతం, ఘనజీవామృతం, పచ్చిరొట్ట ఎరువులను వాడాలన్నారు. అలాగే చీడపీడల నివారణ కోసం మనకు అందుబాటులో లభించే ఆవు మూత్రం ఆవు పేడ ద్రావణం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, వావిలాకు కషాయం, లొట్ట పీస్ ఆకు కషాయం తదితర ద్రావణాలను తయారు చేసుకొని పిచికారి చేయాలన్నారు. దీంతో చీడ పీడలు సమర్థవంతంగా నివారించబడతాయన్నారు. మనతోపాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం మార్గమన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గోపయ్య ను అభినందించారు. అనంతరం ఎం పి డి ఓ మల్సూర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గత నాలుగేళ్లుగా ప్రకృతి వ్యవసాయం పై చేస్తున్న రైతు చైతన్య కార్యక్రమాన్ని అభినందించారు. నడిగూడెం కు చెందిన రైతులు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. గ్రామంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్ల కార్డులతో ప్రదర్శనతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం మనందరి బాధ్యత, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం, సేవ్ సాయిల్, లాంటి పలు నినాదాలతో నిర్వహించిన ర్యాలీ గ్రామస్తులను, రైతులను ఆకట్టుకున్నది. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తామని, వ్యవసాయ భూమి లేకుంటే ఇళ్లల్లో కూరగాయలు పెంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావూరి మల్సూర్, మండల వ్యవసాయ అధికారి గోలి మల్సూర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు లావణ్య, రెమిడాల దుర్గ ప్రసాద్, శ్రీనివాసరావు, ఆదర్శ రైతు కన్నెబోయిన రామారావు, స సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు హైమావతి, భాగ్యలక్ష్మి, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా గుగులోతు లచ్చిరాం.. కొత్త కమిటీకి బాధ్యతలు

**మల్లంపల్లి, ఆగస్టు 31 ( మీడియా టుడే):**
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మల్లంపల్లి మండలంలోని శ్రీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. మల్లంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, గ్రాజూ చైర్మన్ బొక్క సత్తిరెడ్డితో పాటు జోషి, రాము, జింక వేణు తదితరులు హాజరయ్యారు. శ్రీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా గుగులోతు లచ్చిరాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కొట్టే ఆనందం, ప్రధాన కార్యదర్శిగా పంచగిరి రాజు, సహాయ కార్యదర్శిగా బానోతు మోహన్, కోశాధికారిగా బిలావత్ దేస్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అజ్మీర రాజేందర్, గుగులోతు బిక్షపతి, గుగులోతు సుందర్, తోట కిరణ్ రాజ్, దాసరి రాజయ్య, మొగిలగాని రమేష్, బిలావత్ దస్రు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



**కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం**
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి శ్రీనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికలో శ్రీనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సాధించే దిశగా నూతన కమిటీ, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీకి బలమైన పునాది వేయడంలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు .నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఐడీఓసీలో 162 దరఖాస్తులు

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 31**
ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 162 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లో స్వీకరణ..**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు.. బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 07, చందుర్తి మండలం 0, ఇల్లంతకుంట మండలం 08, గంభీరావుపేట మండలం 10, కోనరావుపేట మండలం 08, ముస్తాబాద్ మండలం 20, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 12, వీర్నపల్లి మండలం 07, వేములవాడ అర్బన్ మండలం 06, వేములవాడ రూరల్ మండలం 04, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 08 చొప్పున వచ్చాయి. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు



# వివిధ భాషల్లో వ్యక్తిగత ప్రావీణ్యం కనబరిచిన వరుణ్‌కి శాలువాతో సన్మానం

### సన్మానించిన ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు : గంధమల్ల ఆనంద్ గౌడ్



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 31**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పైల్వాన్ పురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న వరుణ్ రజక సామాజిక వర్గానికి చెందిన బాలుని పాఠశాల ఉపాధ్యాయుని శాలువాతో సత్కరించడం జరిగింది. వరుణ్ అనే బాలుడు వివిధ భాషల్లో ఉపన్యాసం, వ్యక్తిగత నైపుణ్యం లో ప్రావీణ్యత కనబడుచుతూ, వివిధ సోషల్ మీడియా మాధ్యమాల్లో యాక్టివ్ గా తన యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించడం జరుగుతుంది. అందుకు వారు ఆ బాలుని సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ నేటి బాలలు అనేక రంగాలుగా నైపుణ్యం సాధించాలని, అందుకుగాను భారత ప్రధాని నరేంద్ర మోడీ నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలుగా సహకరిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ పర్యవేక్షించారు. వారి వెంట ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేషన్ కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్ , ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నపురం శ్రీశైలం, ఓవిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రామచంద్రం ముదిరాజ్, కిసాన్ మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తెల్జూరి రాములు యాదవ్,పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటేశం, జిల్లా నాయకులు బొడిగే ఆనంద్, కనకాల అశోక్ రెడ్డి, మండల పదాధికారులు మందుల నాగరాజు, గంగదారి దయాకర్, వెంకటేశం, శ్రీనివాస్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 31**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌తో ఎరువుల బుకింగ్ సులభం

### మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య

### 48 గంటల్లో ఎరువులు పొందే అవకాశం.. అన్ని కేటగిరీల రైతులకు అవకాశం

**మంథని, 31 ఆగస్టు ( మీడియా టుడే )**



ఎరువుల పంపిణీని పారదర్శకంగా, సులభతరం చేసేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ అందుబాటులోకి తెచ్చిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన అన్ని రకాల ఎరువులను ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని మంథని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య తెలిపారు. నమోదు చేసుకున్న రైతులకు 48 గంటల్లో ఎరువులు అందేలా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టాదారు రైతులతో పాటు మరణించిన పట్టాదారుల వారసత్వం నమోదు కాని భూములను సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, అటవీ హక్కుల పట్టాలు కలిగిన వారు, పోడు భూములు, దేవాదాయ శాఖ భూములు, ప్రభుత్వ, సంస్థలు, సామాజిక భూములు సాగు చేస్తున్న రైతులు కూడా ఈ విధానం ద్వారా ఎరువులు పొందవచ్చని తెలిపారు. ఆధార్, ఫోన్ నంబర్ ధ్రువీకరణ అనంతరం భూమి వివరాలు నమోదు చేసేటప్పుడు సంబంధిత కేటగిరీని ఎంపిక చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల్లో భూమి ఉన్న రైతులు, చట్టపరమైన వారసులు, యజమానులుగా ఉండి భూమి వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నవీకరించబడని రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. భూమి వివరాలు నమోదు కాని రైతులు 'భూమిని జోడించు' ఎంపిక ద్వారా సాగు చేస్తున్న భూమి సర్వే నంబర్, విస్తీర్ణాన్ని నమోదు చేస్తే సంబంధిత వ్యవసాయ అధికారి పరిశీలనకు వెళ్తుందని తెలిపారు. అధికారి ఆమోదం పొందిన తర్వాత ఎరువులను నమోదు చేసుకుని పొందవచ్చన్నారు. రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువులు నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు లేకుండా వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎరువుల విక్రయదారులు సహకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని, రైతులు ఎరువుల లభ్యతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

# సంచార తెగల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 31, 2026**



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంచార జాతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వెనుకబడిన సంచార, విముక్త తెగల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సంచార తెగల పిల్లలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వాలు అందించే పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. సంచార జాతుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజంలో వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్.



**నిర్మల్ జిల్లా: (మీడియా టుడే)ఆగస్టు 31, 2026**
ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణి కార్యక్రమంలో 6 దరఖాస్తులు

### స్వీకరణ ఎంపీడీవో, నోడల్ అధికారి : జి. జలంధర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 31**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజల సమస్యలు, ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. మొత్తం 21 శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించగా, అందులో ఒక దరఖాస్తు విద్యుత్ షాక్ కారణంగా గేదెలు/గేదెలకు జరిగిన నష్టానికి సంబంధించినదిగా, వాటికి సంబంధించిన బీమా పరిహారం (ఇన్సూరెన్స్ క్లెయిమ్) మంజూరు చేయించాలని కోరుతూ సమర్పించబడింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు సేవ చేయడానికే మేము ఇక్కడ ఉన్నాం. ప్రజలు తమ సమస్యలను, ఇబ్బందులను నిరభ్యంతరంగా మా దృష్టికి తీసుకురావాలి. సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మీడియా టుడే

మంగళవారం, సెప్టెంబర్ 01, 2026

# అక్రమ పట్టాలపై చర్యలు తీసుకోవాలి

**- తమ భూమిని ఇతరుల పేర్లపై పట్టా చేశారని ఆరోపణ**

**- ప్రజావాణి లో అధికారులకు బాధితుల ఫిర్యాదు**



**జేడీ మల్లంపల్లి ఆగస్టు 31 (మీడియా టుడే)**
జేడి మల్లంపల్లి మండలం రామచంద్రాపురం శివారులోని సర్వే నంబర్ 3293లో తమ కుటుంబానికి చెందిన భూమిని తమకు తెలియకుండా ఇతరుల పేర్లపై అక్రమంగా పట్టా చేశారని ఆరోపిస్తూ భూమ స్వామి కుటుంబ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు.అక్రమంగా జరిగిన పట్టా మార్పిడులను రద్దు చేసి తమ భూమిని తమ పేర్లపై పట్టా చేయాలని కోరారు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. బొల్లోనపల్లి గ్రామానికి చెందిన భూమ స్వామి తండ్రి భూమ లక్ష్మయ్య పేరున సర్వే నంబర్ 3293, ఖాతా నంబర్ 1517లో 2 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు.ఈ భూమిని తమ కుటుంబం సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు.అయితేతమకుఎలాంటి సమాచారం,అనుమతి లేకుండా భూమిలోని 1 ఎకరం 32 గుంటలను ఇతరుల పేర్లపై పట్టా మార్పిడి చేసినట్లు ఆరోపించారు. రామచంద్రాపురం గ్రామానికి చెందిన మార్త సదానందం,తండ్రి రాజయ్య తమ భూమిలోని 0.36 గుంటలను క్యాతం ప్రవళిక,భర్త రమేష్ పేర్లపై పట్టా చేయించినట్లు,మరో 0.36 గుంటలను ఓ మైనింగ్ పేరున పట్టా చేయించినట్లు ఫిర్యాదులో తెలిపారు.సదరు భూమిలో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు సమస్య పరిష్కారానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడమే కాకుండా తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు.అధికారులు సమగ్ర విచారణ చేపట్టి భూమి రికార్డులను పరిశీలించి,అక్రమ పట్టాలను రద్దు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో భూమ స్వామి,స్వరూప, జనార్దన్,చంద్రమౌళి, కవిత,ప్రవీణ్,పూల,సతీష్,మేఘ అర్జున్, సందీప్ ఉన్నారు.

# ప్రజా భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం

**కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలి: ఎస్పీ నరసింహ.**



**సూర్యాపేట, ఆగస్టు 31 (మీడియా టుడే):**
పోలీసు కార్యాలయాల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహ సోమవారం వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.అనంతరం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డీఎస్పీ దర్యాప్తు అధికారిగా వ్యవహరించే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, తీవ్రమైన చీటింగ్ కేసులు, పోక్సో కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. చట్ట ప్రకారం నిర్దేశించిన సమయంలోనే దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరుతో పాటు సిబ్బంది విధి నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు.ప్రజా భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు. పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతర తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడంతో పాటు రోడ్డు భద్రతా ప్రమాణాలను పెంపొందించే చర్యలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రాజశేఖర్, వెంకటయ్య, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు యాదవేందర్ రెడ్డి, మహేష్, అనిల్ రెడ్డి, స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, డీసీఆర్‌బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విముక్త జాతుల అభ్యున్నతికి ప్రాధాన్యం

**గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, ఆగస్టు 31 (మీడియా టుడే):**
సమాజంలో అత్యంత వెనుకబడిన విముక్త జాతుల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విముక్త జాతుల దినోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చారిత్రక కారణాలతో తీవ్ర అణచివేతకు గురైన వర్గాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బ్రిటిష్ పాలనలో అమలైన 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' కారణంగా కొన్ని వర్గాలు తీవ్ర అన్యాయానికి గురయ్యాయని పేర్కొన్నారు. పుట్టుకతోనే నేరస్తులుగా ముద్ర వేసి సమాజానికి దూరం చేసిన ఆనాటి విధానాలు వారి అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారాయని అన్నారు.స్వాతంత్ర్యం అనంతరం ఆ చట్టం రద్దయినప్పటికీ ఆయా వర్గాలు నేటికీ అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నాయని తెలిపారు. వారికి తగిన గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, గృహ వసతి కల్పించడం ద్వారా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

**క్షేత్రస్థాయి నుంచి కార్యాచరణ :**
విముక్త జాతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు గ్రామస్థాయి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓలు, డీఎల్‌పీఓలు, పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేసి గ్రామాల్లోని సమస్యలు, అవసరాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రస్తుతం నిర్దిష్ట గణాంకాలు అందుబాటులో లేనందున ప్రాథమిక సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాలని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను శాచురేషన్ పద్ధతిలో అందేలా ప్రాధాన్యతా క్రమంలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన వారికి విడతల వారీగా లబ్ధి చేకూర్చేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

**వెనుకబడిన వర్గాల అవసరాలపై ప్రత్యేక దృష్టి:**
జిల్లా స్థాయి అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించినప్పుడు కేవలం విముక్త జాతుల సమస్యలకే పరిమితం కాకుండా వెనుకబడిన అన్ని వర్గాల అవసరాలను గుర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్లిష్టమైన సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

**ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అభినందనీయం:**
సూర్యాపేట జిల్లా ఎల్లప్పుడూ చైతన్యవంతమైనదని,



ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సేవలు అందించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం జిల్లా ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విశాల్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, కౌన్సిలర్ ఊరా రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, యాదవ సంఘం నాయకులు కోడి లింగయ్య, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బహుజన మహాసభ ప్రతినిధి వీరబోయిన వెంకట్ యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బాధ్యులు చిన్న శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సామాజిక వర్గాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 1000 రోజులు కాంగ్రెస్ పాలనలో ,ప్రజల సమస్యలపై

# వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరశంఖం

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి.**



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 31):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరశంఖం పూరించింది.ఏడు రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. తిమ్మాజీపేట, బిజినపల్లి, నాగర్‌కర్నూల్ రూరల్,టౌన్ తెలకపల్లి, తాడూరు మండలాల నుంచి హాజరైన ముఖ్య నాయకులతో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని మాజి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించిందని. కానీ నేడు ఆ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందని.ప్రజలకు ఇచ్చిన హామీలు హామీలు ఎక్కడ?అందులో ఎన్ని అమలు చేశారు?ఎన్ని అమలు చేయలేదు?అమలు చేయని హామీల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు ఏమిటి?ఈ అంశాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వాస్తవాలు, నిజాలు అధికారిక గణాంకాలను ఆధారంతో సహా వివరించాలి.ప్రతి రోజు ప్రతి గ్రామంలో ప్రజలకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపైన చర్చ కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి మండల స్థాయి నాయకుడు తన పరిధిలోని గ్రామాలను నిరంతరం సందర్శించాలని,జిల్లా కేంద్రంలో,ప్రతి మండలంలో– నిరసన కార్యక్రమాలుపార్టీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో,ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై సచేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. మండల నాయకత్వం ముందుగానే కార్యాచరణ రూపొందించి నాయకులు, కార్యకర్తల సమన్వయం చేసుకొని గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాల నిర్వహణ కోసం కృషి చేయాలని,కేవలం కార్యక్రమం నిర్వహించడం కాదని, ప్రజా సమస్యకు పరిష్కారం వచ్చే వరకు పోరాటం కొనసాగించాలని.మహిళల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మహిళలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహిళలతో కలిసి గ్రామస్థాయి నుంచి మండలస్థాయివరకు కార్యక్రమాలునిర్వహించాలని. మహిళలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసిమహిళలకు ఇచ్చిన హామీలువాటి అమలు, పరిస్థితి,మహిళలకు సంబంధించిన సంక్షేమ పథకాల ప్రస్తుత పరిస్థితిపెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలు వంటి అంశాలపై చర్చించాలని,.మహిళల సమస్యలను మహిళల గొంతుతోనే ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.విద్యార్థులు, యువత సమస్యలపై పోరాటం:-విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామం నుంచి మండల స్థాయి వరకు గుర్తించాలని,ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై విద్యార్థులు, యువతతో చర్చలు నిర్వహించి అవసరమైన చోట ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేపట్టాలని,రైతుల సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకోవాలి.ప్రతి గ్రామంలో రైతులతో సమావేశమై వారి సమస్యలను నమోదు చేయాలని.రైతు బంధు పైన,రైతు రుణమాఫీపైన ,సాగునీరు,ఎరువులు, విత్తనాల లభ్యత కరెంట్ పైన వంటి అంశాలను గుర్తించి ప్రభుత్వ వైపాల్యాలను రైతుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ప్రజల సమస్యలపై ప్రతి గ్రామంలో ప్రత్యేక దృష్టి పెట్టాలనిప్రతి నాయకుడు గ్రామంలో ఉండాలని,ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండాలని,ప్రతి సమస్యపై స్పందించాలని,ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకే గుర్తు చేయాలని,ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని,పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని.గ్రామ స్థాయిలో పార్టీ బలపడితేనే రేపు మనం అధికారంలోకి రాగలమని మనో ధైర్యం కల్పించారు.అందుకే ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి... ప్రజల సమస్యలపై పోరాడి... ప్రజల గొంతుకగా నిలవాలని అన్నారుఈ సమావేశంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 31):**
నార్హులైన ప్రతి పేద కుటుంబానికి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు వేగాంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ డీలర్లను ఆదేశించారు. సోమవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా, ఎటువంటి అక్రమాలు లేకుండా అందేలా చూసుకోవాలని సూచించారు.రేషన్ కార్డుదారుల ఈ-కేవైసీ నమోదు మరియు ఆధార్ సీడింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.సాంకేతిక లోపాలు లేదా బయోమెట్రిక్ సమస్యల వల్ల ఏ ఒక్క అర్హుడికి రేషన్ బియ్యందూరమవ్వకూడదని, రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**విద్యా వైద్య రంగాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి**

**ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం శ్రేణులు**



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 31):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మరియు మండలంలోని నెలకొన్న స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యా వైద్య రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ నాగర్ కర్నూల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన కి వినతి సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మరియు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యల పైన సర్వే నిర్వహించడం జరిగిందని,జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మరియు సంక్షేమ హాస్టల్ లో ప్రధానంగా ఉపాధ్యాయుల కొరత అటెండర్లు స్కావెంజర్ల కొరత ఉందని కొన్ని పాఠశాలల్లో వర్షం వస్తే నీరు గారుతున్న పరిస్థితి ఉందని, దీని మూలంగా విద్యార్థులు చదువుకోడానికి అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా పిల్లలకు చదువు చెప్పడానికి తగినంత సంఖ్యలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా తరగతి గదులు అనుకున్నంత రీతిలో లేకపోవడం వల్ల విద్యార్థులు పరండాల్లో కూర్చోబెట్టి చదువు చెబుతున్న దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వర్షం వస్తే ఇళ్లకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కారం కావడం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఓపి సేవలు రెండు గంటల వరకు పొడిగించాలని ఎన్నిసార్లు వినతి ఇచ్చిన అధికారులు మాత్రం వాటిని పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆయన అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులు ఆసుపత్రికి వచ్చేసరికి మధ్యాహ్నం 12 గంటల అవుతుందని అప్పటికే ఓపి టైం అయిపోతున్నవల్ల నిరాశతో వెను తిరుగుతున్నారని దీనిపై అధికారులు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా జనరల్ ఆస్పత్రిలో నిరుపయోగంగా ఉన్న లిఫ్టులు వెంటనే వాడకంలోకితీసుకురావాలని అదేవిధంగా కార్మికులకు ఇవ్వాల్సిన ప్రతినెల వేతనాలు ఒకటో తేదీ చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సందర్భంగా సమస్యలతో ఉన్న వినతిపత్రాన్ని అధికారులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మధు, కాశన్న, సత్యనారాయణ, మల్లికార్జున్, కురుమయ్య, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన మహిళకు సత్వర సేవలు అందించిన 108 సిబ్బంది



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మీడియా టుడే న్యూస్ ఆగష్టు 31**
వరంగల్ జిల్లా కొత్తపేట గ్రామానికి చెందిన జన్ను అనిత (35) పాము కాటుకు గురికావడంతో వెంటనే వరంగల్ రైల్వే స్టేషన్ 108 అంబులెన్స్ ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించారు.సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది ఈఎంటీ కర్ణాకర్, పైలట్ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ఆమెను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందించి సేవలందించిన 108 సిబ్బంది ఈఎంటీ కర్ణాకర్, పైలట్ శ్రీకాంత్ సేవలను స్థానికులు అభినందించారు.

# సతీష్ యాదవ్‌కు ఘన సన్మానం



**మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో )**

**త్రిపురారం ఆగస్టు 31**
నూతనంగా ఎన్నికైన బీజేవైఎం నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కంబాలపల్లి సతీష్ యాదవ్ ను త్రిపురారం మండల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం నల్గొండ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో త్రిపురారం బీజేపీ మండల అధ్యక్షులు శ్రీ రెమడాల రమేష్ శాలువాతో సతీష్ యాదవ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా సతీష్ యాదవ్ ఎన్నిక కావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. యువతను పార్టీ వైపు మరింతగా ఆకర్షిస్తూ, బీజేవైఎంను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీజేపీ త్రిపురారం మండల సీనియర్ నాయకులు శ్రీ కర్ర జానకిరాం రెడ్డి, ఎస్సీ మోర్చా మండల నాయకులు శ్రీ బోస్కా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నూతన జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్‌కు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# ప్రజల చెంతకే పాలన

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం -ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 31):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం తుమ్మన్‌పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ పుట్ట సురేష్ అధ్యక్షతన, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు కాశన్న యాదవ్, మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, మాజీ సర్పంచి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిరావు, మండల్ ఉపాధ్యక్షుడు మైసన్న, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, మండల్ ఓబీసీ అధ్యక్షుడు శివ, యాదగిరి రావు, వెంకటయ్య, రామచంద్ర రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి జీపీఓ, ఏఈ వో,ఉపసర్పంచి రాజారావు, వార్డ్ మెంబర్లు,మండల యూత్ నాయకులు అనిల్ గౌడ్,మక్సుత్, శివ, మల్లికార్జున్,వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన జోగులాంబ గద్వాల జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిటీ



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 31)**
తెలంగాణ విద్యాశాఖ రాష్ట్రస్థాయిలో 2026-27 విద్యా సంవత్సరం కు విడుదల చేసిన బడ్జెట్లో జోగులాంబ గద్వాల జిల్లాకు కొత్తగా మరో 45 భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాట్లు చేసి వారికి ట్రైనింగ్స్ ఇవ్వబోతున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి విజయలక్ష్మి నీ మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసి, సెప్టెంబర్ 5 న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ప్రాతినిధ్యం ఇస్తూ జిల్లా స్థాయిలో ఒక స్కౌట్ మాస్టర్, ఒక గైడ్ కెప్టెన్ లను ఎంపిక చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కర్రెప్ప జోగులాంబ గద్వాల జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిటీ జిల్లా సెక్రెటరీ +. ప్రశాంత్ కుమార్, హెడ్ క్వార్టర్ సెక్రెటరీ ౹ా. కృష్ణ కుమార్, జిల్లా ట్రైనింగ్ కమిషనర్ +. పురంధర్ కుమార్ ఒ గైడ్ కెప్టెన్ శ్రీదేవి పాల్గొన్నారు

## ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి: బీజేపీ డిమాండ్



**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో )**
**నల్గొండ: ఆగస్టు 31**
విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, వారి భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులు, వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

## భారతీయ జనతా మహిళా మోర్చా మండల కార్యవర్గ సమావేశం

### ముఖ్యఅతిథి జిల్లా అధ్యక్షురాలు నిర్మలదేవి హాజరు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 31 :**
సోమవారం రోజు ఇల్లంతకుంట మండల భారతీయ జనతా మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా భారతీయ జనతా మహిళా మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు నిర్మల దేవి హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు మరియు అభివృద్ధి లక్ష్యాలను ప్రజలకు తెలిసేలా, ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తెలియజేసారు అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని మహిళలకు తెలియజేయాల్సిన అవసరం మన మీదే ఉందంటూ గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా ఏ రకంగా అడ్డుకుందో జనాలకి తెలియజేయవలసిన అవసరం కూడా ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్ , మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, నాగసముద్రల సంతోష్, కొలనూరు ముత్తక్క, పయ్యావుల బాలయ్య, తుమ్మనపల్లి కమలాకర్ రావు,బెజ్జంకి అశ్రుత, గజ్జల ఎల్లవ్వ, అల్వాల భారతి, వాడే రేణుక, బర్ల బాబాయ్,గజ్జల రాజమల్లు, కూనవేని పరుశురాములు పాల్గొన్నారు.

# కల్మల్ చెరువు పశువైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్ ఏడీ?

**పశువుల ప్రాణాలతో అధికారుల చెలగాటం- పాడి రైతుల గోడు పట్టని పశుసంవర్ధక శాఖ**

**నెల రోజులుగా ఇన్‌చార్జ్ పాలనే గతి-గిరిజన తండాల రైతుల అవస్థలు**

**తెలంగాణ గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజినాయక్ హెచ్చరిక**




**గరిడేపల్లి: ఆగస్టు 31: మీడియా టుడే:**
మండలంలోని కల్మల్ చెరువు గ్రామంలో ఉన్న పశు వైద్యశాల అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా మారింది. పర్మినెంట్ డాక్టర్, నిబద్ధత కలిగిన సిబ్బంది లేకపోవడంతో పాడి రైతుల నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. లక్షల రూపాయలు పోస కొనుగోలు చేసిన పాడి పశువులకు ఆపద వస్తే దేవుడిపైనే భారం వేయాల్సిన పరిస్థితి దాపురించిందని తెలంగాణ గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజినాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.?గత నెల రోజులుగా ఈ వైద్యశాల కేవలం 'ఇన్‌చార్జ్' పరిధిలోనే సాగుతుండటంతో సకాలంలో వైద్యం అందక పాడి రైతులు విలవిలలాడుతున్నారు. ముఖ్యంగా కల్మల్ చెరువు పరిధిలోని శీత్ల తండ, సోమ్లా తండ, లుంబా తండాలకు చెందిన గిరిజన రైతులు అత్యవసర సమయాల్లో పశువులను ఆస్పత్రికి తీసుకెళ్లలేక, ఇన్‌చార్జ్ డాక్టర్ ఎప్పుడు వస్తారో తెలియక తీవ్ర నష్టాలను మూటగట్టుకుంటున్నారు. మూగజీవాల ప్రాణాలతో అధికారులు ఎంతకాలం ఆడుకుంటారని ఆయన ప్రశ్నించారు.?సమయానికి టీకాలు, అత్యవసర వైద్య సేవలు అందక పశువులు మృత్యువాత పడితే దానికి సంబంధిత శాఖాధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి, కల్మల్ చెరువు పశు వైద్యశాలకు తక్షణమే పూర్తిస్థాయి పర్మినెంట్ డాక్టర్‌తో పాటు అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజన పాడి రైతులతో కలిసి పశు వైద్యశాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పేదల గుడిసెలు కూల్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మితిమీరిపోతున్న భూకబ్జాదారుల ఆగడాలు - ప్రభుత్వ భూములను కాపాడాలి**

**నర్సంపేట ఆర్డీవోకు -ఎంసిపిఐ(యు) నేతల వినతి**



**నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆగష్టు 31(మీడియా టుడే న్యూస్ )**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట రోడ్డులో సర్వేనెంబర్ 111/1/ 70 లో గత ఐదేళ్లుగా నిరుపేద ఒంటరి మహిళలు వేసుకున్న గుడిసెలను కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఈరోజు నర్సంపేట ఆర్డీవో గారికి ఎంసిపిఐ (యు) నేతలు వినతిపత్రం అందజేశారు .అనంతరం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో క్రయ విక్రయాలు జరుపుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారని ,నర్సంపేటలో భూకబ్జా దారుల రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయన్నారు .పేదలను నిరాశ్రయులు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . తక్షణమే ప్రభుత్వ అసైన్డ్ భూములపై విచారణ జరపాలన్నారు .అన్యాక్రాంతమవుతున్న కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తకొండ రాజమౌళి ,జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , కలకోట్ల యాదగిరి కర్నే సాంబయ్య , కేశెట్టి శ్రీనివాస్ ఖైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు .

# కెసిఆర్.. లేకుంటే నూకపెల్లి డబుల్ బెడ్ రూం కాలిని లేదు

**పెట్రోల్ బంక్ స్థలం కోసం ఎం ఎల్ ఎ సమయం కేటాయించాలి**

**కలెక్టర్ గారు పెట్రోల్ బంక్ స్థలం స్వాధీనం చేసుకోవాలి**

**రెవెన్యూ శాఖ స్థలం ఎలాంటి పారదర్శకత లేకుండా పెట్రోల్ బంక్ కు ఎలా కేటాయించారు.**

**.పోలీస్ వారి బదిలీ లు మాత్రమే కాదు వారి సంక్షేమం కూడ ఎం ఎల్ ఎ చూడాలి...ప్రస్తుత కాంగ్రెస్ పచ్చ కాంగ్రెస్**

**. మాలాంటి అచ్చ కాంగ్రెస్ వాదులు ఉండలేరు...మాజీ మంత్రి జీవన్ రెడ్డి...**



**జగిత్యాల మీడియాటుడే – ఆగస్ట్ 31**
జగిత్యాల పట్టణంలోని స్థానిక బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక ఏం.ఎల్.ఎ..సంజయ్ కుమార్ అవకాదవధి. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గుర్రవుతున్నాయి...అంటేఎం ఎల్ ఎ నన్ను విమర్శిస్తూ...జీవన్ రెడ్డి 6 నెలల క్రితం వరకు కాంగ్రెస్ లో వున్నారు.. అవకాశవాది అంటూ మాట్లాడారు..నేను ఇందిర గాంధీ నీ విమర్శించలేదు. ..ప్రస్తుత కాంగ్రెస్ పచ్చా కాంగ్రెస్... మాలాంటి అచ్చ కాంగ్రెస్ వాదులు ఉండలేరు...సంజయ్ అందరూ నీల వుండరు... ఏరు దాటిన తర్వాత తేప్ప తగిలేసినట్టుగా ఉంది మీరు..నూకపెల్లి డబుల్ బెడ్ రూం కు స్థలం సేకరించింది నేను అయితే దాని కర్త, కర్మ అంత కె. సి. ఆర్..అందుకే దానికి కె. సి. ఆర్.. కాలిని అని పేరు పెడితే ఇప్పుడు ఇందిరమ్మ కాలిని అని పెట్టడం సరికాదు..బి ఆర్ ఎస్ అధికారం కోల్పోయిన 6నెలల కాలంలో నువ్వు రేవంత్ సంక్కా ఎక్కువ...ప్రజలు నీకు ఏమని గెలిపిస్తే నువ్వు ఏం చేశావు...నేను కాంగ్రెస్ అధికారం లో లేని సమయం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేశా..నా హయాంలో యత్బ, పోలాస వ్యవసాయ కాలశాల, మహిళ ౹ా+ కళాశాల ఏర్పాటు చేశా...నేను 6నెలల కాలంలో ఏం చేశా అంటే ఎలా...పార్లమెంటు ఎన్నికల వరకు అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయి..ఆ తర్వాత నువ్వు కళ్లలో కట్టే అడ్డం పెట్టవు.5 కోట్ల రూపాయలు పోలాస, రామోజీపేట, బీర్బల్ లలో3 కోట్లు జగనత్పూర్ – బోరనపెల్లి 18 కోట్ల మంజూరు చేయించావు...2024జూన్ లో రోడ్డు వెడల్పు కోసం 100కోట్లు అవసరం పడతాయి..అని ముఖ్యమంత్రి కి తెలియజేసిన...పెట్రోల్ బంక్ విషయంలో ఎం ఎల్ ఎ కు కూడా కాపీ పంపించ...ఈ విషయం జిల్లా పాలనాధికారికి కి తెలిసి 10 నెలలు అవుతున్న ఆయన నుండి ఎలాంటి స్పందన లేదు.ఇవ్వని ఎం ఎల్ ఎ కు కనబడటం లేదా.మున్సిపల్ ఆస్తి స్వాధీనం చేసుకొనే ప్రయత్నం ఎం ఎల్ ఎ ఎందుకు చేయడం లేదు...పెట్రోల్ బంక్ స్థలం 100 కోట్ల ఆస్తి..ప్రభుత్వ ఆస్తులు కాపాడటం అభివృద్ధి లో భాగం కదా...చివరకు డివిజన్ కోర్టు తీర్పు మున్సిపల్ కమిషనర్ కు స్వాధీన్పర్చుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.దానిపై ఎం ఎల్ ఎ... ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.. నీకు భాగస్వామ్యం ఉందా..?కలెక్టర్ కూడా దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..రెవెన్యూ శాఖ స్తలం లో పెట్రోల్ బంక్ కోసం ఎలాంటి టెండర్ పిలవకుండా కలెక్టర్ ఎలా 65ఫిట్ల స్థలం కేవలం 72000 కు లీజు ఇచ్చారు..ఈ విలేకరుల సమావేశంలో దావా వసంత, కళ్లపెల్లి దుర్గయ్య, జున్ను రాజంధర్, గాజుల రాజంధర్,వెంకటేశ్వరరావు, దేవేందర్ నాయక్, అవారి శివకేసరి బాబు., శీలం ప్రవీణ్ తదితరులు

# విద్య వైద్య రంగంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి

## లేకుంటే ఉద్యమిస్తాం- సిపిఎం మండల కార్యదర్శి వర్ధశీ సైదులు



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 31):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో విద్య వైద్య రంగంలో ఖాళీ ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైద్య విద్య రంగంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని అచ్చంపేట ఎమ్మార్వో సిబ్బంది నిరంజన్ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్ధశీ సైదులు మాట్లాడుతూ అచ్చంపేట మండలంలోని ఏజెన్సీ గ్రామాలు మరియు తండాల్లో 14 పాఠశాలలను మూసివేయడం చాలా దారుణం అన్నారు ఆదివాసి గిరిజనులకి విద్యను దూరం అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మూసివేసిన పాఠశాలలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అచ్చంపేట,టంగాపూర్ పాఠశాలలో బిల్డింగ్ ప్రారంభించారు కానీ నిధులు రాలేదని, పూర్తిస్థాయిలో నిర్మాణం చేయలేదు తక్షణమే వాటికి నిధులు సమకూర్చి బిల్డింగ్ ని ప్రారంభించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలో ఉన్న జిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు కొరతగా ఉన్న రూములను రెండో ఫ్లోర్ నిర్మాణం చేసి వాటికి పూర్తిస్థాయిలో నిర్మించలేకపోవడం చాలా దారుణమని అన్నారు. విద్యార్థులకు చదువుకోవడానికి సౌకర్యంగా లేదని గుర్తు చేశారు. అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన బిల్డింగ్ ని ప్రారంభించాలని అధికారులను డిమాండ్ చేశారు జూనియర్ కాలేజ్ వర్షం వస్తే పూర్తిస్థాయిలో నీరుగాడుతుంది బిల్డింగ్ పడిపోయే ప్రమాదం ఉంది కావున స్థానిక అధికారులు చర్య తీసుకోని బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. బీసీ కాలేజ్ హాస్టల్ కి నూతన భవనం ఏర్పాటు చేయాలని,ఎస్సీ కళాశాల హాస్టల్కి నూతన భవనం ఏర్పాటు చేయాలని,పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్ కి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలిఅచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని మరియు రెగ్యులర్ నర్సులను నియమించాలి సిబ్బందిని నియమించాలి ఆసుపత్రిలో ఎక్రే యంత్రాలను ఏర్పాటు చేయాలని మరియు దంత వైద్యులను నియమించాలనివైద్యులు రాసే మందులను ఆసుపత్రుల్లోనే రోగులకు పూర్తిస్థాయిలో అందించాలని,అన్ని రక్త పరీక్షలను ఆస్పత్రుల్లోనే కొనసాగించాలని,ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కొనసాగించే విధంగా ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనిప్రభుత్వాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి. పర్వతాలు, మండల నాయకులు నరేష్, గోపాల్, రాములు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలో అంకాలమ్మ దేవాలయం ముత్తరాశి బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 31):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ అంకాలమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన ముత్తరాశి బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు అంకాలమ్మ బోనాల మహోత్సవంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భక్తులకు, ముత్తరాశి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 31):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మారేడుగు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు d అచ్చంపేట ఏ మ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ మారేడుగు గ్రామ ప్రజలకు శ్రీ సీతారామాంజనేయ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.. ఆధ్యాత్మికతతో పాటు గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## ప్రజాపాలన ప్రభుత్వ 1000 రోజుల పాలనపై

# బీఆర్ఎస్ నిరసనకు ప్రజలే సమాధానం చెప్పాలి



**లిసిద్ధిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో ఆగస్టు 31**
సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చాప గాని తండాలో మంత్రి పొన్నం ప్రెస్ మీట్.పది సంవత్సరాల పాలనలో తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్‌కు నిరసన చేసే నైతిక హక్కు లేదుబీఆర్ఎస్ పాలనలో ఏం చేశారు..? ప్రజలే నిలదీయాలిఇందిరమ్మ ఇళ్లు ఊరూరా ఇచ్చాం..డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎక్కడ...? బీఆర్ఎస్‌ను ప్రశ్నించాలికాంగ్రెస్ ప్రజాపాలనలో సంక్షేమం – అభివృద్ధికి పెద్దపీట200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రేషన్ కార్డులు.. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం72 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. మహిళలను బస్సులకు యజమానులుగా చేశాంరాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ నిరసనలుపదేళ్ల పాలనకు లెక్క చెప్పకుండా కాంగ్రెస్‌పై విమర్శలా ప్రజాపాలన 1000 రోజుల విజయాలను చూసి బీఆర్ఎస్‌కు భయం పట్టుకుంది – మంత్రి పొన్నం ప్రభాకర్ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న నిరసనలకు ప్రజలే సమాధానం చెప్పాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.పది సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులమయం చేసి, రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపిన వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనలకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు ప్రజలు వారిని నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు."ఇందిరమ్మ ఇళ్లు ప్రతి గ్రామంలో ఇచ్చామని..డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎన్ని ఇచ్చారు..? ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఎక్కడ ఇచ్చారు..? మీ పదేళ్ల పాలనలో ప్రజలకు ఏ పథకాలు అందించారు?" అని బీఆర్ఎస్ నాయకులను ప్రజలు ప్రశ్నించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు ప్రారంభించిన పథకాలను కొనసాగించడంతో పాటు కొత్తగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. గ్రామాల్లో పెద్ద సంఖ్యలో కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ప్రోత్సాహం, ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు.రైతాంగానికి, విద్యార్థులకు, పేదలకు ప్రభుత్వం అనేక విధాలుగా అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల డైట్ చార్జీలతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.మహాలక్ష్మి పథకానికి సంబంధించి ఇంకా అమలు చేయాల్సిన కొన్ని అంశాలు ఉంటే వాటిని పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వాటిపై చెల్లించాల్సిన వడ్డీల భారంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని అన్నారు."పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పులమయం చేసి, మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితిని తీసుకొచ్చారు. తెలంగాణ ప్రజలు గత పదేళ్ల పాలనలో ఏం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం జరుగుతోందో బేరీజు వేసుకోవాలని సూచించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న నిరసనలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.కరీంనగర్ జిల్లాను తీసుకున్నా విద్య, వైద్యం, మౌలిక వసతులు, అభివృద్ధి రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో చేపట్టిన పనుల ఫలితంగా కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి దారుణంగా మారిందని విమర్శించారు.

## పోలీసుశాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిబద్ధతకు

# చిరునామాగా నిలిచిన వెంకటేశ్వర్లు గౌడ్ ఏఎస్సైకి ఘన వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ

**సునిత రెడ్డి, ఐపీఎస్., లికానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్సై స్థాయికి ఎదిగిన వెంకటేశ్వర్లు గౌడ్ ప్రయాణం యువ పోలీసులకు స్ఫూర్తిదాయకం**

వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతి రమేష్ రెడ్డి ఆగస్టు 31

విశ్రాంతి జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్ బెనిఫిట్స్ త్వరితగతిన అందజేయాలని అధికారులకు ఆదేశాలుప్రజాసేవను పరమావధిగా భావిస్తూ, క్రమశిక్షణను జీవిత సూత్రంగా చేసుకుని, పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై, వెంకటేశ్వర్లు గౌడ్, గారికి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీలిసునిత రెడ్డి, ఐపీఎస్ ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఎస్పీ వనపర్తి రూరల్ ఏ ఎస్సై, వెంకటేశ్వర్లు గౌడ్ వారి సతీమణి నీ పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేసి వారి విశిష్ట సేవలను కొనియాడారు.విధి ముగిసినా... సేవల స్ఫూర్తి చిరస్థాయిగా నిలుస్తాయని వెంకటేశ్వర్లు గౌడ్ సేవలు పోలీసు శాఖ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం అనేది కేవలం ఉపాధి కాదు... అది సమాజ భద్రత కోసం చేసే త్యాగయాత్ర. అలాంటి యాత్రను అత్యంత నిజాయితీతో, నిబద్ధతతో కొనసాగించిన అధికారులు వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై, వెంకటేశ్వర్లు గౌడ్ గారు" అని పేర్కొన్నారు. 1990లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించిన వెంకటేశ్వర్లు గౌడ్, తమ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్సై హోదాను అందుకోవడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శమని అన్నారు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ , గద్వాల్, వనపర్తి తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సైతం ధైర్యసాహసాలతో సేవలందించి, తన సర్వీసు కాలమంతా ఎటువంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా విధులు నిర్వర్తించడం ఆయన నిష్కళంక సేవలకు నిదర్శనమని కొనియాడారు.కష్టపడి పనిచేసే వారిని చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. వెంకటేశ్వర్లు గౌడ్ సేవలు శాఖకు గర్వకారణం. ఆయన చూపిన విధి నిబద్ధత, ప్రజల పట్ల మానవీయ దృక్పథం, సహోద్యోగులతో స్నేహపూర్వక వైఖరి యువతరం పోలీసులకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని ఎస్పీ గారు పేర్కొన్నారు.పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక కొత్త అధ్యాయమని, ఉద్యోగ బాధ్యతల నుంచి విముక్తి పొందిన అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే జీపీఎఫ్, ఇన్సూరెన్స్, ఇతర పదవీ విరమణ



ప్రయోజనాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పదవీ విరమణ అనంతరం అందాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలు, బకాయిలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్, పోలీసు కార్యాలయం ఏఓ, సునంద, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, హృషికేష్ తదితర అధికారులు, పదవి విరమణ పొందుతున్న అధికారులు కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గద్వాలలో మరో ఆర్ఓబి నిర్మాణానికి రూ.66 కోట్ల నిధులు

**అమృత్ భారత్ పథకం రూ.42.82 కోట్ల నిధులతో గద్వాల స్టేషన్ అభివృద్ధి.**

**శరవేగంగా గద్వాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు.- గద్వాల రైల్వే స్టేషన్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు కృషి.**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి.**



గద్వాల జిల్లా మీడియా టుడె
ే ప్రతినిధి జి నాగరాజు ( ఆగస్టు 31)

అమృత్ భారత్ పథకం ద్వారా మంజూరైన రూ.42.82 కోట్ల నిధులతో గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి అన్నారు గద్వాల రైల్వే స్టేషన్ లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర మంత్రి పరిశీలించారు. స్టేషన్ కు చేరుకున్న అతిథులకు అధికారులు, పలువురు నేతలు మేళ తాళాలతో, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్టేషన్ అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ప్లాట్ ఫామ్ పై తిరుగుతూ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైల్లోనీ ప్రయాణికులకు అభివాదం చేశారు.అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జి పైనుంచి స్టేషన్ పరిసరాల్లో జరుగుతున్న వివిధ పనులను గమనించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల రైల్వే స్టేషన్ లో అమృత్ భారత్ పథకం పనులు పూర్తయితే ప్రస్తుతం రాకపోకలు సాగిస్తున్న రైళ్లకు అదనంగా ఇతర రైళ్ల స్టాపింగ్ కు కృషి చేస్తానన్నారు. స్టేషన్లో ప్లాట్ఫార్మ్ విస్తరణ, పార్కింగ్ అభివృద్ధి, నూతన పరిపాలన భవనం, గద్వాల సంస్థానం సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించేలా ముఖద్వారా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్టేషన్ వెనుక వైపు నుంచి కూడా రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులకు సౌకర్యంగా మరో టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైల్వే హబ్ గా జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి చెందుతుందనటంలో అతిశయోక్తి లేదన్నారు. గద్వాల రైల్వే స్టేషన్ ప్రారంభమై వందేళ్లు దాటడంతో అమృత్ భారత్ పనులు పూర్తయ్యాక జిల్లా ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేస్తూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్లను ఏకకాలంలో సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైల్వేకు సంబంధించి గడిచిన 10 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులను ప్రయాణికులకు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి అప్పటి ప్రభుత్వాలు ఏడాదికి రూ.886 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి రూ.5454 కోట్ల నిధులను ఒక్క తెలంగాణకే కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 2009-2014 సంవత్సరాల మధ్యన కేవలం 87 కిలోమీటర్ల రైల్వే లైన్ పనులు జరిగితే ప్రస్తుతం 888 కిలోమీటర్ల లైనింగ్ పనులు చేపట్టడం గర్వకారణమన్నారు. 21 రైల్వే ప్రాజెక్టులకు రూ.50 వేల కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 520 ఆర్ఓబి, ఆర్యూబి నిర్మాణాలను పూర్తి చేసామని,ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4883 కోట్ల నిధులతో 118 రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు చేస్తున్నామన్నారు. గద్వాలలో రూ.66 కోట్ల నిధులతో మరో ఆర్ఓబి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో 99 శాతం రైల్వే ట్రాక్స్ ను విద్యుద్దీకరించడం జరిగిందని,100 కొత్త రైళ్లను ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 174 రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు ఉచితంగా హై స్పీడ్ వైఫై సౌకర్యాన్ని కల్పించామన్నారు. కాజీపేటలో నూతన సాంకేతికతను వినియోగించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా రైళ్ల బోగీల తయారీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. రైల్వే ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోందని, దేశవ్యాప్తంగా కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చామన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ ఏడు బుల్లెట్ రైళ్లను ప్రకటిస్తే అందులో తెలంగాణ రాష్ట్రానికే మూడింటిని కేటాయించడం గర్వకారణంగా ఉందన్నారు.వీటిని హైదరాబాదు నుంచి పూణే, చెన్నై,బెంగళూరు ప్రాంతాలకు నడపడంతో రాష్ట్రం గేమ్ చేంజర్ గా మారుతుందని చెప్పారు. హై స్పీడ్ రైల్ ఎలివేటెడ్ క్యారిడార్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, దాంతో వివిధ ప్రాంతాలకు తక్కువ సమయంలోనే ప్రయాణికులు రాకపోకలు సాగించే వెసులుబాటు కలుగుతుందని ఫలితంగా హైదరాబాద్ కు ప్రపంచవ్యాప్త పెట్టుబడులు పెరుగుతాయని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసిందని, ఫలితంగా భక్తుల సంఖ్య కూడా పెరగడంతో క్షేత్ర విశిష్టత ఇనుమడిస్తుందన్నారు. విమానాశ్రయాలను తలపించేలా గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు జరుగు తున్నాయని చెప్పారు. వందేళ్లు పూర్తి చేసుకున్న గద్వాల రైల్వే స్టేషన్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. గద్వాల రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లకు స్టాపింగ్ లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే అన్ని రైళ్లు ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గద్వాల – డోర్నకల్, మాచర్ల – గద్వాల రైల్వే లైన్ పనులు కూడా త్వరలోనే ప్రారంభమయ్యేలా ప్రయత్నిస్తానన్నారు. డబ్లింగ్ పనులు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఎంపీ పేర్కొన్నారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల సంస్థానాధీశులు ఇక్కడ రైల్వే స్టేషన్ నిర్మాణానికి 100 ఎకరాలకు పైగా స్థలాన్ని కేటాయించడంతో మిగిలిన స్థలంలో భవిష్యత్తులో రైల్వే ప్రాజెక్టులను తీసుకొచ్చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గద్వాల పేరు చెప్పగానే మొదట ఇక్కడి చేనేత జరీ చీరలు గుర్తొస్తాయని, రైల్వే కనెక్టివిటీ సౌకర్యాలు మెరుగుపడితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. గద్వాల జిల్లా కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ అంతర్ రాష్ట్ర సరిహద్దుగా ఉండడంతో కేంద్ర ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రైల్వే స్టేషన్ వెలుపల ఉన్న వాహనాల పార్కింగ్ స్టాండ్ లో ప్రయాణికుల నుంచి అధిక రుసుములను వసూలు చేయడం తగదని, తగ్గించాల్సిందిగా రైల్వే అధికారులను కోరారు. గద్వాల రైల్వే స్టేషన్ లో అన్ని రైళ్లను ప్రయాణికులు సద్వినియోగం చేసుకునేలా స్టాపింగ్ ఉండాలని, ఆధునికీకరణకు నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రమంత్రికి అందజేశారు.అలాగే పలువురు ప్రజాసంఘాల నేతలు గద్వాల ప్రాంత అభివృద్ధిని కోరుతూ మంత్రికి వినతి పత్రాలను అందించారు. ఈ పర్యటనలో రైల్వే డిఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే

మంగళవారం, సెప్టెంబర్ 01, 2026

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులుని మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల ఎమ్మెల్యే



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 31)**

జోగులాంబ గద్వాల జిల్లా లో అల్లంపూర్ హరిత హోటల్ నందు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు జి కిషన్ రెడ్డిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వ కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చిన ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సారు బస్సు సౌకర్యం కల్పించండి

**మర్కుక్ ఆగస్టు 31 మీడియా టుడే**




మర్కుక్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం తెలంగాణ పబ్లిక్ స్కూల్ మొదటగా 400 సీట్స్ అని ప్రచారం జరిగింది కానీ అది కాస్త విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు 500 వరకు పెంచగలిగారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం కాబట్టి సకల సౌకర్యాలతో విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని తల్లిదండ్రులు ఆశించారు. కానీ ప్రస్తుతం అరకొర సౌకర్యాల మధ్య విద్యా వ్యవస్థ సాగుతోంది విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఆటోలు టూ వీలర్స్ బైక్ పైన వస్తున్నారు. ప్రభుత్వం ముందుగా చెప్పిన విధంగా వారం రోజులలో ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని అధికారులు చెప్పడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ దిశగా చర్యలేమి కనబడడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుచున్నారు. ఇదే అంశంపై ప్రజావాణి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కర్రోళ్ల నరసింహులు మాజీ సర్పంచ్ మర్కుక్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవోకు దరఖాస్తు అందజేయడం జరిగింది.

## వరి సన్నాలు సాగు చేయు రైతులు..!

**బోనస్ పొందాలంటే తప్పనిసరిగా ఆన్‌లైన్ చేసుకోవాలి.**

**ప్రభుత్వం ఎంపిక చేసిన 7 సన్న వరి రకాల సాగుదారులకు వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్ సూచన**



**మీడియా టుడే, ఆగస్టు31/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు రైతు వేదిక వద్ద ఏఈఓ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న వరి పంట సాగును ప్రోత్సహించేందుకు ఎంపిక చేసిన 7 సన్న వరి రకాల ధాన్యానికి కొనుగోలు సమయంలో క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్న నేపథ్యంలో, సంబంధిత రైతులు తప్పనిసరిగా విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఎం.అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపిక చేసిన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ-సోనా, సిద్ధి, కేఎన్ఎమ్-1638, కేఎన్ఎమ్-7715, జైశ్రీరాం సన్న వరి రకాల సాగు చేస్తున్న రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్దకు పట్టాదారు పాస్‌బుక్,మొబైల్ నంబర్‌తో వెళ్లి వెంటనే ఆన్‌లైన్ నమోదు చేయించుకోవాలని కోరారు. ఒక వేళ డీలర్ వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండ సొంత విత్తనం ఉపయోగించి సాగు చేస్తున్న రైతులు స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత రైతు వేదికలో సమర్పించి నమోదు ప్రక్రియను తేదీ 10.09.2026 లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం రైతులు తమ సమీప రైతు వేదికను సంప్రదించాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**మీడియా టుడే, ఆగస్టు31/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక బిఆర్ఎస్ యూత్ నాయకుడు ఎంబరి క్రాంతి,ఆలేరు మండల అధ్యక్షులు గంధమల్ల అశోక్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆరె ప్రశాంత్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సొంటేం మహేష్,ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్,చిలుకూరు సురేష్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# ప్రజల భద్రతకు పోలీసుల భరోసా



**తానూర్ ఆగస్టు 31 మీడియా టుడే ప్రతినిధి**

తానూర్ మండలం కోలూర్ గ్రామంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి శర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, సీఐ రవీందర్ నాయక్ పాల్గొని గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఐపీఎస్ సాయి కిరణ్ సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని అన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలిరాబోయే గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు నిర్వాహకులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనాలపై పోలీసులు చర్యలు చేపట్టారు. మొత్తం 70 వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. వీటిలో 64 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లు ఉన్నాయని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్, లోకేశ్వరం ఎస్ఐ ప్రదీప్, ముధోల్ ఎస్ఐ పర్సిస్ తో పాటు 3 మంది ఏఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబులు ,, 18 మంది పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ప్రజలతో నిరంతరం సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని అధికారులు తెలిపారు...

# ఆలంపూర్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత

**శక్తిపీఠం విశిష్టతకు అనుగుణంగా జోగులాంబ రైల్వే స్టేషన్ అభివృద్ధి**

**అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి- కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు31)**

ఆలంపూర్‌లోని జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం అభివృద్ధితో పాటు, రైల్వే స్టేషన్ మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి అన్నారు అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.6.07 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్న జోగులాంబ రైల్వే స్టేషన్ ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. ముందుగా రైల్వే స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న దర్శనీయ స్థలాల సమాచారంతో ఏర్పాటు చేసిన బోర్డులను తిలకించారు. ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి స్టాల్ వద్ద నిర్వాహకులతో మాట్లాడి అనంతరం టికెట్ కౌంటర్ వద్ద ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ జోగులాంబ ఆలయ అభివృద్ధికి కేంద్ర పర్యాటక శాఖ ద్వారా ఇప్పటికే రూ.37 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కేంద్ర వెల్లడించారు. ఆలయాల అంతర్గత అభివృద్ధి, సంరక్షణకు కేంద్ర సాంస్కృతిక శాఖ, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కూడా అవసరమైన నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలంపూర్ అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ బస్టాండ్, బ్రిడ్జి, రోడ్లు తదితర కొన్ని మౌలిక వసతుల పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటం వలన సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఆయా పనులను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. ఆలంపూర్ అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులను సమగ్రంగా సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను కేంద్ర మంత్రి కోరారు. ఆలంపూర్‌ను మరింత అభివృద్ధి చేసి భక్తులు, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జోగులాంబ అమ్మవారి శక్తిపీఠానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు వస్తుంటారని తెలిపారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని రహదారులు, పార్కింగ్, తాగునీరు, పారిశుధ్యం, రవాణా తదితర మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలన్నారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్లను ఏకకాలంలో ఆధునీకీకరిస్తున్నామని, 2027 నాటికి ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆలంపూర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు దాదాపు 95 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జోగులాంబ అమ్మవారి ఆధ్యాత్మికత, ఆలంపూర్ శక్తిపీఠం విశిష్టత ప్రతిబింబించేలా రైల్వే స్టేషన్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే జోగులాంబ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు ఆలంపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా హైదరాబాద్, కర్నూలు తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్‌ను మరింత విస్తరిస్తూ సింగిల్ లైన్లను డబుల్ లైన్లుగా, డబుల్ లైన్లను ట్రిపుల్ లైన్లుగా, అవసరమైన ప్రాంతాల్లో నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, ఆలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ డిఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ రాయితీ పునరుద్ధరించాలి

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి గద్వాల జర్నలిస్టుల వినతి**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 31)**

వర్కింగ్ జర్నలిస్టులకు గతంలో కేంద్ర ప్రభుత్వం కల్పించిన రైల్వే ప్రయాణ రాయితీని తిరిగి పునరుద్ధరించాలని గద్వాల జర్నలిస్టులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. గద్వాల పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిని కలిసి జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే ప్రయాణ రాయితీని ఆ తర్వాత కూడా పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైలు ప్రయాణంలో రాయితీ సదుపాయం ఉండేదని, కరోనా అనంతరం ఆ సౌకర్యాన్ని పూర్తిగా ఎత్తివేశారని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలు, సామాజిక అంశాలను ప్రజలకు చేరవేస్తూ నాలుగో స్థంభంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. పని నిమిత్తం తరచూ వివిధ ప్రాంతాలకు రైలులో ప్రయాణించే వర్కింగ్ జర్నలిస్టులకు రైల్వే రాయితీ ఎంతో ఉపయోగకరంగా ఉండేదని, ప్రస్తుతం ఆ సదుపాయం లేకపోవడంతో ప్రయాణ భారం పెరిగిందని వివరించారు. జర్నలిస్టుల సమస్యను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, గతంలో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీని తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని గద్వాల జర్నలిస్టులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు.

# మహేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో 'షీ టీమ్స్' అవగాహన సదస్సు

**మీడియా టుడే ప్రతినిధి, వరంగల్ జిల్లా, ఆగస్టు 31:**

వరంగల్ జిల్లాలోని నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డ్ మహేశ్వరంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 'షీ టీమ్స్' ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ అధికారులు విద్యార్థులతో మాట్లాడి మహిళలు, బాలికల భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు. సమాజంలో ఎదురయ్యే వేధింపులను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో, ఆపద సమయాల్లో పోలీసు సహాయాన్ని ఎలా పొందాలో వివరించారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాలికలు తమకు ఎలాంటి వేధింపులు లేదా సమస్యలు ఎదురైనా ఏమాత్రం భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప,ఉపాధ్యాయులు, షీ టీమ్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



**నిజామాబాదు ఆగష్టు 31 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 159 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీశైలంలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి.- CPM డిమాండ్




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగష్టు 31)**
గద్వాల మండలం లో ప్రజల ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకట స్వామి డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గద్వాల మండల (వీ=హా) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ప్రజా సమస్యలపై నాయబ్ తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల పట్టణంతో పాటు మండలం లోని వివిధ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా,వైద్య రంగ ఇతర సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో అధ్యయనం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మాణాలు పూర్తయిన నర్సింగ్ కళాశాల,వసతి గృహం,బాల సధనాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పుటాన్ దొడ్డి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను ప్రారంభించాలని,గుర్రం గడ్డకు ప్రభుత్వ ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో మరుగుదొడ్ల సమస్య ఉన్నదని శిథిలావస్థలో ఉన్న బీసీ బాలుర బాలికల కళాశాల వసతి గృహాలకు తక్షణమే సొంత గృహాలు నిర్మించాలనరు జూనియర్ కళాశాలకు అదనపు గదులు బాలికల జూనియర్ కళాశాలలో నెలకొన్న మంచినీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలనారు డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో ఉన్న ఈవీఎం స్టోర్ల ను తరలించాలని, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న కౌంటింగ్ కేంద్రాన్ని వేరేచోటికి మార్చాలని డిమాండ్ చేశారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని,15 సంవత్సరాలు పూర్తయిన ఐటిఐ కి సొంత భవనం లేదని ఓపెన్ ఇంటర్లో సైన్స్ కోర్స్ లు ప్రవేశపెట్టాలని, ఓపెన్ డిగ్రీలో స్థానికంగానే ప్రాక్టికల్స్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పేజీ కళాశాలలో నూతన కోర్సులను ప్రవేశ పెట్టాలనరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోట్లాది రూపాయలు వెచ్చించి తీసుకొచ్చిన యంత్రాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని తక్షణమే పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించి సేవలందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏళ్ల తరబడి బదిలీ కాకుండా ఆసుపత్రిలో రోగుల చావులకు కారణ మవుతున్న ప్రభుత్వ అధికారులను తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, బెడ్ లు, స్ట్రెచర్ కుర్చీలు, మంచినీరు, తదితర సౌకర్యాలు అన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. స్కానింగ్ రక్త పరీక్షలు తదితర పరీక్షలు అన్నింటికీ ప్రైవేటు లేబులకు పంపిస్తున్నారని అందువల్ల రోగులపై వేల రూపాయల భారం పడుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలోనే సౌకర్యాలన్నీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులందరికీ రేషన్ షాప్ ల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు.మండలంలో భూ సమస్యలు పరిష్కారం కాక గ్రామాల నుండి రైతులు రోజు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని సంవత్సరాల తరబడి తిరిగిన భూ సమస్యలు పరిష్కారం కావడంలేదని ఏదో ఒక సాకుతో రైతులను రోజు తిప్పుకోవడం సరి అయింది కాదని అన్నారు. మండలం లో నెలకొన్న భూ సంబంధ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పారిశుద్ధ్యము,వీధిలైట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు బాలకృష్ణ,విష్ణు,వీరేష్, నరసింహ,రామకృష్ణ,ఎల్లప్ప, చంద్రుడు మహేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరధుడు అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల

## యర్రం బాలగంగాధర్ తిలక్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**




ఖమ్మం : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు రూ.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల త్రీ టౌన్ ప్రజల తో పాటు త్రీ టౌన్ కాంగ్రెస్ లీడర్ యర్రం బాలగంగాధర్ తిలక్ హర్షం వ్యక్తం చేశారు.ఖమ్మం సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన తుమ్మల నాగేశ్వరావు కి ప్రజల తరఫున స్థానిక కాంగ్రెస్ పార్టీ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.తుమ్మల నాగేశ్వరావు కార్యక్రమాన్ని, సభను విజయవంతం చేసిన అశేష ప్రజానీకానికి పార్టీ శ్రేణులకు అధికారులకు మా కృతజ్ఞతలు తెలియజేశారు.

# సతీమాత అష్టాదశ శక్తి పీఠాలలో 8వ పీఠం

# మాహుర్ "ఏకవీరికా" మాత శక్తి పీఠం

## అపూర్వ పుణ్యక్షేత్రం



**బైస సంగీత సీనియర్ జర్నలిస్ట్**

మాహుర్ క్షేత్రంలోని ఆ "ఏకవీరికా" మాత (రేణుకా మాత )రూపం ఎంత చూసినా తనివితీరని ఒక అద్భుతమైన దివ్య రూపం. గర్భగుడిలో అమ్మవారి ఆ ప్రసన్నమైన మోము (ముఖం) చూస్తున్నప్పుడు భక్తులకు కలిగే ఆనందం, మనశ్శాంతి మాటల్లో చెప్పలేనివి.అమ్మవారు మనసులో అలా నిలిచిపోయారంటే, ఆ తల్లి అనుగ్రహం పరిపూర్ణంగా ఉందని అర్థం. అందుకే అంత దూరం వెళ్ళినా, ఆ ప్రయాణ శ్రమ అంతా మర్చిపోయి మనసు అంత ప్రశాంతంగా మారింది. మాహూర్ కొండలపై ప్రసిద్ధ రేణుకా మాత ఆలయం ఉంది. చాలా మంది భక్తులు రేణుకా మాతనే శక్తి పీఠంగా భావిస్తారు, కానీ అసలైన ఏకవీరా దేవి ఆలయం రేణుకా మాత గుడికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలోఉంది.

**మూడున్నర శక్తి పీఠాలలో ఒకటి**

మహారాష్ట్రలో అత్యంత పవిత్రంగా భావించే మూడున్నర (3.5) శక్తి పీఠాలలో మాహుర్ రేణుకా దేవి ఆలయం ఒకటి.తెలంగాణ ప్రజలు ఈ క్షేత్రంని మావురం ఎల్లమ్మ అని పిలుచుకుంటారు భారత దేశం లో ఉన్న సమస్త రేణుకామాత క్షేత్రాలకు మూలం ఈ క్షేత్రం .దక్షయజ్ఞం తర్వాత సతీదేవి దహనమైనప్పుడు, ఆమె కుడిచేయి (కొన్ని గ్రంథాల ప్రకారం అమ్మవారి శిరస్సు) ఈ ప్రాంతంలోనే పడిందని దేవీ భాగవతం చెబుతోంది.

**దేవీ భాగవతంలో ప్రస్తావన:**

పురాతన గ్రంథాలలో ఈ ప్రాంతాన్ని "మాతృపుర" లేదా "మాతాపూర్" అని పిలిచారు. దేవీగీతలో స్వయంగా అమ్మవారు "నేను సహ్యాద్రి పర్వత శ్రేణులలోని మాతృపురంలో రేణుకా దేవిగా నివసిస్తాను" అని సెలవిచ్చారు.మాహుర్ క్షేత్రం కేవలం శక్తి పీఠమే కాదు, త్రిమూర్తుల స్వరూపమైన శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మించిన పవిత్ర భూమి. ఇక్కడి కొండలపై అత్రి మహర్షి, సతీ అనసూయల ఆశ్రమం ఉంది.ఈ క్షేత్రంలో అమ్మవారు వెలియడం వెనుక జమదగ్ని మహర్షి, పరశురాముడి కథ ముడిపడి ఉంది

**రేణుకా మాత పతిభక్తి:**

జమదగ్ని మహర్షి భార్య అయిన రేణుకా దేవి పరమ పతివ్రత. ఆమె తన తపోశక్తితో ప్రతిరోజూ ఇసుకతో కుండను చేసి, అందులో నీరు తెచ్చి భర్త పూజకు ఇచ్చేది. జమదగ్ని ఆగ్రహం – పరశురాముడి ఆజ్ఞ: ఒకరోజు నది వద్ద ఒక గంధర్వుడి ప్రతిబింబాన్ని చూసి క్షణకాలం ఆమె మనసు చలించడంతో, ఇసుక కుండ చేసే శక్తిని కోల్పోతుంది. దీనిని తన దివ్యదృష్టితో గ్రహించిన జమదగ్ని మహర్షి తీవ్ర ఆగ్రహానికి లోనై, భార్య శిరచ్ఛేదం చేయమని తన కుమారులను ఆజ్ఞాపిస్తాడు. తండ్రి ఆజ్ఞను జరపడానికి మిగిలిన కుమారులు నిరాకరించగా, చిన్నవాడైన పరశురాముడు తండ్రి మాటను జవదాటక తల్లి తలను నరికివేస్తాడు.

**అమ్మవారి దివ్య రూపం వెలియడం:**

కొడుకు విధేయతకు మెచ్చిన జమదగ్ని "ఏం వరం కావాలో కోరుకో" అనగా, పరశురాముడు "నా తల్లిని, అన్నలను తిరిగి బతికించు" అని కోరతాడు. తండ్రి ఇచ్చిన పవిత్ర జలంతో పరశురాముడు తల్లిని బతికిస్తాడు. అయితే, ఆ తర్వాత జమదగ్ని మహర్షి ఒక రాక్షసుడి (కార్తవీర్యార్జునుడి కుమారులు) చేతిలో హతమవుతాడు. పతి వియోగం తట్టుకోలేక రేణుకా దేవి భర్తతో పాటు సహగమనం (సతి) చేయడానికి సిద్ధమవుతుంది.

**భూమి నుండి ఆవిర్భావం:**

తల్లి చితిపైకి వెళ్తుండగా పరశురాముడు దుఃఖిస్తాడు. అప్పుడు రేణుకా మాత "నాయనా! నేను ఈ మాహుర్ కొండలపై భూమిని చీల్చుకుంటూ (క్షితి నుంచి పైకి) దివ్య రూపంతో ఆవిర్భవిస్తాను" అని చెబుతుంది.

**తొందరపాటు - కేవలం ముఖం మాత్రమే:**

అమ్మవారు భూమి నుండి పైకి వస్తున్నప్పుడు, పరశురాముడు ఆనందంతో వెనక్కి తిరిగి చూస్తాడు. తల్లి పెట్టిన నియమం ప్రకారం ఆయన వెనక్కి చూడకూడదు. ఆయన చూడటంతో అమ్మవారి ఆవిర్భావం అక్కడితో ఆగిపోతుంది. అందుకే మాహుర్ గర్భగుడిలో మనకు అమ్మవారి కేవలం మోము (శిరస్సు/ముఖ భాగం) మాత్రమే దర్శనమిస్తుంది, పూర్తి విగ్రహం ఉండదు.

**ఆలయ చరిత్ర పురాతన కోట ద నిర్మాణాలు:**

మాహుర్ చరిత్ర కేవలం పురాణాలకే పరిమితం కాలేదు. ఇక్కడ 12వ శతాబ్దంలో యాదవ రాజులు, ఆ తర్వాత కాలంలో బహమనీ సుల్తాన్లు, గోండ్ రాజులు ఈ ఆలయ రక్షణకు, పరిసరాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.ఛత్రపతిశివాజీ మహారాజ్ కాలం: మరాఠా సామ్రాజ్య కాలంలో ఈ ఆలయానికి ప్రత్యేక పూజలు, నిధులు అందేవి. ఇక్కడి చుట్టుపక్కల ఉన్న కోట చారిత్రక ప్రాధాన్యత కలిగింది.తాంబూల నైవేద్యం: ఈ ఆలయంలో అమ్మవారికి తమలపాకులు, వక్కలను నూరి చేసిన తాంబూలాన్ని (పాన్) ప్రసాదంగా పెట్టడం ఇక్కడి వందల ఏళ్ల నాటి సాంప్రదాయం. చూసిన ఆ దివ్యమైన "మోము" వెనుక ఉన్న అసలైన ఆధ్యాత్మిక రహస్యం మరియు చరిత్ర ఇదే!శివుడు సతీదేవి పార్థివ దేహాన్ని భుజాలపై వేసుకుని తాండవం చేస్తున్నప్పుడు, విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో ఆ దేహాన్ని ముక్కలుగా చేశాడు. ఆ సమయంలో సతీదేవి శరీర భాగాలు పడిన ప్రదేశాలే 51 శక్తిపీఠాలు అయ్యాయి.సతీదేవి పడిన భాగం: దేవీ భాగవతం , పురాణాల ప్రకారం, సతీదేవి యొక్క కుడిచేయి/కుడి భుజం (కొన్ని స్థానిక గ్రంథాల ప్రకారం శిరస్సు భాగం) ఈ సహ్యాద్రి పర్వత శ్రేణిలోని మాహుర్ కొండలపై పడింది.గ్రంథాల సాక్ష్యం: వేల సంవత్సరాల క్రితం రాసిన దేవీ భాగవతం (దేవీగీత) లో స్వయంగా అమ్మవారు ఈ ప్రాంతాన్ని ప్రస్తావించారు. అందులో ఈ ప్రాంతాన్ని "మాతృపుర" లేదా "మాతాపూర్" అని పిలిచారు. "నేను సహ్యాద్రి పర్వతాలపై మాతాపుర నివాసినిగా, రేణుకగా ఉంటాను" అని దేవీగీతలో స్పష్టంగా రాసి ఉంది. దీని ఆధారంగానే పూర్వీకులు, ఋషులు దీనిని మహా శక్తిపీఠంగా గుర్తించారు. స్థానికులకు మరియు పరశు రాముడికి ఎలా తెలిసింది? పురాణాల ప్రకారం, ఈ క్షేత్రాన్ని మొదటిసారి గుర్తించి, పూజలు ప్రారంభించింది స్వయంగా భగవాన్ పరశురాముడు.అమ్మవారి అంత్యక్రియలు. జమదగ్ని మహర్షి మరణం తర్వాత, రేణుకా మాత ఇక్కడి కొండల్లోనే సహగమనం (సతి) చేసింది. పరశురాముడు తన తల్లి అంత్యక్రియలను (శ్రాద్ధ కర్మలను) ఈ కొండపైనే ఉన్న "మాతృతీర్థం" (ప్రస్తుతం అక్కడ ఒక పవిత్రమైన కోనేరు/సరస్సు ఉంది) వద్ద దత్తాత్రేయ స్వామి సమక్షంలో నిర్వహించాడు.ఆవిర్భావం: తల్లి వియోగంతో బాధపడుతున్న పరశురాముడిని ఓదార్చడానికి, రేణుకా దేవి భూమిని చీల్చుకుంటూ ఇక్కడే స్వయంభూగా ఆవిర్భవించింది. ఆ సమయంలో పరశు రాముడు ఆ దివ్య రూపాన్ని చూసి, అక్కడే మొదటిసారిగా పూజలు చేయడం ప్రారంభించాడు. ఆనాటి నుండి ఆ కొండ "మాహుర్ గఢ్ రేణుకా పీఠం" గా స్థానికులకు, తరతరాల భక్తులకు పవిత్ర క్షేత్రమైంది.మనం ఇప్పుడు చూస్తున్న రాతి కట్టడం మరియు గర్భగుడి ఒకే రోజులో నిర్మించినవి కావు. చరిత్రకారుల మరియు మహారాష్ట్ర ప్రభుత్వ రికార్డుల ప్రకారం దీని నిర్మాణ చరిత్ర ఇలా ఉంది:

**మొదటి నిర్మాణం యాదవ**

రాజులుసుమారు 800 నుండి 900 సంవత్సరాల క్రితం (12వ శతాబ్దంలో) దేవగిరిని పాలించిన యాదవ వంశపు రాజులు ఈ ఆలయ ప్రధాన రాతి కట్టటాన్ని నిర్మించారు. కొండపై రాళ్లను చెక్కి ఈ అద్భుతమైన ఆలయ రూపాన్ని ఇచ్చారు.అభివృద్ధి చేసిన ఇతర వంశాలు: యాదవ రాజుల తర్వాత 12వ శతాబ్దంలోనే మాహుర్ ప్రాంతాన్ని పాలించిన గోండ్ రాజుల సర్దార్ అయిన అప్పాసాహెబ్ దేశ్‌ముఖ్ ఈ ఆలయ సంరక్షణకు, చుట్టుపక్కల ఉన్న మాహుర్ కోట అభివృద్ధికి సహకరించారు.మరాఠాల కాలం: ఛత్రపతి శివాజీ మహారాజ్ మరియు పేష్వాల కాలంలో ఆలయానికి బంగారు ఆభరణాలు (బంగారు ముక్కుపుడక, హారాలు) సమర్పించబడ్డాయి మరియు ఆలయ వైభవం మరింత పెరిగింది.సంక్షిప్తంగా చెప్పాలంటే... ఇది ప్రకృతిసిద్ధంగా, పురాణాల ప్రకారం ఏర్పడిన స్వయంభూ శక్తిపీఠం. దీనిని పరశురాముడు పూజిస్తే, 12వ శతాబ్దంలో దేవగిరి యాదవ రాజులు దీనికి ఒక అందమైన ఆలయ రూపాన్ని ఇచ్చారు.కొండపైన ఉన్న రేణుకా మాత ఆలయం వేరు, కొండకు కొంచెం దూరంలో అడవి లాంటి ప్రాంతంలో, పొలాల మధ్య పెన్‌గంగ (పంచగంగ) నది తీరాన ఉన్న చిన్న "ఏకవీరా దేవి" ఆలయం వేరు.చాలా మంది భక్తులు కొండపై ఉన్న రేణుకా దేవి ఆలయాన్నే ప్రధాన శక్తిపీఠం అనుకుంటారు, కానీ అసలైన 18 అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటిగా ఆ పొలాల మధ్య ఉన్న "శ్రీ ఏకవీరికా దేవి" (హివరా/హ్యారే గ్రామం) ఆలయాన్ని శాస్త్రాల ప్రకారం గుర్తించారు.అసలు ఆ అడవి ప్రాంతంలో ఉన్న ఆలయాశీ శక్తిపీఠం. ఆ పొలాల మధ్య ఉన్నదే శక్తిపీఠం అని ఎవరు గుర్తించారు?దీనికి మూలం , పరమ ప్రామాణికమైన సాక్ష్యం జగద్గురు ఆదిశంకరాచార్యుల వారు.అష్టాదశ శక్తిపీఠ స్తోత్రం: శంకరాచార్యుల వారు భారతదేశంలోని 18 ప్రధాన శక్తిపీఠాలను దర్శించి, వాటిపై ఒక ప్రసిద్ధ స్తోత్రాన్ని రాశారు. అందులో 8వ పీఠాన్ని ప్రస్తావిస్తూ "మాహుర్యే ఏకవీరికా" అని స్పష్టంగా రాశారు. అంటే మాహుర్ క్షేత్రంలో ఉన్న 'ఏకవీరికా దేవి' మాత్రమే అష్టాదశ శక్తిపీఠం అని ఆయన నిర్ధారించారు.పురాణాల పరిశోధన: శంకరాచార్యుల వారు రాసిన ఈ శ్లోకం ఆధారంగా, తర్వాతి కాలంలో అనేకమంది తాంత్రిక సాధకులు, పండితులు పరిశోధన చేసి, కొండపై ఉన్న రేణుకా మాత ఆలయం కాకుండా, కొండకు కింద 15–20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హివరా గ్రామంలోని పొలాల మధ్య, నది ఒడ్డున ఉన్న చిన్న ఏకవీరా ఆలయమే ఆ అసలైన శక్తిపీఠం అని గుర్తించారు. స్థల పురాణం ప్రకారం అక్కడ అమ్మవారు ఎలా వెలిశారు?వివరాల్లోకి వెళితే పురాణాల ప్రకారం, రేణుకా దేవి మరియు ఏకవీరికా దేవి ఇద్దరూ అక్కాచెల్లెళ్ళు (లేదా ఒకే దేవి యొక్క రెండు రూపాలు).సతీదేవి దేహాన్ని విష్ణుమూర్తి ఖండించినప్పుడు, ఆమె కుడి భుజం/శిరస్సు భాగం ఈ పెన్‌గంగ నది తీరాన, ప్రస్తుత హివరా గ్రామ పొలాల మధ్య పడింది.కొండపైన రేణుకా మాత "మాతృ స్వరూపం" గా పూజలందుకుంటుంటే, ఈ అడవి ప్రాంతంలో అమ్మవారు తీవ్రమైన తాంత్రిక శక్తి స్వరూపం (ఏకవీరికా దేవి) గా వెలిశారు. ఇక్కడ కూడా కేవలం అమ్మవారి శిరస్సు (తల) భాగం మాత్రమే భూమి నుండి పైకి కనిపిస్తుంది.అక్కడ మొదటి గుడిని ఎవరు కట్టారు?గిరిజనులు ద స్థానిక సాధకులు: చాలా కాలం క్రితం ఈ ప్రాంతం దట్టమైన అడవిగా ఉండేది. ఇక్కడి స్థానిక గిరిజన తెగలు మరియు దేవీ ఉపాసకులు, తాంత్రిక సాధకులు ఆ అడవిలో స్వయంభూగా ఉన్న అమ్మవారి శిరస్సును కనుగొని, అక్కడ ఒక చిన్న గది లాంటి రాతి కట్టడం (గర్భగుడి) నిర్మించి పూజలు చేయడం ప్రారంభించారు.తెలుగు భక్తుల సహకారం:పూర్వం కేవలం స్థానికులకు మాత్రమే తెలిసిన ఈ పొలాల మధ్య ఉన్న ఆలయాన్ని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన పీఠాధిపతులు మరియు దేవీ ఉపాసకులు ఎంతగానో ప్రచారంలోకి తెచ్చారు. ఒక విశేషం ఏంటంటే, మహారాష్ట్ర స్థానికులకు కూడా ఈ పొలాల మధ్య ఉన్న ఏకవీరా దేవి ఆలయం గురించి పెద్దగా తెలియదు, వారు కొండపైకే వెళ్తారు. కానీ ఆదిశంకరాచార్యుల స్తోత్రాన్ని అనుసరించే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు మరియు పీఠాధిపతులు దశాబ్దాల క్రితం ఈ అడవి ప్రాంతాన్ని వెతుక్కుంటూ వచ్చి, ఈ ఆలయ విశిష్టతను ప్రపంచానికి చాటారు.ఇటీవలి అభివృద్ధి: గతంలో కేవలం ఒకే ఒక్క చిన్న గదిలా ఉన్న ఈ ఆలయాన్ని, ఇటీవల "శ్రీ ఏకవీరా దేవి శక్తిపీఠ్ దేవస్థాన్ సంస్థాన్" ఆధ్వర్యంలో భక్తుల విరాళాలతో ఒక పెద్ద ఆలయంగా పునర్నిర్మించారు.మహార్ణవ తంత్రం ప్రస్తావన: పురాతన తంత్ర గ్రంథాలలో కూడా "మాహుర్యే ఏకవీరికా" గురించిన ప్రస్తావన ఉంది. ఇది కేవలం భక్తి క్షేత్రమే కాదు, గొప్ప సాధనా క్షేత్రం . ఈ క్షేత్రం మహారాష్ట్రలోని యవత్మాల్ మరియు నాందేడ్ జిల్లాల సరిహద్దుల్లో, పెన్‌గంగ నది తీరాన ప్రశాంతమైన పల్లెటూరి వాతావరణంలో ఉంది.ముఖ దర్శనం ప్రత్యేకత: సతీదేవి కుడి భుజం పడిన చోట వెలిసిన ఈ విగ్రహంలో కేవలం "మోము" (తల భాగం) మాత్రమే పూజలందు కుంటుందని, ఇది భూమి నుండి స్వయంభూగా ఆవిర్భవించిందని భక్తితో వెళ్ళిన ప్రతి ఒక్కరికీ ఆ తల్లి కొంగుబంగారమై నిలుస్తుంది. దర్శించుకున్న ఆ దివ్యమైన క్షణాలు, ఆ అనుభూతి మీ జీవితంలో ఎప్పటికీ ఒక మధురమైన జ్ఞాపకంగా ఉండిపోతాయి. ఆ ఏకవీర మాత (రేణుక దేవి) చల్లని చూపులు మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్

## వెయ్యి రోజులు దాటినా ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు ఏది? : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, ఆగస్టు 31 (మీడియా టుడే ప్రతినిధి)**
ఎన్నికల ముందు వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు దాటుతున్నా హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలను పక్కనపెట్టి కాలయాపన చేస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెలకు రూ.4 వేల పెన్షన్, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటికీ ఆ హామీల అమలుపై స్పష్టత లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాటబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కృష్ణారావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.కేసీఆర్ పనులకు రంగులు వేసి రిబ్బన్లు కట్ చేయడమేనా?కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన, పూర్తి చేసిన అభివృద్ధి పనులకు రంగులు వేసి రిబ్బన్లు కట్ చేయడం తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పనులకు కొత్త రంగులు వేసుకుని గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని సూచించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు బదులు రూ.5 లక్షల భారమా?కేసీఆర్ హయాంలో నిరుపేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించామని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులు రూ.5 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తే నిరుపేదలు ఆ భారాన్ని ఎలా భరిస్తారని ప్రశ్నించారు.ఒకే కుటుంబంలో భార్యకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించిన తర్వాత భర్తకు ఇందిరమ్మ ఇల్లు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. ఇలాంటి కేటాయింపులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. స్థానిక



ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఇందిరమ్మ ఇళ్ల లాటరీ నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు.ఎన్నికల హామీలు అమలు చేయాలిరూ.4 వేల పెన్షన్, ఉద్యోగాలు, తులం బంగారం తదితర ఎన్నికల హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించిన ఆయన.. ప్రజల తరఫున ప్రశ్నించడం తమ బాధ్యత అని, బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని 'విన్స్ పాఠశాల'పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- విద్యాశాఖకు AIPSఖ వినతి**

**సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్**



**నిర్మల్, ఆగస్టు 27: మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో విద్యాశాఖ నుంచి అవసరమైన ముందస్తు అనుమతులు, గుర్తింపు లేకుండా 'విన్స్ పాఠశాల' నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే యాజమాన్యంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం నిర్మల్ జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గడపాలి పరమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అవసరమైన అనుమతులు, గుర్తింపు పొందిన తర్వాతే విద్యాసంస్థలను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే 'విన్స్ పాఠశాల'కు సంబంధించి అవసరమైన అనుమతులు, గుర్తింపు ఉన్నాయా లేదా అనే అంశంపై విద్యాశాఖ అధికారులు తక్షణమే పరిశీలన చేయాలని కోరారు. గుర్తింపు, అనుమతులకు సంబంధించిన అంశాల్లో స్పష్టత లేకుండా పాఠశాల నిర్వహణ కొనసాగితే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల విద్యా సంవత్సరం, భద్రత వంటి అంశాలను అధికారులు ప్రాధాన్యతగా తీసుకోవాలని కోరారు. విద్యాశాఖాధికారులు వెంటనే స్పందించి 'విన్స్ పాఠశాల'పై సమగ్ర విచారణ నిర్వహించాలని, పాఠశాలకు సంబంధించిన అనుమతులు, గుర్తింపు పత్రాలను పరిశీలించాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు విచారణలో తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ అంశంపై తక్షణమే చర్యలు చేపట్టాలని గడపాలి పరమేష్ కోరారు. సమస్యపై అధికారులు స్పందించకపోతే విద్యార్థుల ప్రయోజనాల కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# పశు ఔషధ బ్యాంక్‌కి లక్ష విలువైన రక్త పరీక్షల యంత్ర విరాళం

**-దేశంలోని ప్రాంతీయ పశువైద్యశాలలన్నింట్లో ఒక్క కోదాడ లోనే ఈ సౌకర్యం**



**కోదాడ, ఆగస్టు 31 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాల సేవల్లో జతచేరిన మరో అమూల్యమైన రక్త పరీక్షల యంత్రం. హైదరాబాద్ పట్టణానికి చెందిన గ్లోబల్ ఇండియా వెట్ ఫార్మా పశు ఔషధ కంపెనీ యజమాని ఎడ్ల కృష్ణ, వారి తల్లి తండ్రులు ఎడ్ల లింగయ్య లింగమ్మ పేరు మీదుగా ఒక లక్షా ఐదువేల రూపాయల విలువైన రక్త పరీక్షల యంత్రాన్ని కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల పశు ఔషధ బ్యాంక్ నకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలో భాగంగా ఒకరోజు పశువైద్యశాలను సందర్శించిన ఎడ్ల కృష్ణ పశు వైద్యశాల లో జరుగుతున్న వినూత్న సేవలు, గోడల మీద రాయబడిన సేవా కార్యక్రమాల దాతల వివరాలను చూసి ఆశ్చర్యపడి తాను సైతం మూగ జీవాల రక్షణలో భాగస్వామి అవుతానని ఏ పశువైద్యశాలలో కూడా అందుబాటులోలేని రక్త పరీక్షా యంత్రం మరియు పరీక్షలకోసం కావలసిన సమస్త రియేజెంట్స్ మొత్తం ఒక లక్షా ఐదు వేలరూపాయలు వెచ్చించి యంత్రాన్ని విరాళంగా అందించారని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఏ ప్రాంతీయ పశు వైద్యశాలలో కూడా లేని అతి ముఖ్యమైన సౌకర్యాన్ని కల్పించిన ఎడ్ల కృష్ణ దాతృత్వం అత్యంత అభినందనీయం అన్నారు. ఇదివరకు లివర్ ఫంక్షన్ టెస్ట్,కిడ్నీ, గ్లూకోజ్, కామెర్లు, లిపిడ్ ప్రొఫైల్, మాంస కృత్యలు, యూరియా, కీళ్ల వాతం, కొలెస్ట్రాల్ మరియు అంతర్గత సమస్యలు తదితర పరీక్షల నిమిత్తం వ్యయప్రయాసలకోర్చి జంతు యజమానులు ఖమ్మం విజయవాడ వెళ్లవలసి వచ్చేదని, ఇక నుండి అన్ని రకాల రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా మన కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలోనే అందుబాటులో ఉంటాయని అన్నారు. 300 రకాల పరీక్షల సామర్థ్యం కలిగిన ఈ యంత్రం సహకారంతో వ్యాధి నిర్ధారణ సకాలంలో జరిగి మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు. కార్యక్రమములో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బదేటి శివ, కాంపాటి చంద్రకళ పాల్గొన్నారు

# చిన్నతండగ్రామంలోవెంటనేరేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి

**కోటేశ్వరరావు దంపతులు ప్రజావాణి లో ఫిర్యాదు.**

**నేలకొండపల్లి ఆగస్టు 31మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని చిన్నతండ గ్రామంలో వెంటనే ప్రభుత్వ చౌక దుకాణంవెంటనే ఏర్పాటు చేయాలని ధీరావత్ కోటేశ్వరరావు-పుష్పావతి దంపతులు సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. చిన్న తండ గ్రామంలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులగురించి అధికారులకువారువివరించారు. మంగాపురంతండా లో ఉన్న చౌకదుకాణం వద్ద కు వెళ్లి బియ్యం తీసుకోవటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు కిలో మీటరు కు పైగా నడిచి వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని.దీని వలన ప్రజలు అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఈ విషయం పై గతంలో జిల్లా సివిల్ సప్లై అధికారులకు,రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదనిఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే చిన్నతండా లో ప్రభుత్వ రేషన్ దుకాణం ను వెంటనే ఏర్పాటు చేయాలనికోరారు చెరువుమాదారంచెరువులోవిషపూరితమందుకలిపిన వారి పై చర్యలుతీసుకోవాలని సొసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి ఫిర్యాదుచేశారు. మండలం లోని వివిధ సమస్యల పై ప్రజావాణి లో బాధితులుఆయాగ్రామాల ప్రజలుఫిర్యాదులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య. ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి.వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిఐని తొలగించాలన్న నినాదాలతో హోరెత్తిన ప్రధాన రహదారులు

**వందలాదిమందితో మాజీ ఎమ్మెల్యే బైక్ ర్యాలీ**



**కోదాడ, ఆగస్టు 31 (మీడియా టుడే)-:**

బాధితులపై పట్టణ సీఐ దాష్టీ కానికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ పట్టణ బంద్ సోమవారం సంపూర్ణంగా జరిగింది... మున్సిపల్ అధికారులు అక్రమంగా ముందస్తు సమాచారం లేకుండా తమ దబ్బా కొట్టును తొలగించినందుకు నిరసనగా యజమానురాలు గంధం కనకమ్మ, ఆమె కుమార్తెలు, తమ్ముడు మాదల ఉపేందర్ శనివారం ప్రధాన రహదారిపై నిరసన చేస్తున్న క్రమంలో పట్టణ సీఐ శివ శంకర్ నాయక్ విచక్షణ రహితంగా దాడి చేసిన విషయం తెలిసిందే.. ఆయన తీరుకు నిరసనగా నిర్వహిస్తున్న బందుకు పట్టణంలోని వర్తక వ్యాపార దుకాణదారులు, విద్య సంస్థలు మూసివేశారు... అశోక్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసం నుండి వందలాదిమంది బిఆర్ఎస్ శ్రేణులు నల్లజెండాలు, గులాబీ జెండాలతో నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రధాన రహదారి నుండి శ్రీరంగాపురం మీదుగా.. ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి, బస్టాండ్ మీదుగా, పోలీస్ స్టేషన్ దాటి, రంగా థియేటర్ చౌరస్తా చేరుకుంది. అక్కడినుండి హుజూర్నగర్ ప్రధాన రహదారి మీదుగా వెళ్లి తిరిగి హైదరాబాదు ప్రధాన రహదారి గుండా తిరిగి ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు చేరుకుంది... శాంతియుతంగా స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైక్ ర్యాలీ పై అభివాదం చేశారు.... కాగా సామాన్యులపై, బాధితులపై దాడి చేసిన పట్టణ సిఐని తొలగించాలంటూ బీ ఆర్ఎస్ శ్రేణుల నినాదాలతో ప్రధాన రహదారులపై దిక్కులు పిక్కటిల్లాయి.., బందు విజయవంతం చేసిన వర్తక వ్యాపార వాణిజ్య విద్యాసంస్థల బాధ్యులకు పట్టణ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బొల్లం ధన్యవాదాలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల పట్టణ బీఆర్ఎస్ నాయకులు బట్టు శివాజీ జానకి రామాచారి శ్రీనివాస్ నాగయ్య పాష టి రమేష్ కోల ఉపేందర్ రామయ్య ప్రదీప్ సర్పిరెడ్డి దేవబత్తిన సురేష్ ఆంజనేయులు మహేష్ గౌడ్ భూపాల్ రెడ్డి పొట్ల కిరణ్ కుమార్ శీలం సైదులు నయీమ్ చీమ నరేష్ ఉపేందర్ గౌడ్ భాగ్యమ్మ కరీముల్లా కాసాని మల్లయ్య గౌడ్ మధుసూదన్ రెడ్డి దేవల నాయక్ బాబు జానీ పాషా వందలాదిమంది బీఆర్ఎస్ వేముల పాల్గొన్నారు.

# తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌తో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమావేశం**

**50,870 కోట్ల అంచనా వ్యయంతో, 2,023 కి.మీ మేర విస్తరించి ఉన్న 17 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలు (DPRలు)**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 31:**

రాష్ట్రంలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. తెలంగాణలోని రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షించేందుకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్ మరియు ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతి, వాటి అమలులో ఎదురవుతున్న సమస్యలు, భూసేకరణ, వివిధ శాఖల నుండి అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులు మరియు ప్రాజెక్టుల సకాలంలో అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన సహకారం వంటి అంశాలపై చర్చించారు. తెలంగాణ ఆర్థిక, పారిశ్రామిక మరియు ప్రాంతీయ అభివృద్ధికి రైల్వే అనుసంధానం అత్యంత కీలకమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నొక్కి చెప్పారు. పెండింగ్ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, రైల్వే ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులను మరియు జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ?50,870 కోట్ల అంచనా వ్యయంతో, 2,023 కి.మీ మేర విస్తరించి ఉన్న 17 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన డిపిఆర్ ఙూ=లను రైల్వే బోర్డుకు సమర్పించినట్లు అధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. లిపెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిరైల్వే అండర్‌పాస్‌లు, ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం, అప్రోచ్ రోడ్లు, రోడ్ల విస్తరణ, రైల్వే లైన్ల డబ్లింగ్, చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు ప్రజా రవాణా అనుసంధానాన్ని మెరుగుపరచడం వంటి సుమారు 21 సమస్యలను ఈ సమావేశంలో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తగిన పరిష్కారాలను గుర్తించేందుకు, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు సంయుక్త తనిఖీలు చేపట్టాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు, ఫ్యూచర్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్ (ా==), రీజినల్ రింగ్ రోడ్ (===) ప్రాంతాలలో రైల్వే లైన్ల విస్తరణకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే ప్రాజెక్టుల అమలును సులభతరం చేయడానికి పురపాలక పరిపాలన, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ు సీవరేజ్ బోర్డ్ (ఎవీఔూదీ), రెవెన్యూ, ఇంధన, రోడ్లు ు భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కూడా ఆయన సూచించారు. ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిరంతర సమన్వయం పాటించాలని ప్రధాన కార్యదర్శి నొక్కి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన సహకారం, మద్దతు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. లిపిఎమ్ ౹ావీ గతి శక్తి కింద నిధుల సమీకరణభారత ప్రభుత్వ 'పిఎమ్ గతి శక్తి' (ౡావీ +ఛ్ఱ ాష్టుున్‌ఱ) పథకం కింద నిధులను పొందేందుకు సమగ్రమైన 'వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికల'ను (ఙూ=ం) సిద్ధం చేయాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. అలాగే, నగరం యొక్క భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీమీూ విస్తరణ, హైదరాబాద్ చుట్టూ ఉన్న ౹ా== మరియు === ప్రాంతాలలో రైల్వే టెర్మినల్ల ఏర్పాటు, మరియు బుల్లెట్ ట్రైన్ కారిడార్లతో సహా భవిష్యత్తు రైల్వే అనుసంధానానికి అవసరమైన భూసేకరణ కోసం సమగ్ర ఙూ=లను రూపొందించాలని ఆయన సూచించారు. రాష్ట్ర భవిష్యత్తు వృద్ధి మరియు అభివృద్ధికి అత్యవసరమైన రైల్వే మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ సమావేశంలో +ఎవీఙ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ౹+××జ వీణ శశాంక, =ఙ వీణ నాగిరెడ్డి, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, మేడ్చల్-మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సిటీ పోలీస్ జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సిద్దిపేట, హన్మకొండ, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, నిర్మల్, జనగాం మరియు వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, అలాగే దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారికి సిసి రోడ్డు నిర్మాణం చేయాలి

**మండల ప్రజావాణి లో వినతి పత్రం**


**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి అమీర్.**




**తొర్రూర్,ఆగస్టు 31 (మీడియా టుడే)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)తొర్రూరు డివిజన్ కమిటీ, తొర్రూరు మండల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని ఎంపీఓ ఆరిఫ్ కి వినతి పత్రం అందచేసినా సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి అమీర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్ కు దుబ తండా నుండి కళాశాలకు వెళ్లే దారిలో సిసి రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వర్షాకాలం సమయంలో ఆ రోడ్డు ఎంత బురదమయంతో ఉండడంతో విద్యార్థులు,అధ్యాపకులు కళాశాలకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాలు అందచేసిన స్పందించడం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సీసీ రోడ్డు నిర్మాణం జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కార్యదర్శి మహేష్, తొర్రూరు డివిజన్ కమిటీ సభ్యులు ఆకాశ్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల శేఖర్ రెడ్డి ఫ్లెక్సీకి పాలభిషేకం





**మీడియా టుడే, ఆగస్టు31/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ప్రతి ఒక్కరికి సొంత ఇండ్లు నిర్మించాలని కలతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన,కృషితో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో 444 గృహాలను నిర్మించి నిజమైన లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో నిర్ణయించి 10 శాతం పనులను చేయలేకపోవడం అనంతరం జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ లబ్ధిదారుల పక్షాన అనేక మార్లు పోరాటాలు చేసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడత అని చెప్పి కొంతమందిని సోమవారం రోజు గృహప్రవేశాలు చేయించడం జరిగింది.గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి కెసిఆర్ మరియు పైళ్ల శేఖర్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.

## చంద్రశేఖర్, చిన్న నర్సయ్య మృతదేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, ఆగస్టు31/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గౌండ్ల మఠం చంద్రశేఖర్ స్వామి అనారోగ్యంతో మృతిచెందగా , అదేవిధంగా యాదగిరిగుట్ట మండలం ధర్మా రెడ్డి గూడెంలో కొమ్ము చిన్న నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

## గరుడా గెస్ట్ హౌస్ ప్రారంభోత్సవంలో, శ్రీనివాస్ రెడ్డి కుమారుడి విందులో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు31/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగాపూర్ గ్రామంలో తాళ్ల మాధవ రెడ్డి నూతన గరుడా గెస్ట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆలేరు పట్టణంలో పెద్దకందుకూరు గ్రామానికి చెందిన తాడూరు శ్రీనివాస్ రెడ్డి కుమారుడి వివాహ విందు వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటా ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం లో సర్పంచ్ మామిడి రాజు జన్మదిన వేడుకలు

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 31**





ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మామిడి.రాజు జన్మదిన వేడుకలను యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్ ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు , వివిధ గ్రామాల సర్పంచులు , యువజన సంఘాల సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు , అభిమానులు,పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా యువజన సంఘాల సభ్యులు ప్రత్యేకంగా క్రేన్ సహాయంతో భారీ గజమాలను ఏర్పాటు చేసి సర్పంచ్ మామిడి.రాజు ను ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు యువజన సంఘాల సభ్యులు , అభిమానులు సర్పంచ్‌కు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం మండల కేంద్రం ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు,అభిమానులు, పాల్గొన్నారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ కు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్ ఆర్గనైజేషన్ అధ్యక్షత బాధ్యత.

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 31**



హైదరాబాదులోని బంజారాహిల్స్ లోని ఆఫీస్ లో తెలంగాణ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ గారి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకున్న సతీష్ యాదవ్. ప్రస్తుతం రెండు నెలలు రంగారెడ్డి జిల్లా బాధ్యతలు ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పూర్తిస్థాయి బాధ్యతలు అప్పజెప్పనున్నట్లు తెలిపినరాష్ట్రఅధ్యక్షుడు ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు అఫ్జల్ గారికి మరియు నేషనల్ అధ్యక్షుడికి మిగతా రాష్ట్ర సభ్యులకు కృతజ్ఞత తెలియజేస్తూ, తనపై మోపిన ఈ గురుతర బాధ్యతను స్వీకరిస్తూ, పేద మరియు పీడిత జనాలకు మేలు చేసే విధంగా కష్టపడతానని సతీష్ యాదవ్ తెలిపారు. అలాగే అఖిలపక్ష ఐక్యవేదిక కూడా రాష్ట్రస్థాయిలో పనిచేసే విధంగా అన్ని జిల్లా అధ్యక్షులను త్వరలో నియమిస్తామని, అలాగే హ్యూమన్ రైట్ ఆర్గనైజేషన్ కూడా విస్తరిస్తామని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు.

## మహబూబ్నగర్ నుండి డోన్ వరకు ప్రస్తుతం ఉన్న రైల్వే మార్గాన్ని డబుల్ లైన్ చేసేందుకు వనపర్తి జిల్లాలో చేపట్టాల్సిన భూసేకరణ పనులు వారం పది రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుంది జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 31**

సోమవారం రాష్ట్రంలోని రైల్వే రోడ్డు ప్రాజెక్టుల భూసేకరణ, తలెత్తుతున్న ఇబ్బందుల పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో రాష్ట్రంలో రైల్వే విస్తరణ, డబుల్ లైన్, ప్రగతి ప్రాజెక్టు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష...

# ఘనంగా ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ అభినందన సభ

### విద్యారంగానికి ప్రమీల సేవలు ప్రశంసనీయం.ఎంఇఓ వనం సత్య నారాయణ



**నడిగూడెం, ఆగస్టు 31(మీడియా టుడే)–:** విద్యారంగానికి కొల్లు ప్రమీల వెంకట్రావ్ సేవలు ప్రశంసనీయం అని నడిగూడెం ఎంఇఓ వనం సత్యనారాయణ అన్నారు. సోమవారం నడిగూడెం మండలం రత్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన విద్యారంగంలో సుమారు నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శారద అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రమీల విద్యాబోధనతో పాటు పాఠశాల లో మౌళిక వసతుల కల్పన కు, పేద విద్యార్థులకు అందించిన సహాయాన్ని ఆయన అభిందించారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు ప్రత్యేకంగా నిలిచాయని కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవా భావంతో నిర్వహించిన ప్రమీల వెంకట్రావు సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయురాలు జి.శారద మాట్లాడుతూ ప్రమీల వెంకట్రావుతో కలిసి పనిచేసిన అనుభవం ఎంతో విలువైనదని, ఆమె క్రమశిక్షణ, సేవాదృక్పథం, విద్యార్థుల పట్ల చూపిన ఆప్యాయత ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కోదాడ మండలంలో ఆమె పని చేసిన ప్రతి పాఠశాలలో అంకిత భావం తో పని చేస్తూ వందలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్దరని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆమె ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ ఈదమ్మ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జి.పద్మావతి, సీఆర్‌పీ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటాచారి, మాజీ సర్పంచ్ పసుపులేటి బాబు, మండల వార్డు సభ్యుల అధ్యక్షులు మిరియాల శ్రీను, టెల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పుల్లయ్య ఉపాధ్యాయురాలు మొలుగూరి కరుణ గ్రామ పెద్దలు, కాసాని శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, నారాయణరావు నరేందర్ కృష్ణవేణి కరుణాకర్, సుజాత బేగం ఉపేందర్ రావ్ సుధాకర్ సి ఆర్ పి గురు స్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమీల వెంకట్రావును శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# ప్రజల ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

### ప్రతి ఫిర్యాదును వారం రోజుల గడువులో పరిష్కరించాలి

**ప్రజలు వారి అర్జీలు, దరఖాస్తులను తమ కార్యాలయానికి సంబంధించిన 81858 85127 వాట్సాప్ నెంబర్ కు పంపవచ్చు చెరువులు, ప్రభుత్వ భూముల అక్రమణలను ఉపేక్షించేది లేదు, ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు చేపట్టాలి : రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 31**

మండల స్థాయిలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా ఫిర్యాదులపై రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సోమవారం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో అధికారులతో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులకు మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదుప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి సమయం, పనిదినాలు వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. వాట్సాప్ ద్వారా కూడా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ అర్జీలు, దరఖాస్తులను అధికారులతో పాటు మంత్రి కార్యాలయానికి సంబందించిన 81858 85127 వాట్సాప్ నెంబర్ కు పంపవచ్చని సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును వారం రోజుల్లోగా పరిష్కరించాలని, కోర్టు పరిధిలో ఉన్న సమస్యలు మినహా ఏ ఫిర్యాదును కూడా వారం రోజులకు మించి పెండింగ్‌లో ఉంచేందుకు అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. సంబంధిత అర్జీలకు లిఖిత పూర్వకంగా బాధ్యతగా అర్జీదారుకు తెలియజేయాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. ప్రజల పిటిషన్లను తిరస్కరించడం, నిబంధనలకు విరుద్ధంగా లేదా తప్పుడు ఆదేశాలు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే అధికారులపైనా చర్యలు తప్పవన్నారు. బదిలీ అయినప్పటికీ గతంలో చేసిన తప్పిదాలకు బాధ్యత తప్పదని స్పష్టం చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి మండలంలో నెలకోసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. అధికారులు తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యంపై మంత్రి ఆగ్రహంసమీక్ష సమావేశంలో కొన్ని ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వీపనగండ్లకు చెందిన బీచుపల్లి గౌడ్ తన భూమికి సంబంధించిన సర్వే సమస్యపై ఫిర్యాదు చేయగా, రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కారంలో జాప్యం చేయడంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు.అదేవిధంగా కల్వరాల గ్రామంలోని సర్వే నంబర్ 1లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు సంబంధించిన ఫిర్యాదుపై మంత్రి స్పందిస్తూ, మొత్తం సర్వే నంబర్‌లోని భూమిని సమగ్రంగా సర్వే చేయాలని ఆదేశించారు. అందులో అవసరమైన స్థలాన్ని క్రీడా మైదానానికి కేటాయించి, మిగిలిన స్థలంలో ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.చెరువులు, ప్రభుత్వ భూముల అక్రమణలపై కఠినంగా వ్యవహారించాలని, అలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఎవరైనా అటువంటి వాటికి పాల్పడితే ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో మానవదినాల పెంపుపై దృష్టివీబీజీ/రామ్‌జీ పథకం కింద ఉపాధి హామీ పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో కూలీల పని దినాల (ఠీఱఅ ఋఎం) లక్ష్యాల సాధనకు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు.పని దినాల కల్పనలో ఉత్తమ పనితీరు కనబరిచే పంచాయతీ కార్యదర్శులకు ప్రోత్సాహకంగా కానుక అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండల పరిధిలో కొనసాగుతున్న సింగోటం గోపాల్ దిన్నె నీటి పారుదల ప్రాజెక్ట్ కు సంబందించి త్వరగా భూసేకరణ పూర్తి చేసి అవార్డు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ, మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు విద్యుత్ శాఖ పరంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు, ప్రజలకు విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వీపనగండ్ల మండలానికి 375 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా ఇప్పటివరకు 321 మంది లబ్ధిదారులను గుర్తించారని, ఇంకా 54 మంది లబ్ధిదారుల ఎంపిక పెండింగ్‌లో ఉందని అధికారులు మంత్రికి వివరించారు. మొదటి విడత లబ్ధిదారుల ఎంపికే ఇంకా పూర్తికాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.



గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీ సమావేశాలు నిర్వహించి, రెండు మూడు రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న 54 మంది లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు. పొరపాటుగా ా3 జాబితాలో నమోదైన అర్హులైన లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శులు గుర్తించి సంబంధిత ఎంపీడీవోలకు వివరాలు అందించాలని మంత్రి సూచించారు. హౌసింగ్ లాగిన్‌లోని ా3 శీ ా1 వీశీ఑బశ్రీవ ద్వారా అర్హులైన వారి ప్రతిపాదనలను వారం రోజుల్లోగా జిల్లా కలెక్టర్‌కు పంపాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడే పరిష్కరించాలని సూచించారు. ఆర్థిక స్తోమత కారణంగా ఇండ్లు కట్టుకోలేని వారికి బ్యాంకు రుణాలను ఇప్పించి ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలిప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (ా×=) ప్రక్రియపై ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అన్‌మ్యాప్డ్, అనామలీస్ కేటగిరీల కింద నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించి, తమ ఓటు తుది జాబితాలో ఉండేలా చూసుకోవాలని కోరారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఇతర కార్యక్రమాల అమలులో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చేపట్టాలని సూచించారు. ఏదైనా శాఖలో ఏవైనా అవకతవకలకు పాల్పడినట్లు రుజువైతే సంబంధిత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పీ సీఈవో యాదయ్య, స్థానిక సర్పంచ్ పార్వతమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నవనాథ పిరమిడ్‌లో పౌర్ణమికి ధ్యాన కార్యక్రమం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 31 :** ఆర్మూర్ పట్టణం సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట పై నిర్మించిన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానమహాశక్తి క్షేత్రం వద్ద ఈనెల 30వ తేదీ ఆదివారం రోజు పౌర్ణమి ధ్యానాన్ని అత్యంత ఘనంగా నిర్వహించినట్లు శ్రీ నవనాథ సిద్దేశ్వర మహా పిరమిడ్ సేవకుడు ఆర్మూర్ రాజు తెలిపారు. ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి ఆత్మీయ విశిష్ట అతిథిగా, జ్ఞానదాతగా పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి హాజరైనారు. వచ్చిన వారందరి చేత సామూహిక మూడు గంటల అఖండ ధ్యానాన్ని చేయించి. ధ్యాన శాకాహార పిరమిడ్ ఆవశ్యకతను వివరించి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరాన్ని అన్ని రంగులతో పూర్తిస్థాయిలో పూర్తిచేయాలని సమస్త ధ్యాన బంధువుల సహకారంతో డైనింగ్ హాల్ కిచెన్ నిర్మించాలని వచ్చిన వారందరికీ ప్రతిరోజు ఉచిత అన్న ప్రసాదం ధ్యానం అందజేయడం జరుగుతుందని తెలిపారు. పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు సమస్త ధ్యాన బంధువులు అత్యంత ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో పిరమిడ్ సొసైటీకి విశిష్టమైన సేవలు అందించి, ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు. ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమంలో సిద్దేశ్వర పిరమిడ్ తిరుమల గంగారాంరెడ్డి, పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా సలహాదారులు బొడ్డు దయానంద్, పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కొండ యాదయ్య, డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, వెల్మల్ నాగ భూమన్న, నూత్ పల్లి సంతోష్ కుమార్, సుద్ద చిన్నయ్య, ఇస్సాపల్లి చిన్నయ్య, 200 మందికి పైగా ధ్యాన బంధువులు పాల్గొన్నారు

# రోడ్ల అభివృద్ధికి ఉప్పల్ ఖాన్ చొరవ

**- దెబ్బతిన్న రహదారులకు కొత్త సీసీ రోడ్లు నిర్మించాలని వినతి**



**ఉప్పల్ ఆగస్టు 31(మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డ డివిజన్ ఇందిరానగర్ కాలనీ వాటర్ ప్లాంట్ సమీపంలో దెబ్బతిన్న రహదారికి కొత్త సీసీ రోడ్డు నిర్మించాలని ఉప్పల్ ఖాన్ (ఇర్షాద్ ఖాన్) కోరారు. అలాగే పిస్తా హౌస్ నుంచి ఉప్పల్ మండే మార్కెట్ వరకు దెబ్బతిన్న రహదారిని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఐఏఎస్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించేందుకు ఫైల్‌ను వెంటనే ప్రాసెస్ చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సందీప్ భూషణ్, గఫూర్ భాయ్, పాండరినాథ్, రిజ్వాన్ భాయ్, రాజు, బాబా భాయ్, కిరణ్ బాషా భాయ్, ఆజాద్, నాగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టులలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి



**సూర్యాపేట / హుజుర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 31.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్నగర్ లో ఏర్పాటుచేసిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు నామినేటెడ్ పోస్టులలో అన్యాయం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జనాభా కనుగుణంగా సముచిత న్యాయం చేయాలని, అధిక శాతం ఉన్న బీసీలను అణగదొక్కే ప్రయత్నాలను స్వస్తి పలుకుతూ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే బీసీలకు న్యాయం చేయాలన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అధికార కాంగ్రెస్ పార్టీలో నామినేటి పోస్టులలో బీసీలకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తూ అన్ని నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. బీసీ సామాజిక వర్గాల్లో విశ్వబ్రాహ్మణ, పద్మశాలి నాయి బ్రాహ్మణ, కుమ్మరి, రజక సామాజిక వర్గాలకు ప్రభుత్వం ప్రాతినిధ్యం ఇవ్వటం లేదని ఇప్పటికైనా అధిక జనాభా కలిగి కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉంటున్న బీసీలకు నామినేటెడ్ పోస్టులైన హుజూర్ నగర్ గ్రంథాలయ చైర్మన్ , దేవాలయ కమిటీలలో ప్రాతినిధ్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఒట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కర్నే కృష్ణ, గంజి శివ, హనుమంతరావు, నిమ్మన గోటి శివకుమార్, బండి నాగేశ్వరరావు, కర్నే వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలి

**సీఐ రామలింగారెడ్డి -- ఉప్పల్‌లో 'సహచరి సురక్ష' కార్యక్రమం**

**డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన**



**ఉప్పల్, ఆగస్టు 31(మీడియా టుడే ప్రతినిధి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో 'సహచరి సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. సీఐ వై. రామలింగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పొదుపు సంఘాల మహిళలకు భద్రత, చట్టపరమైన హక్కులు, పోలీసుల సేవలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్, సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టుల పేరుతో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు తమ సమస్యలపై నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మ్యాన్‌హోల్స్ మరమ్మతులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవ

**-- ఇందిరానగర్ డ్రైనేజీ రివర్స్ సమస్యపై అధికారుల దృష్టికి**


**-- తక్షణమే పూడిక తొలగించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశం**



**ఉప్పల్, ఆగస్టు 31 (మీడియా టుడే ప్రతినిధి):** హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు ఇందిరానగర్ వైపు చెరువు కట్ట పక్కన ఉన్న ట్రంక్‌లైన్ మ్యాన్‌హోల్స్ చెరువు సుందరీకరణ పనుల్లో భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతిన్నాయి. కొన్ని పూర్తిగా కూలిపోవడంతో డ్రైనేజీ నీరు రివర్స్ వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. మ్యాన్‌హోల్స్‌లోని పూడికను తొలగించి, దెబ్బతిన్న నిర్మాణాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ జలమండలి ఈడీ పంకజతో మాట్లాడి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు

# ఘనంగా ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ అభినందన సభ

**విద్యారంగానికి ప్రమీల సేవలు ప్రశంసనీయం.. ఎంఇఓ వనం సత్య నారాయణ**



**కోదాడ, ఆగస్టు 31 (మీడియా టుడే)–:** విద్యారంగానికి కొల్లు ప్రమీల వెంకట్రావ్ సేవలు ప్రశంసనీయం అని నడి గూడెం ఎంఇఓ వనం సత్య నారాయణ అన్నారు. సోమ వారం నడిగూడెం మండలం రత్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన విద్యారంగంలో సుమారు నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శారద అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రమీల విద్యాబోధన తో పాటు పాఠశాల లో మౌళిక వసతుల కల్పన కు, పేద విద్యార్థులకు అందించిన సహాయాన్ని ఆయన అభినందించారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు ప్రత్యేకంగా నిలిచాయని కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవా భావంతో నిర్వహించిన ప్రమీల వెంకట్రావు సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు .ప్రధానోపాధ్యాయురాలు జి.శారద మాట్లాడుతూ.. ప్రమీల వెంకట్రావుతో కలిసి పనిచేసిన అనుభవం ఎంతో విలువైనదని, ఆమె క్రమశిక్షణ, సేవా దృక్పథం, విద్యార్థుల పట్ల చూపిన ఆప్యాయత ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కోదాడ మండలం లో ఆమె పని చేసిన ప్రతి పాఠశాల లో అంకిత భావం తో పని చేస్తూ వందలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్దరని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆమె ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ ఈదమ్మ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జి.పద్మావతి, సీఆర్‌పీ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటాచారి, మాజీ సర్పంచ్ పసుపులేటి బాబు, మండల వార్డు సభ్యుల అధ్యక్షులు మిరియాల శ్రీను, గ్రామ పెద్దలు, ఉ , ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమీల వెంకట్రావును శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఆలేరు పోచమ్మగుడిలో కనీస సౌకర్యాలు కరువు

**పట్టించుకోని ఆలేరు పాలకవర్గం -హిందూ దేవుళ్ళపై ఎందుకు ఇంత వివక్ష**

**ప్రశ్నించిన బజరంగ్ దళ్**

**మీడియా టుడే, ఆగస్టు31/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సోమవారం రోజు బజరంగ్ దళ్ ఆలేరు శాఖ నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆలేరు బజరంగ్ దళ్ కన్వీనర్ కొమ్ము శ్రావణ్ మాట్లాడుతూ ఆదివారం రోజు జరిగినటువంటి ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన పోచమ్మ తల్లి బోనాలలో హిందూ దేవాలయాల పట్ల మున్సిపల్ పాలకవర్గం మరియు అధికారులు వివక్ష నిర్లక్ష్యం చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోచమ్మ గుడికి కనీసం ఒక బంతిపూల అలంకరణ కూడా కరువైంది. గుడిలో కూడా శుభ్రమైన వాతావరణమే లేదు.గుడి మొత్తం పరిశుభ్రమైన వాతావరణశీ లేదు.దుర్గంధం వెదజల్లుతున్నది.ఆలేరు ఆడపడుచులు చంటి పిల్లలతోని పవిత్రంగా బోనం చేసి పడి సమర్పిద్దామని అమ్మవారి దగ్గరికి వస్తే కనీసం టెంట్ షామియానా కూర్చోవడానికి కుర్చీలు కూడా వేయకుండా కనీసం మంచినీటి వసతి కూడా కల్పించలేని మున్సిపల్ పాలకవర్గం అసమర్థతకు నిదర్శనం అని అన్నారు.ఇది ముమ్మాటికి హిందూ దేవాలయపట్ల వివక్షనే అని అన్నారు. వందల కుటుంబాలు నుండి బోనం 50 రూపాయలు తీసుకుంటున్నారు.పైన చెప్పిన కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆలేరు మున్సిపల్ నుండి ఒక లక్ష రూపాయలు ప్రతి సంవత్సరం విడుదల చేసి పోచమ్మ గుడి బోనాల సందర్భంగా అలంకారణకు అభివృద్ధికి తోడ్పడాలని బజరంగ్దళ్ ఆలేరు తరపున డిమాండ్ చేస్తున్నాం.



ఇతర వర్గాల చిన్న చిన్న పండుగలకు ముందుండి హడావిడి చేసే పాలకవర్గం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పట్ల నిర్లక్ష్యం వీడకుంటే రాబోయే రోజులలో బుద్ధి చెప్తామని తెలియజేశారు. స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ పరిధిలో గుడి ఉన్నది కాబట్టి గుడి శుభ్రతగాని ఇలా పండుగలు వచ్చినప్పుడు గుడి డెవలప్మెంట్ గురించిగానీ పట్టించుకుంటే బాగుంటుంది అని అన్నారు.ఈ సమావేశంలో బజరంగ్ దళ్ విద్యార్థి ప్రముఖ వడ్డేమాన్ పవన్, హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆలేరు పట్టణ కన్వీనర్ చింతకింది వినయ్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్ల హరీష్, శ్రీరామ్ సేన ఆలేరు అధ్యక్షుడు మైదం భాస్కర్, ప్రధాన కార్యదర్శి పేరపు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి భూమి పూజకు హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజ్ నాయకులు**

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 31** గణపురం మండలం ధర్మారావుపేట లో శ్రీ పెద్దమ్మ తల్లి భూమి పూజ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ భూమి పూజ కార్యక్రమం తలపెట్టగా ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు.వీరితో పాటు విశిష్ట అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ లు పూజ కార్యక్రమం పాలు పంచుకున్నారు.భూమి పూజ కార్యక్రమం అన్ని కులాల సమన్వయంతో సంతోషంగా ఆలయ అర్చకులు లంక రాజేశ్వర్ రావు శర్మ కిషన్ శర్మ లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోస్థానిక సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్,గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు,మాజీ జడ్పీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ మాలహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్,ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య,ములుగు జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న,జిల్లా ప్రధానకార్యదర్శి వేముల రాజమౌళి జిల్లా ఉపాధ్యక్షులు చాడ కృష్ణ స్వామి బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్ బీజేపీ మోర్చా నాయకులు దుంపటి భద్రయ్య,బోయిని సాంబయ్య అన్ని కుల సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పాలక వర్గ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలు నిర్భయంగా ఎలాంటి పైరవీలు లేకుండా పోలీసు సేవలను వినియోగించుకోండి జిల్లా ఎస్పి సునిత రెడ్డి, ఐపీఎస్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 31**

ప్రజావాణిలో 13 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీల స్వీకరణ ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ చేయడమే మా లక్ష్యం ఎస్పీవనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 13 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా విని, చట్టపరంగా పరిష్కరించేందుకు సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యల వివరాలను తెలుసుకుని, న్యాయబద్ధంగా పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. పైరవీలకు తావులేకుండా పోలీసు సేవలు ప్రజలకు భరోసా ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు చేయకుండా నేరుగా పోలీసులను సంప్రదించి తమ సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవచ్చని శాంతిభద్రతలకు ఎస్పీ తెలిపారు. ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో పాటు శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడమే జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి సమస్యలకు నేరుగా పరిష్కారం ప్రజల సమస్యలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, వాటిపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారం చూపేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ప్రజావాణిలో స్వీకరించిన 13 ఫిర్యాదుల వివరాలు:**

- 03 -- భూ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు
- 03 -- భార్యాభర్తల మధ్య సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు
- 07 -- పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదు

# "నూతన స్మార్ట్ రేషన్ కార్డుల" పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 31):** కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని, ప్రతి సంక్షేమ పథకాన్ని బాధ్యతగా అమలు చేస్తూ మీ అందరి ముంగిట ఉంచుతున్నాం. అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో రైతు వేదికలో చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూఒక ఎమ్మెల్యేగా మాత్రమే కాదు, మీ ఇంటి బిడ్డగా నిరంతరం మీకు అందుబాటులో ఉంటున్నాను. మీ సమస్య ఏదయినా, నా తలుపులు మీ కోసం ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని,ఈ రోజు ఇస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు కేవలం ఒక కార్డు మాత్రమే కాదని, మీ కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న కొండంత అండ. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికీ ప్రభుత్వ ఫలాలు అందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.అచ్చంపేట అభివృద్ధికి, మీ అందరి శ్రేయస్సుకు నా శ్వాస ఉన్నంత వరకు శ్రమిస్తూనే ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ, బుద్దయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు,లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
మంగళవారం, సెప్టెంబర్ 01, 2026

## ఖమ్మం నగరపాలక సంస్థ నందు కాటన్ మార్కెట్ నుండి దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్డు సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి శంకుస్థావన;

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు..



**ఖమ్మం ఆగస్టు 31:-**
ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు వివిధ ప్రాంతాల వ్యవసాయదారులు తమ ఉత్పత్తులను మార్కెట్ కు మెరుగైన రవాణా సౌకర్యార్థం బీటీ రోడ్డు మరియు సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పలు భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి తుమ్మల గారు వివరించారు.. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆగస్త్య, కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, మరియు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎర్రగొర్ల హనుమంతరావు,వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సోమా నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు బత్తిన నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ బాదే రవికుమార్,జుజ వంగవీటి హరీష్ మరియు కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, బోర్ల లక్ష్మీనారాయణ గార్లు పాల్గొని మంత్రి తుమ్మల గారిని శాలువాలతో అభినందించారు.

## నిజామాబాద్ జిల్లాలో 11 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఎ.యస్.ఐ గా ప్రమోషన్ అభినందించిన పోలీసు కమిషనర్




**నిజామాబాదు ఆగష్టు 31 (మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశానుసారముగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 11 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఎ.స్.ఐ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యప్రమోషన్ ఇచ్చారు.గంగాధర్ రావు , (నందిపేట పోలీస్ స్టేషన్,) . రాజేశ్వర్ , , ఉమెన్ పోలీస్ స్టేషన్ , మోహన్ , సి.సి.ఎస్, జగదీశ్వర్, పి.సి.ఆర్, చిన్న సాయిలు , సి.యస్.బి .,రాజశేఖర్ , ( డిచ్పల్లి పోలీస్ స్టేషన్, ) రాజేందర్ , (సిరికొండ పోలీస్ స్టేషన్) సుదర్శన్ , (నవీపేట్ పోలీస్ స్టేషన్,) , డేనియల్ భాస్కర్ , (టౌన్ వన్ పోలీస్ స్టేషన్) , సుంకన్న , (టౌన్ 2 పోలీస్ స్టేషన్), ,మల్లేశం , ( వర్ని పోలీస్ స్టేషన్) పదోన్నతి పొందారు.గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్నటువంటి హెడ్ కానిస్టేబుల్ లకు ఎస్.ఐ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని .ఈ సందర్భంగా ప్రమోషన్ పొందినటువంటి 11 మంది ఎస్.ఐ లకు పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆనారోగ్యంతో మృతిచెందిన శ్రీచండిక సోమేశ్వర ఆలయం ప్రధాన అర్చకులు గౌండ్ల మఠం చంద్రశేఖర్ పలువురు నేతల నివాళులు

**మీడియా టుడే, ఆగస్టు31/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ చండిక సోమేశ్వర ఆలయం ప్రధాన అర్చకులు గౌండ్ల మఠం చంద్రశేఖర్ స్వామి అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. టి ఆర్ 9 టీవీ సిఎండి తూర్పు రమేష్, ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్, బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, ఆలేరు మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధ మల్ల అశోక్, గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ - వెంకటేష్, ఉపసర్పంచ్ గొట్టం విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు గౌడ్, గౌడ సంఘం పాలకవర్గం, గ్రామంలోని అఖిలపక్ష నాయకులు వారి కుటుంబానికి సంతాపం, సానుభూతి తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నికపై అభిప్రాయ సేకరణ

**గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న కాకి ఈశ్వర్ ముదిరాజ్**


**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), ఆగస్టు 31:**





రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించి సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన అభిప్రాయ సేకరణ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికపై పార్టీ నాయకులు, ప్రతినిధుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పార్టీ బలోపేతం, నాయకుల సమన్వయం, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం గ్రామ 10వ వార్డు ఇన్‌చార్జ్, ముదిరాజ్ సంఘం గ్రామ ఉపాధ్యక్షులు కాకి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తం ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు.



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 31):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ప్రజల మండలం మారడుగు గ్రామంలో సోమవారం శ్రీ శ్రీ సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజ స్తంభం కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ భీమా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు ,మాజీ సర్పంచ్ నర్య నాయక్, పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య, కాగుల మల్లయ్య, గద్దల ఈశ్వరయ్య, బొడ్డుపల్లి శ్రీకాంత్, ఎలిజర్ల మలేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులకు నిధులు ఇవ్వండి

**-- జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కోరిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**-- ఉప్పల్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**



**ఉప్పల్, ఆగస్టు 31 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ రాధిక గుప్తా (ఐఏఎస్)ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల పనులకు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పబ్బ రవి గౌడ్ కళాకారులకు డప్పుల పంపిణీ



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 31**
గణపురం మండల కేంద్రం సమీపంలో ని కొత్తపల్లి గ్రామంలో డప్పు కళాకారులకు సోమవారం పబ్బ రవి గౌడ్, వారి తల్లిదండ్రులైన పబ్బ ప్రమీల, రాములు దంపతుల జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు డప్పులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పోలీసాన్ని లక్ష్మీనరసింహారావు, మోతే కరుణాకర్ రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్ సాంబయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రసాయన శాస్త్రంలో వై.రాజేందర్ రెడ్డికి పీహెచ్.డీ.

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 31 :**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై. రాజేందర్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'లక్షిత ఆంకాలజీ ఔషధాలైన ఇబ్రూటినిబ్, బుసుల్ఫాన్, లాపటినిబ్, రుక్సోలిటినిబ్ లలో మలినాల ప్రొఫైలింగ్, నిర్మాణ వివరణ కోసం అధునాతన విశ్లేషణాత్మక పద్ధతుల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రాజేందర్ రెడ్డి పరిశోధన, ఇబ్రూటినిబ్, బుసల్ఫాన్, లపాటినిబ్, రుక్సోలిటినిబ్ అనే నాలుగు ముఖ్యమైన ఆంకాలజీ ఔషధాలపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. వాటి స్థిరత్వాన్ని అంచనా వేయడానికి, విచ్ఛిన్న ఉత్పత్తులను, ప్రక్రియ-సంబంధిత మలినాలను గుర్తించడానికి, ఇంకా వాటి నిర్మాణాలను విశ్లేషించడానికి అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఎ ల్ సీ - ఎం ఎస్, హెచ్ ఆర్ ఎంఎస్, ఎన్ఎమ్ఆర్, ప్రిపరేటివ్ క్రోమాటోగ్రఫీలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ అధ్యయనం మలినాలు ఏర్పడటానికి గల సంభావ్య యంత్రాంగాలను కూడా స్థాపించిందన్నారు. ఇది ఔషధ భద్రత, నాణ్యత, నియంత్రణలను మెరుగుపరచడానికి దోహదపడినట్టు వివరించారు. ఈ పరిశోధన, విశ్లేషణాత్మక ఖచ్చితత్వానికి ఎటువంటి రాజీ పడకుండా, నమూనా పూర్వ-శుద్ధీకరణ, సంక్లిష్ట సంగ్రహణ ప్రక్రియలను తగ్గించడం ద్వారా, సరళమైన, తక్కువ ఖర్చు, పర్యావరణ స్పృహతో కూడిన విశ్లేషణాత్మక విధానాన్ని మరింత వెల్లడించిందన్నారు. డాక్టర్ రాజేందర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, ఔషధ రసాయన శాస్త్ర పరిశోధనకు ఆయన చేసిన విలువైన కృషిని ప్రశంసినట్టు వివరించారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ సురేంద్ర బాబును కూడా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నార్కు

## బాపు మల్లశెట్టి కుమార్తె నూతన వస్త్రధారణ మహోత్సవంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం



**నారాయణఖేడ్ నియోజకబి వర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు గైని సాయిలు**


**నారాయణఖేడ్:**నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సామాజిక నాయకులు శ్రీ బాపు మల్లశెట్టి గారి కుమార్తె ఆరాధ్య నూతన వస్త్రధారణ మహోత్సవం ఈరోజు అత్యంత వైభవంగా, బంధుమిత్రులు మరియు ప్రముఖుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది.భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిగిన ఈ మంగళకరమైన శుభకార్యానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం గారు నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు ప్రత్యేకంగా హాజరై, బాపు మల్లశెట్టి గారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సాంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలంకరణ చేసుకుని దేవతామూర్తిలా మెరిసిపోతున్న చిరంజీవి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ఆశీర్వదించడం జరిగింది.ఒక సామాజిక పండుగను తలపించిన ఈ ఆత్మీయ సమ్మేళన వేడుకలో నారాయణఖేడ్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు గైని సాయిలు, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, మానూర్ మండల మాజీ అధ్యక్షులు సుభాష్రావు తదితరిము పలువురు రాజకీయ శ్రేణులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక రంగ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు పాల్గొని నూతన వస్త్రధారణ చేసుకున్న అమ్మాయిని దీవించారు.

## అటు ప్రభుత్వ ఆదాయానికి ఇటు ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించిన సునంద రైస్ మిల్లు రీ ఓపెనింగ్ కి పర్మిషన్ ఇస్తే ప్రజా ఉద్యమం తప్పదు



**గరిడేపల్లి: ఆగస్టు 31: మీడియా టుడే:**
ఈరోజు గరిడేపల్లి గ్రామ ప్రజలు, ఎంఆర్పిఎస్, మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగిందని ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మీడియాకు తెలపడం జరిగింది. ప్రభుత్వానికి, ప్రజలకి అన్ని విధాలుగా నష్టపరిచిన సునంద రైస్ మిల్లుకు ఎట్టి పరిస్థితుల్లో రీ ఓపెనింగ్ కి పర్మిషన్ ఇవ్వకూడదని ప్రభుత్వానికి 22 కోట్లు నష్టం కలిగించడలో, నిజమైన రిమాండ్ కింద అరెస్టయి రావడం మరియు గ్రామ ప్రజలకు కూడా నష్ట కలిగిస్తూ వస్తున్నది అని,ఎలాంటి పర్మిషన్స్ లేకుండా, చట్టానికి, నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇన్ని సంవత్సరాలు నడిచినటువంటి సునంద రైస్ మిల్ తక్షణమే, బ్లాక్లిస్టులో పెట్టి రీఓపెనింగ్ చేయకుండా పూర్తిగా మిల్లును అక్కడి నుంచి తొలగించాలని కోరడం జరిగింది. లేనిపక్షంలో పర్మిషన్ ఇస్తే ప్రజా ఉద్యమం కూడా తప్పదని ,సివిల్ సప్లై వారిని మోసం చేసి ,షిఎతీ బియ్యం, నిధుల దుర్వినియోగం జరగడం ఇదంతా సివిల్ సప్లై మినిస్టర్ ఉన్న మన హుజూర్నగర్ నియోజకవర్గంలో జరగడం బాధాకరమని, తక్షణమే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి సదరు మిల్లుపై చట్టపర చర్యలు తీసుకొని, అక్కడి నుండి పూర్తిగా తొలగించాలని పత్రికా ప్రకటన ద్వారా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోఎం ఆర్ పి ఎస్ గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, మాచర్ల కనకయ్య, పిట్ట అశోక్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దూర వినోద్, పిట్ట నాగార్జున, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజు, కుర్రి వెంకన్న, పిట్ట నరసయ్య,అమరారపు మహేష్,అమరారపు రవి మొదలైన వారు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం లో ఇంకుడు గుంతల శంకుస్థాపన : సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 31:రామన్నపేట ప్రతినిధి**
రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి 1వ వార్డులో ఇంకుడు గుంతలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీర్పాల ఐలయ్య,వార్డు సభ్యులు అంబాల అశోక్,వీరమళ్ళ లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య,తండ వెంకటేష్,ఆకిటి వెంకటేష్, బాతరాజు దుర్గయ్య, వీరమళ్ళ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను

# ఎండ గడుతూ టిఆర్ఎస్ పార్టీ నిరసనలు

### ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజు





**మీడియా టుడే ఎర్రుపాలెం:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు విమర్శించారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని కమల్‌రాజు ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కూడా అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. 100 రోజుల్లో నెరవేరుస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం 1000 రోజులైనా నేరవార్చలేదన్నారు.రైతు బందును బందు చేశారన్నారు. రైతు చనిపోతే కుటుంబానికి భీమా కల్పించిన ఘనత కెసిఆర్ దే అన్నారు. అలాంటి రైతు భీమా ప్రీమియం పూర్తిగా నిలిపివేసి రైతు కుటుంబాల ఉసురు పోసుకుంటున్నారన్నారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి ఓట్లసిన ప్రజలకు కొండ నాలుకకు మందు వేస్తె ఉన్న నాలుక ఊడి పోయినట్టు అయిందన్నారు. నిరుద్యోగులను నట్టేటముంచారన్నారు.జిల్లాలో కెసిఆర్ మొదలు పెట్టిన సాగు నీటి ప్రాజెక్ట్ లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందన్నారు.అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకోవటమే తప్ప అమలు చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలోని వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎర్రుపాలెం మండలంలో కూడా ఈ కార్యక్రమాలను మండల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని,పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ లు శీలం రామకోటారెడ్డి, వేల్పుల బెంజిమెన్,,కొల్లు శ్రీనివాసరావు,మండల నాయకులు గూడూరు రమణారెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కుడుముల మల్లికార్జున రెడ్డి,బొర్ర నరసింహారావు,యరమల కృష్ణారెడ్డి,కోట శ్రీనివాసరావు, సంక్రాంతి కృష్ణారావు,బాలరాఘవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, తిరుపతిరావు,నాగేశ్వరరావు,కాళేశ్వరావు, వెంకటనారాయణ, రవి,పూర్ణారెడ్డి,పుల్లారెడ్డి,వెంకయ్య, వెంకటేశ్వరావు, వెంకట్,యువజన, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ముఖ్యం

### హాస్టళ్లలో సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:** విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం, విద్యా సౌకర్యాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు.నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, తాగునీరు, పరిశుభ్రత, ఆరోగ్యం, వసతి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, చదువుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. హాస్టళ్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వసతి వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలు, సదుపాయాలను కల్పిస్తోందని, వాటి ప్రయోజనాలు ప్రతి అర్హుడైన విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలా అవసరమైన సహకారం అందించాలన్నారు.హాస్టళ్లలో విద్యార్థులకు ఇంటి వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని ఎౠలకు సూచించారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశించారు.సమీక్ష సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ వైఫల్యంపై దిశ నిర్దేశం. పట్నం నరేందర్ రెడ్డి

కోస్గి మీడియా టుడే ఆగస్టు 31:1000 రోజుల కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై అవగాహన సమావేశంలో కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన పట్నం నరేందర్ రెడ్డి.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి,1,000 రోజులు అవుతున్నా ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తోంది.అబద్ధాలు, వంచనలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు కొడంగల్ నియోజకవర్గంలో అన్ని మండల ౘ మున్సిపల్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాల విషయాల పై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు దిశ నిర్దేశం చేసిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి .కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పేరుతో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి బీ ఆర్ ఎస్ ఇంచార్జ్ టీ.వెంకట్నర్సింలు,కోనేరు సాయ్యప్ప, శ్రీశైలం, నరేష్,మాజీ కౌన్సిలర్ జనార్ధన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,మద్దూరు మండల అధ్యక్షుడు గోపాల్, కౌన్సిలర్ లు దినేశ్,నర్సింలు, ఆంజలయ్య,నారాయణరెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, తిరుపతి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారున



# సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేలా ప్రతిపాదనలు కొనసాగాలి

### బీజేపీ రాష్ట్ర నాయకుల హామీ: అఖిలపక్ష కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి



**సూర్యాపేట, ఆగస్టు 31 (మీడియా టుడే)**
: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగానే కొనసాగుతుందని, ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయాలు, ఒత్తిళ్లకు తావు లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చినట్లు బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి తెలిపారు.సోమవారం మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష కమిటీ ప్రతినిధులు హైదరాబాద్‌లో బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావును కలిసి సూర్యాపేటకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాల కోసం బుల్లెట్ ట్రైన్‌ను ప్రకటించిందని, దీనిలో రాజకీయ ప్రమేయాలకు ఎలాంటి తావు లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు స్పష్టం చేసినట్లు తెలిపారు. శంషాబాద్ నుంచి చెన్నైకి వెళ్లే బుల్లెట్ ట్రైన్ అమరావతికి చేరుకోవాలంటే జాతీయ రహదారి-65 మీదుగా సూర్యాపేటకు అనుసంధానం అయ్యే మార్గమే ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు.బుల్లెట్ ట్రైన్‌ను జాతీయ రహదారి-65 వెంట వెళ్లేలా కేంద్రం గతంలో ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ప్రకారమే ప్రతిపాదనలు కొనసాగించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర శాఖ తరఫున కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు.కేంద్రం ప్రతిపాదించిన ప్రకారం బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి-65 మీదుగా వెళ్లేలా చర్యలు కొనసాగుతాయని, దీనిపై ఎలాంటి అపోహలు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని బీజేపీ రాష్ట్ర నాయకులు స్పష్టం చేసినట్లు తెలిపారు.గత 15 రోజుల క్రితం రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి బుల్లెట్ ట్రైన్ మార్గంపై చర్చించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ప్రకటించిన విధంగానే బుల్లెట్ ట్రైన్ కొనసాగుతుందని రైల్వే మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర రైల్వే మంత్రితో జరిగిన చర్చలకు సంబంధించిన వీడియోలను బుల్లెట్ ట్రైన్ ఉద్యమకారులకు రాష్ట్ర బీజేపీ నాయకులు చూపించినట్లు పేర్కొన్నారు.సూర్యాపేటలో గత 40 రోజులుగా బుల్లెట్ ట్రైన్ సాధన కోసం కొనసాగుతున్న అఖిలపక్ష ఉద్యమం గురించి బీజేపీ రాష్ట్ర నాయకులకు వివరించినట్లు తెలిపారు. ఐకమత్యంతో ఉద్యమాన్ని కొనసాగిస్తున్న సూర్యాపేట అఖిలపక్ష నాయకులు, ఉద్యమకారులు, ప్రజలను వారు అభినందించారు.వినతిపత్రం అందజేసిన వారిలో అఖిలపక్ష నాయకులు రమణాచారి, మల్లు నాగార్జునరెడ్డి, ధర్మార్జున్, చల్లమల్ల నరసింహ, మందాది డేవిడ్ కుమార్, కొత్తపల్లి శివకుమార్, జీడి భిక్షం, జర్నలిస్టు భూపతి రాములు, మాజీ కౌన్సిలర్ వీరేందర్, వెలుగు వనిత తదితరులు ఉన్నారు.

## ముత్యాలమ్మ బోనాల జాతరలో ప్రత్యేక ఆకర్షణ, మంత్రి ఉత్తమ్ పద్మావతిపై చెరగని అభిమానం

### జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్




**గరిడేపల్లి: ఆగస్టు 31: మీడియా టుడే:**
?రాయినిగూడెం గ్రామం ముత్యాలమ్మ బోనాల పండుగ శోభతో మైమరచిపోతుండగా, గ్రామ సర్పంచ్ మరియు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ తన నాయకత్వ పటిమతోనే కాకుండా, తన నేతపై ఉన్న నిలకడలేని, అనన్యమైన అభిమానంతో అందరి దృష్టినీ ఆకర్షించారు.?పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర సివిల్ సప్లైస్ మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి , కోదాడ శాసనసభ్యురాలు, వేస్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి గార్ల పట్ల తనకున్న అపారమైన గౌరవాభిమానాలను వినూతన రీతిలో చాటుకున్నారు.?తన ఇంటి ముందు మంత్రివర్యులు, ఎమ్మెల్యే గార్ల ముఖచిత్రాలతో పాటు కాంగ్రెస్ పార్టీ 'హస్తం' గుర్తును అద్భుతమైన, ధగధగలాడే విద్యుత్ కాంతులతో డిజైన్ చేయించి ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేశారు. చీకటి పడగానే ఆ విద్యుత్ దీపాల వెలుగులు రాయినిగూడెంలో ప్రత్యేక కాంతులను వెదజల్లుతున్నాయి. పండుగకు విచ్చేసిన భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ దృశ్యాన్ని ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ, నాయకుడిపై రామాంజి గౌడ్‌కు ఉన్న అమితమైన అభిమానాన్ని, సృజనాత్మకతను వేనోళ్ల ప్రశంసిస్తున్నారు.

## మరోసారి నిరుపేద గిరిజన విద్యార్థినికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 31):**
నాగర్ కర్నూలు జిల్లా మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ నేత సోమవారం తన ఎంజేర్ ట్రస్ట్ ద్వారా ఇంజనీరింగ్ విద్య కోసం వరుసగా రెండో సంవత్సరం కూడా ఫీజు 50,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు."పేదరికం ఏ బిడ్డ భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదని ముఖ్యంగా గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదివి జీవితంలో ఎదగాలని,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా తాడూర్ మండలంలోని పర్వతాయిపల్లి తండాకు చెందిన ముడావత్ సత్యం కుమార్తె ముడావత్ అనూష అమ్మాయికి హైదరాబాద్ శ్రీ హిందూ ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రీ సీట్ రావడం జరిగింది,ఆర్థిక ఇబ్బందుల వల్ల హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి అ అమ్మాయికి ఆర్థిక పరంగా అండగా నిలిచారు,22-08-2025 మొదటి సంవత్సరం ఫీజు కింద 50,000/- రూపాయలు అందజేశారు,మళ్లీ ఈరోజు రెండో సంవత్సరం హాస్టల్ ఫీజు కోసం 50,000/- రూపాయల చెక్కును అమ్మాయి అనూషకు అందజేశారు,ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న ఎరువుల బుకింగ్ యాప్ -ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన రైతులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 31 :**
ఆర్మూర్ పట్టణ కాపు సంఘం రైతు ప్రతినిధులు గత కొన్ని నెలలుగా ఆర్మూర్ పట్టణం లో యూరియా యాప్ డౌన్లోడ్ కాకపోవడం, డౌన్లోడ్ అయితే యూరియా బుక్ కాకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని ప్రజావాణిలో మరియు సబ్ కలెక్టర్, ఎమ్మార్వో వ్యవసాయ అధికారులకు వివవించడం జరిగింది. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి దృష్టికి ఆర్మూర్ ఆరు పంతాల రైతు సంఘం ప్రతినిధులతో ఈ యాప్ గురించి తీసుకెళ్లగా వెంటనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి యాప్ డౌన్లోడ్ అయ్యే విధంగా యూరియా బుక్ ఏ విధంగా అవుతుందో చూడడం జరిగింది. పట్టణ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కి సంబంధిత వ్యవసాయ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్మూర్ పట్టణ రైతు సంఘం ప్రతినిధులు కలిగొట గంగాధర్, మగ్గిడి రాజేశ్వర్, బొల్లు పోతన్న, నారడీ మల్లయ్య, డాబ్బలింగం, భూపతిరెడ్డి, దోమకొండ రవీందర్, నక్కల భజన్న, ధన్యావాదాలు తెలిపారు. రైతు ప్రతినిధి కలిగొట గంగాధర్ మాట్లాడుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే రైతు పక్షపతి అని, అర్బన్ రైతు ప్రతినిధులు తన దృష్టి కి యూరియా పరిష్కారం చేయలని చెప్పగానే పరిష్కారం చూపడం చాలా అభినందనీయమని ఈ సమయంలో మొక్కజొన్నకు వరికి యూరియా చాలా అవసరమని యూరియా వాడకుంటే దిగుబడి చాలా తగ్గేదని సరియైన సమయంలో కార్బన్ రైతులకు యూరియా పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. గతంలో కూడా రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో సంబంధిత అధికారులకు మాట్లాడి వెంటనే కొనుగోలు అయ్యే విధంగా చూశారని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ రైతు పక్షపతి అని అన్నారు.

## నేడు హబ్సిగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**హబ్సిగూడ, ఆగస్టు 31(మీడియా టుడే ప్రతినిధి):**
చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ నిర్వహణ పనుల కారణంగా నేడు 11 కేవీ రవీంద్రనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ హబ్సిగూడ ఏఈ వి.గణేష్ తెలిపారు.మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. ఎస్ఎస్‌నగర్, జేఎస్ఎన్ కాలనీ, మహేశ్వరి నగర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రోడ్డు (గేట్ నంబర్--2)లోని 1 నుంచి 18వ లేన్లు, స్వాతి టిఫిన్స్, ఉడిపి హోటల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ అందజేత



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 31:**
రాయికల్ మండలం కుర్మపల్లి ప్రాథమిక పాఠశాలకు18వేల విలువ గల కెంట్ వాటర్ ప్యూరిఫైర్ ను సోమవారం సర్పంచ్ మల్లేశం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలకు త్రాగడానికి పరిశుభ్రమైన నీరు అందించేందుకు ప్యూరిఫైడ్ అందజేసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టటి రాజకిశోర్ దాత సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుష్పలత-మల్లేష్, కార్యదర్శి శ్రీనివాస్, దయ్యాల మధుకర్, పుల్ల తిరుపతి, వోడ్నాల ప్రియాంక, దయ్యాల మంజుల, తిరుమల, లావణ్య, స్వరూప, రజిత, మంగ, అనుష్య, పద్మ, మహేశ్వరి, మనస, గంగాజల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 16 వినతులు

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 31:**



రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల నుండి పలు సమస్యలపై 16 వినతులు వచ్చినట్టు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. ప్రజావాణికి 23 మంది అధికారులు హాజరైనారు. పట్టణంలోని 9వ వార్డుకు చెందిన ముజాఫర్ సర్ నోటీసులు అందించడంలో బిఎల్వో నిర్లక్ష్యం వహించిందని ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

# ధృవపత్రాల పరిశీలన



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 31:**
రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా అంగన్వాడి టీచర్ పోస్టులకు అన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్న వారి ధృవపత్రాల పరిశీలన సెప్టెంబర్ 5 వరకు జరుగుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జయప్రద తెలిపారు. రాయికల్ మండలంలో 175 మంది ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోగా సోమవారం వరకు రాయికల్ మున్సిపాలిటీలో 77 దరఖాస్తులకు 17మంది.... రాయికల్ మండలం రూరల్ లో 98 దరఖాస్తులకు 25 మంది ధృవపత్రాల పరిశీలన మాత్రమే జరిగిందని, మిగిలిన 133 దరఖాస్తు దారులు ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలని ప్రాజెక్టు సిడీపీఓ సూచించారు.

# సినీ యాక్టర్ చిరంజీవి గారు స్థాపించిన ప్రజా రాజ్యం పార్టీలో కీలక వ్యక్తిగా వ్యవహరించి



ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ కార్పొరేటర్ గా ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి. పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీని తెలంగాణలో తన వంతు కృషిగా బలోపేతం చేసి, ఎన్నో భారీ బహిరంగ సభలకు ఇన్చార్జిగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కి అత్యున్నత సన్నిహితుడే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన రాజకీయ జీవితాన్ని కూడా త్యాగం చేసి,,ఎన్నో ఉద్యమాలు చేసి ఎన్నో కేసులు తనపై వేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా శంఖారావం పార్టీ స్థాపించి. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి ప్రజల మెప్పు పొందిన నాయకుడు. ఎప్పుడు ఫోన్ చేసినా కూడా తమ్ముడు అర్జున్ అని ఆప్యాయంగా పలకరించి. ప్రతిసారి నన్ను రాజకీయంగా ప్రోత్సహిస్తున్నమా పార్దిపూర్ నరసింహన్న.. నువ్వు లేని లోటు ఎవరు తీర్చలేనిది అన్న..

# శ్రీ మహంకాళి వెల్ఫేర్ అసోసియేషన్ స్వాగతం




ఈరోజు ప్రతాప్సింగారం గ్రామంలో పోచారం డివిజన్ పరిధిలోని శ్రీ మహంకాళి వెల్ఫేర్ అసోసియేషన్ స్వాగతం బోర్డును ఈరోజు మాజీ శాసనసభ్యులు మలిపెద్ద సుధీర్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బద్దం కుమార్ గారు కీసరగుట్ట బోర్డు ట్రస్ట్ నెంబర్ పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్ గారుడివిజన్ వర్కింగ్ మహిళ అధ్యక్షురాలు ఆవేదబేగం గారు జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ దేరంగుల బాలరాజు గారు డివిజన్ వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి గారు గ్రామ శాఖ అధ్యక్షులు గ్యార సురేష్ గారు గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మోర గణేష్ గారు జనరల్ సెక్రెటరీ మల్లేష్ ముదిరాజ్ గారు వైస్ ప్రెసిడెంట్ మోర దర్శన్ ముదిరాజ్ గారు వైస్ ప్రెసిడెంట్ బుర్ర సాయి గౌడ్ గారు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేందర్ గారు వెల్ఫరో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సాయిప్రకాష్ గారు సెక్రటరీ రాజశేఖర్ గారు ట్రెజరర్ లక్ష్మీనారాయణ గారు సాయికిరణ్ సందీప్ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



**అందరికీ నమస్కారం ప్రతాప్ సింగారం గ్రామంలో శ్రీ భవాని చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం పునర్ నిర్మాణంలో భాగంగా ఈరోజు ఆళ్లగడ్డలోని మన శిల్పి నిర్ణయిస్తున్నటువంటి మన శిలా కలపాలని మన గౌరవం మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుదిరెడ్డి సార్ గారు పరిశీలించడం జరిగింది కర్నూల్ ఆళ్లగడ్డ దగ్గర మన రాతినిర్మానం జరుగుతుంది కావున ఇట్టి శిల్పితో చర్చించి వాటి త్వరగా ఆలయాన్ని నిర్మించుటకు పూర్తిగా తయారు చేయాలని వారికి సూచించడం జరిగింది**

# ఇందిరమ్మ గృహాలతో గ్రామాల్లో పండగ వాతావరణం



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 31:**
ఇందిరమ్మ గృహ నిర్మాణాలతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో తాటిపాముల మంజూష రాజశేఖర్, మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన కండ్లపెల్లి భీమరాజు నర్సయ్య, రామజీపేట గ్రామానికి చెందిన సుర మౌనిక విజయ్, కమిరె లక్ష్మిరాజం, ఇటిక్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల కిష్టమ్మ లక్ష్మయ్యలకు చెందిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనియోజకవర్గానికి మొదటి విడత 3500, 2వ విడత 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండగ వాతావరణం నెలకొందన్నారు. నేను రేవు దాటాక తెప్ప తగిలేసే రకం కాదని నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం రెండు చేకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వనిత రమేష్, మోహన్, నిరటి శ్రీనివాస్, కాటిపెల్లి గంగారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, అంజన్న, మల్లేశం, బోదాసు చంద్రశేఖర్, పల్లికొండ గంగాధర్, ఇర్ఫాన్, వాసం రాజేందర్, కోల శ్రీనివాస్, తంగెళ్ల రమేష్, అచ్యుత్ రావు, గన్నే రాజారెడ్డి, మహేందర్ బాబు, మచ్చ శేఖర్, మురళి, రాజేష్, ముఖీద్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, సామల్ల వేణు, జలెందర్, గుజ్జుల మోహన్ రెడ్డి, భూమేష్, పడిగేల నర్సింహా, అంబాల రాము తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడి అప్రజాస్వామికం

## అధికారాన్ని అడ్డుపెట్టుకుని దాడులు చేయడం కాంగ్రెస్ విష సంస్కృతికి నిదర్శనం: కత్తి హరీష్ గౌడ్

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (మీడియా టుడే)**
నిత్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ప్రజల హక్కుల గురించి నీతులు చెప్పే కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని బీజేపీ సీనియర్ నాయకుడు కత్తి హరీష్ గౌడ్ ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన అప్రజాస్వామిక దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.బీజేపీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలను ప్రోత్సహిస్తూ రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయించే స్థాయికి దిగజారిందని హరీష్ గౌడ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు తమ భావాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, అయితే ప్రత్యర్థి పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.

**రాహుల్ గాంధీకి దమ్ముందా?**
దేశవ్యాప్తంగా రాజ్యాంగం, ప్రజాస్వామ్య హక్కుల గురించి మాట్లాడే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న దాడులను ఖండించే దమ్ము ఉందా అని కత్తి హరీష్ గౌడ్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ ఉపన్యాసాలు ఇవ్వడం కాకుండా, తమ పార్టీ కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయ గేట్లపై నల్లరంగు పూయడం కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సంక్షేమం, అభివృద్ధి కోసం వినియోగించాల్సిన ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడటం సరికాదన్నారు.

**బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు**
బీజేపీ కార్యకర్తలు ఇప్పటివరకు సంయమనంతో వ్యవహరిస్తున్నారని, తమ సహనాన్ని బలహీనతగా భావించవద్దని హరీష్ గౌడ్ హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలు కూడా ఎదురు దాడులకు దిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు కూడా మిగలవని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే రాజకీయ పోరాటం ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే జరగాలని, దాడులు, హింసకు తావివ్వకూడదని ఆయన స్పష్టం చేశారు.అధికారాన్ని



అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని, రాజకీయ కక్ష సాధింపులు, దాడుల సంస్కృతిని విడనాడాలని కత్తి హరీష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ కు నివాళులర్పించిన కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి.

**మహబూబ్‌నగర్. ఆగస్టు 31( మీడియా టుడే ప్రతినిధి):-**
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి వర్యులు జి కిషన్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసి, కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మిట్టమీది నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య ఎడ్ల కృష్ణయ్య జిల్లాస్పోక్ పర్సన్ వెంకటరాములు, కొత్తపేట సర్పంచ్ పుంటి కూర చెన్నప్ప, మండల అధ్యక్షుడు రంగయ్య, దొడ్డ లోని పల్లి చెన్నప్ప, తదిత బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.




# దళితులను అవమానించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిన్న నర్సు కరుణాకర్




**సిద్దిపేట ఆగస్టు 31 మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా కొండపాక మండలం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కొండపాక మండలం ూజ డిపార్ట్మెంట్ చైర్మన్ లిచిన్న నర్సు కరుణాకర్ ఆధ్వర్యంలో,, రాష్ట్ర ూజ డిపార్ట్మెంట్ కావ్యం పల్లి సత్యనారాయణ మానకొండూర్ మీూఆదేశానసారంగా కాంగ్రెస్ పార్టీ ూ×జజ జాతియ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఆల్ దివాస్ ప్రదేశంలో తేదీ 8.08. 2026 రోజు న వారిని ఆహ్వానించి సభ నిర్వహించడం జరిగింది. అట్టిసభ అనంతరం తేదీ 10.08. 2026 రోజు ఆల్వాస్ ప్రదేశాన్ని శుద్ధికరణ పేరుతో ఉత్తరాఖండ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులైనటువంటి మహేంద్ర భక్ తో పాటు శుద్దీకరణ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసిచట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో టిపిసిసి కొండపాక మండలం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ ,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ూజ సెల్ చైర్మన్ తప్పట శెంకర్ , ×చీఖజ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మం, కొమ్ము యాదన్న మచ్చ సామెల్ కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట టౌన్ అధ్యక్షుడు బయ్యారం యాదగిరి మాందాల దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు చేయాలి**

**జిల్లా, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, ఆగస్టు 31 (మీడియా టుడే):**
ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయిలో స్వీకరించే ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.పాత ప్రజావాణి పోర్టల్‌లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.ప్రతి అధికారి తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తులను నిర్లక్ష్యంగా పెండింగ్‌లో ఉంచితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు సమర్పించిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయిలోనే పరిష్కరించగలిగే సమస్యలను స్థానికంగానే పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రజావాణికి 70 దరఖాస్తులు :**
సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 70 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు.



ఇందులో భూ సమస్యలకు సంబంధించి 36 దరఖాస్తులు, డీపీఓకు 7, మున్సిపాలిటీకి 5, డీఎంహెచ్ఓకు 3, ఇతర వివిధ శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తులను శాఖల వారీగా సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, సీపీఓ కిషన్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీపీఓ యాదగిరి, డీడబ్ల్యూఓ నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103